RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 295, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 29 - జనవరి - 2026 , వెల రూ.5/-




## జాతికి పోరాటం కోసం.. తల్లుల చరిత్ర తెలిస్తే ఉద్వేగం..!

- జనవరి-29 సమ్మక్క గద్దెలపైకి రాక
- జనవరి-30 భక్కుల మెక్కుల సమర్పణ
- జనవరి-31 సమ్మక్క, సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజుల వనప్రవేశం
- వన దేవతల వన ప్రవేశంతో ఈ మహాజాతర ముగుస్తుంది.

**దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర... మేడారం. రెండేళ్లకోసారి కోలాహలంగా జరిగే ఈ మహా జాతర బుధవారం ప్రారంభమైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో మేడారంలోని రహదారులన్నీ రద్దీగా మారాయి. మేడారం భక్తజన సంద్రంగా మారింది.**

హైదరాబాద్: రాష్ట్రంలో ఏ దారి చూసినా మేడారం వైపే.. పసిపిల్లాడి నుంచి పండుముసలి దాక ఆ తల్లి దర్శనం కోసమే ఆరాటం .. ఇప్పటికే లక్షల సంఖ్యలో భక్తులు మేడారం బాటపట్టారు. కోట్లలో వస్తున్న భక్తజనం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో గిరిజన కుంభమేళాగా పిలిచే సమ్మక్క-సారక్క జాతర నేటి నుంచి ప్రారంభం కాబోతుంది. ఈనెల 28 నుంచి 31 వరకూ సాగే ఈ జాతర పగిడిద్దరాజు, సారలమ్మ, గోవిందరాజులు గద్దెలపైకి మిగతా..2లో




### ఒక్కరోజులో రూ.8 వేలకు పైగా
## పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్‌లో రూ.1,70,447కు చేరుకున్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర

### విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం
# అజిత్ పవార్ దుర్మరణం

- బారామతి వద్ద విమానం కూలి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి
- ప్రమాదంలో పైలట్లు, భద్రతా సిబ్బంది సహా మొత్తం ఐదుగురి దుర్మరణం
- ముంబై నుంచి బారామతి వెళ్తుండగా ల్యాండింగ్ సమయంలో ఘటన
- స్థానిక సంస్థల ఎన్నికల సభలకు వెళ్తుండగా జరిగిన విషాదం




మహారాష్ట్ర: మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన ప్రయాణిస్తున్న చిన్న విమానం బారామతి సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు పైలట్లు, భద్రతా సిబ్బంది సహా మిగతా..2లో

## భారత్-యూరోపియన్ యూనియన్ వాణిజ్య ఒప్పందం.. అమెరికా వాణిజ్య ప్రతినిధి కీలక వ్యాఖ్యలు




ఈ ఒప్పందానికి సంబంధించిన వివరాలను పరిశీలించానన్న అమెరికా వాణిజ్య ప్రతినిధి

దీని వల్ల భారత్‌కే ఎక్కువ ప్రయోజనం ఉంటుందన్న జెమిసన్ గ్రీర్

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి.. సీఎం ఫడ్నవీస్‌కు ప్రధాని మోదీ, అమిత్ షా ఫోన్




ప్రమాదంలో అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి చెందినట్లు డీజీసీఏ ధ్రువీకరణ

ల్యాండింగ్ సమయంలో అదుపుతప్పి కూలిపోయిన విమానం

## వికసిత్ భారత్‌కు 2026 పునాది సంవత్సరం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం



ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల

ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 29న (గురువారం) ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. మిగతా..2లో




## 7 కార్పొరేషన్లు, 116 పురపాలక సంఘాలకు షెడ్యూలు జారీ

- 30 వరకు నామినేషన్లు - ఫిబ్రవరి 11న పోలింగ్.. 13న ఓట్ల లెక్కింపు
- 16న మేయర్, డిప్యూటీ మేయర్.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ల ఎన్నిక

# రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

### పోర్టుల నుంచి ఇతర రాష్ట్రాలకు రైలు కనెక్టివిటీపై ప్రధానంగా చర్చ

- ★ రాయలసీమ నుంచి కోస్తాకు మెరుగైన రైలు మార్గాలపై దృష్టి
- ★ హై స్పీడ్ రైల్ కారిడార్ల ఏర్పాటు ప్రతిపాదనపై సమావేశంలో సమీక్ష
- ★ విజయవాడ, విశాఖ వంటి జంక్షన్లలో రద్దీ తగ్గించడంపై చర్చ




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, కొత్త మార్గాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. సచివాలయంలో దక్షిణ మధ్య, తూర్పు కోస్తా, దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ల జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రైలు కనెక్టివిటీని మెరుగుపరచడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మిగతా..2లో

## గల్లీ నుంచి ఢిల్లీ వరకు కేసీఆర్ మీద చెప్పే అబద్ధం అదే



కేసీఆర్ ఏడెనిమిది లక్షల కోట్ల అప్పులు చేశారని చెబుతున్నారని ఆగ్రహం

పార్లమెంటులో బీజేపీ ఎంపీ అప్పు గురించి అడిగితే రూ.3.5 లక్షల కోట్లు అని తేలిందని వెల్లడి

ఈరోజు ఓపిక లేని వ్యక్తి తెలంగాణను పాలిస్తున్నారని సీఎంపై ఆగ్రహం

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకటే అబద్ధం చెబుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో ఏడెనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు చేశారని వారు చెబుతున్నారని, కానీ పార్లమెంటులో మిగతా..2లో




## రెండేళ్ల చంద్రబాబు పాలన 'జంగల్ రాజ్'లా ఉంది

- చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్
- మద్యం, ఇసుక మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపణ
- టీడీపీ ఎమ్మెల్యేలు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నా చర్యలు శూన్యమని వ్యాఖ్య
- సంక్రాంతి పండుగను జూదం, అశ్లీల నృత్యాలతో భ్రష్టు పట్టించారని విమర్శ
- మరో ఏడాదిన్నరలో పాదయాత్ర చేపట్టి ప్రభుత్వాన్ని ఎండగడతానన్న జగన్




అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భీమవరం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో 'జంగల్ రాజ్' నడుస్తోందని, 'దోచుకో', మిగతా..2లో

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి.. సీఎం ఫడ్నవీస్‌కు ప్రధాని మోదీ, అమిత్ షా ఫోన్

ఢిల్లీ: మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతి సమీపంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. విమానంలో ప్రయాణిస్తున్న ఇదుగురూ మరణించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారికంగా ధ్రువీకరించింది. బుధవారం ఉదయం ముంబై నుంచి బయలుదేరిన విమానం, సుమారు 9 గంటల సమయంలో బారామతి వద్ద ల్యాండింగ్ అవుతుండగా అదుపుతప్పి కూలిపోయింది. ప్రమాద తీవ్రతకు విమానంలో మంటలు చెలరేగి, దట్టమైన పొగలు అలముకున్నాయి. విమాన శకలాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. జిల్లా పరిషత్, పంచాయతీ సమితి ఎన్నికల నేపథ్యంలో బారామతిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు ఆయన వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారు వెంటనే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఫోన్ చేసి ప్రమాద వివరాలను, తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాద వార్త తెలియగానే అజిత్ పవార్ కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటనా స్థలానికి బయలుదేరారు. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సేవలు, భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మూడు మృతదేహాలను బారామతి మెడికల్ కాలేజీకి తరలించామని, మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని పుణె ఎస్పీ తెలిపారు. డీజీసీఏ అధికారుల బృందం కూడా ప్రమాద స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించింది.

## భారత్-యూరోపియన్ యూనియన్ వాణిజ్య ఒప్పందం.. అమెరికా వాణిజ్య ప్రతినిధి కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై అమెరికా స్పందించింది. ఈ మేరకు అగ్రరాజ్యం వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కొన్ని వివరాలను పరిశీలించానని, దీని వల్ల భారత్‌కే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని అన్నారు. ఐరోపా మార్కెట్‌లో భారత్‌కు ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. దీంతో ఈ ఒప్పందం ద్వారా భారత్‌ది పైచేయి అవుతుందని అన్నారు. భారతీయ నిపుణులకు ఐరోపా దేశాల్లో ఎక్కువ అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశీయ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తు చేశారు. మా దేశంలోకి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై అధిక టారిఫ్ విధిస్తుండటంతో పలు దేశాలు తమ ఉత్పత్తుల కోసం ఇతర మార్కెట్ల వైపు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఈయూ, భారత్ మధ్య ఒప్పందం కుదిరినట్లు వెల్లడించారు.

### ఒక్కరోజులో రూ.8 వేలకు పైగా

## పెరిగిన బంగారం ధరలు

ఢిల్లీ: బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల వేళ పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు చూస్తున్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,70,447కు చేరుకుంది. నిన్న రూ.1,62,380గా ఉన్న బంగారం ధర ఈరోజు రూ.8,000కు పైగా పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,000 పలికింది. వెండి ధర రూ.4,00,000 దిశగా పరుగెడుతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.75 లక్షలుగా ఉంది. ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ.26,821 పెరిగి రూ.3.83 లక్షలకు పలికి రికార్డు స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల బంగారం రూ.1.62 లక్షలకు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం ధర ఔన్సు 5,296.79 డాలర్లకు, వెండి ఔన్సు 114 డాలర్లకు చేరుకుంది. మరోవైపు, డాలర్ విలువ నాలుగేళ్ల కనిష్ఠానికి పడిపోయింది.

## 7 కార్పొరేషన్లు, 116 పురపాలక సంఘాలకు షెడ్యూలు జారీ

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగా రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని మంగళవారం 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికలకు షెడ్యూలు వెలువరించారు. వెంటనే కోడ్ అమల్లోకి వచ్చింది. 7 నగర పాలక సంస్థల్లోని 414 డివిజన్లు, 116 పురపాలక సంఘాల్లోని 2,582 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 11న ఒకే దఫాలో ఎన్నికలు నిర్వహించనున్నారు. బ్యాలెట్ పద్ధతిన ఆ రోజు ఉదయం 7 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మొత్తం 52,43,023 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వచ్చే నెల 16న మేయర్, డిప్యూటీ మేయర్; పురపాలక సంఘాల ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహిస్తామని రాణి కుముదిని తెలిపారు. ఉదయం ఆమె అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలతో సమావేశమైన పిదప ఎన్నికల షెడ్యూలును విడుదల చేశారు. 'మేడారం జాతరకు తరలిన మాదిరిగా వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నమోదైన 85 శాతం పోలింగ్ కంటే ఎక్కువ ఓటింగ్ రికార్డు కావాలి' అని ఆమె ఆకాంక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తొలిసారిగా వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, 2020 జనవరి 8న ఎన్నికలు జరిగినవి కలిపి మొత్తం 116 పురపాలక సంఘాలకు, 7 కార్పొరేషన్లకు ఎలక్షన్లు జరుగుతున్నాయి. జీహెచ్‌ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లు; సిద్దిపేట, కొత్తూరు, నకిరేకల్, అచ్చంపేట, జడ్చర్ల మున్సిపాలిటీల పాలకవర్గాలకు ఇంకా గడువు ఉంది.

ఫిబ్రవరి 14న నగర పాలక సంస్థల్లో మేయర్, డిప్యూటీ మేయర్; పురపాలక సంఘాల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. 16న ఉదయం 11 గంటల నుంచి కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రమాణస్వీకారం చేస్తారు. మధ్యాహ్నం 12.30కి మేయర్, డిప్యూటీ మేయర్, ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నిక నిర్వహించి అధికారులు ఫలితాలు ప్రకటిస్తారు. ఆ రోజు ఎన్నిక జరగని పక్షంలో తర్వాతి రోజు... ఫిబ్రవరి 17న ఎన్నికలు నిర్వహిస్తారు. మేయర్, ఛైర్‌పర్సన్ల ఎన్నికలు నిర్వహించిన తర్వాత డిప్యూటీ మేయర్, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నికలు నిర్వహిస్తారు.

8,203 పోలింగ్ కేంద్రాలు

ఎన్నికల కోసం మొత్తం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్ రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 742 మంది జోనల్ అధికారులు, 1,379 మంది రిటర్నింగ్ అధికారులు, 1,547 మంది సహాయ రిటర్నింగ్ అధికారులు, 950 మంది ప్రిసైడింగ్ అధికారులు, 31,428 మంది ఎన్నికల సిబ్బంది విధుల్లో పాల్గొంటారు.

షెడ్యూలు ఇలా...

రిటర్నింగ్ అధికారులు.. కార్పొరేషన్లలో డివిజన్లు, మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఎన్నికల నోటిఫికేషన్లు జారీ చేస్తారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ. ఓటర్ల జాబితా ప్రదర్శన ఉంటుంది.

జనవరి 30: నామినేషన్ల స్వీకరణకు తుది గడువు.

31: నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితా ప్రచురణ.

ఫిబ్రవరి 1: నామినేషన్ల తిరస్కరణపై అప్పీల్ చేసుకునేందుకు గడువు. 2: అప్పీళ్ల పరిష్కారం.

3: మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ.

11: ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్. 12: అవసరమైతే రీ-పోలింగ్.

13: ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన.

## రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

రాష్ట్రంలోని వివిధ పోర్టుల నుంచి తెలంగాణ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని హింటర్ ల్యాండ్‌కు సరుకు రవాణాను పెంచేందుకు అవసరమైన రైలు అనుసంధానంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. అలాగే, రాయలసీమ ప్రాంతాల నుంచి కోస్తాంధ్రలోని వివిధ ప్రాంతాలకు కనెక్టివిటీని మెరుగుపరిచే అంశాలపైనా సమీక్షించారు. విశాఖపట్నం, విజయవాడ, గుంతకల్, గుంటూరు, రేణిగుంట వంటి ప్రధాన జంక్షన్లలో రైళ్ల రద్దీని తగ్గించే మార్గాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. విజయవాడ బైపాస్, భద్రాచలం రోడ్-కొవ్వూరు వంటి కొత్త రైల్వే లైన్ల ప్రతిపాదనల పురోగతిని కూడా సీఎం సమీక్షించారు. గిరిజన ప్రాంతాలకు రైలు సౌకర్యాన్ని విస్తరించడంపై ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు మార్గాలను హై స్పీడ్ రైల్వే కారిడార్లుగా అభివృద్ధి చేసే ప్రణాళికలపైనా ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రైల్వే నెట్‌వర్క్ విస్తరణ కీలకమని ఈ సందర్భంగా చంద్రబాబు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

## వికసిత్ భారత్‌కు 2026 పునాది సంవత్సరం

'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు. కాగా, సమావేశాలకు ముందు మంగళవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో తెలిపింది.

## రెండేళ్ల చంద్రబాబు పాలన 'జంగల్ రాజ్'లా ఉంది

మొదటి పేజి తరువాయి

'దోచుకో, పంచుకో, తినుకో' అనే రీతిలో పాలన సాగుతోందని ఘాటుగా విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలన్నీ అబద్ధాలేనని తేలిపోయిందని అన్నారు. "చంద్రబాబు ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రైతులు, మహిళలు, యువత సహా ఏ ఒక్క వర్గానికైనా మంచి జరిగిందా? మా ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి ప్రతి హామీని నెరవేర్చిన పాలన మాది. కానీ ఇప్పుడు హామీలను మోసపూరితంగా గాలికొదిలేశారు. ఎన్నికలప్పుడు బాండ్లు పంచిపెట్టి ప్రజలను దగా చేశారు. ఇలాంటి మోసాలు చేసే వారిపై 420 కేసులు పెడతారు. కానీ చంద్రబాబు, ఆయన కూటమి నేతలు మాత్రం బయట తిరుగుతున్నారు," అని జగన్ విమర్శించారు. రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి రాజ్యమేలుతోందని జగన్ ఆరోపించారు. "మద్యం వ్యాపారం మొత్తం మాఫియా చేతుల్లోకి వెళ్లింది. ప్రైవేట్ షాపులన్నీ వాళ్ల మనుషులకే ఇచ్చారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను వేలం పెట్టి మరీ అమ్ముకుంటున్నారు. ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతూ, పర్మిట్ రూమ్‌లు నడుపుతూ, కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల రక్తం తాగుతున్నారు. ఇసుక మా హయాంలో ప్రభుత్వానికి ఏటా రూ.750 కోట్లు ఆదాయం తెచ్చిపెడితే, ఇప్పుడు ఫ్రీ అని చెప్పి అక్రమంగా తవ్వేస్తూ రెట్టింపు ధరకు అమ్ముతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు," అని జగన్ ఆరోపించారు. సంక్రాంతి పండుగను జూదం, అశ్లీల నృత్యాలతో భ్రష్టు పట్టించారని, ఇది జంగల్ రాజ్ కాకపోతే మరేమిటని ఆయన ప్రశ్నించారు. "రోడ్లపై రికార్డింగ్ డ్యాన్సులు, మొబైల్ వ్యాన్లలో మద్యం అమ్మకాలు జరిపారు. ఈ అరాచకాల కోసం నియోజకవర్గాల్లో వేలం పాటలు నిర్వహించారు. 'ఊపేయ్, కుదిపేయ్' అంటూ యూనిఫామ్‌లో ఉన్న డీఎస్పీనే ప్రోత్సహించడం సిగ్గుచేటు," అని మండిపడ్డారు. టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. "కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక ప్రభుత్వ ఉద్యోగినిని రేప్ చేస్తే, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వేధింపులతో ఒక ప్రిన్సిపాల్ ఆత్మహత్యాయత్నం చేస్తే చర్యలు లేవు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మంత్రి సంధ్యారాణి పీఏ, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్‌లపై తీవ్ర ఆరోపణలు వచ్చినా పట్టించుకోలేదు. స్వయంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ అశ్లీల నృత్యాలు చేస్తూ చిందులేస్తున్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడే వీరందరినీ ప్రోత్సహిస్తున్నారు," అని జగన్ ఆరోపించారు. ఇంకో ఏడాదిన్నరలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని, సుమారు 150కి పైగా నియోజకవర్గాల్లో పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతానని జగన్ ప్రకటించారు. "కళ్లు తెరిచి మూసేలోగా మూడేళ్లు గడిచిపోతాయి. నా పాదయాత్ర మొదలైతే ప్రజల్లోనే ఉంటాను. చంద్రబాబు ప్రభుత్వ అన్యాయాలను ప్రతి ఇంట్లోనూ చర్చ జరిగేలా చేయాలి. కార్యకర్తలు సంఘటితంగా ఉండి, అనుబంధ విభాగాలను బలోపేతం చేయాలి. జగన్ 2.0లో కార్యకర్తలకే ప్రథమ స్థానం ఉంటుంది," అని ఆయన భరోసా ఇచ్చారు.

## గల్లీ నుంచి ఢిల్లీ వరకు కేసీఆర్ మీద చెప్పే అబద్ధం అదే

మొదటి పేజి తరువాయి

బీజేపీ ఎంపీ ఒకరు అడిగిన ప్రశ్నకు స్పష్టమైన సమాధానం వచ్చిందని అన్నారు. కేసీఆర్ హయాంలో రూ.3.5 లక్షల కోట్ల అప్పులు అయ్యాయని తేలిందని, అందులో కేసీఆర్ గద్దెను ఎక్కే నాటికి రూ.72 వేల కోట్ల అప్పు తెలంగాణకు ఉందని తెలిపారు. అంటే కేసీఆర్ పదేళ్ల కాలంలో చేసిన అప్పు రూ.2.5 లక్షల కోట్లు మాత్రమే అన్నారు. ఆ అప్పు తో కూడా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. ఆరూరీ రమేశ్ 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించారని, కానీ 2023లో 16 వేల ఓట్లతో ఓడిపోయారని అన్నారు. కానీ ఈసారి భారీ మెజారిటీతో వర్ధన్నపేటలో ఆరూరి రమేశ్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే దయచేసి కొత్త, పాత అని చూడవద్దని, అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ రోజు ఓపిక లేని, తెలివి లేని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నిత్యం కేసీఆర్‌పై విమర్శలు చేయడం తప్ప ఏదీ లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఈ రెండున్నర సంవత్సరాలలో లక్షల కోట్ల అప్పులు చేసి ఏం చేశారని ప్రశ్నించారు. రైతు బంధు ఎగ్గొట్టారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు. అయినప్పటికీ అప్పులు ఎందుకయ్యాయని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలు మొదలు ప్రతి ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌ను చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. టికెట్ ఎవరికి ఇచ్చారనే విషయం ఆలోచించవద్దని, గులాబీ కండువా కప్పుకుని వస్తే కేసీఆర్‌గా భావించి ఓటు వేయాలని సూచించారు. కుటుంబం అన్నాక విభేదాలు ఉంటాయని, కానీ బీఫామ్ ఇచ్చాక అందరూ కలిసి పోవాలని అన్నారు. 'గులుగుడు గులుగుడే గుద్దుడు గుద్దుడే' అని వ్యాఖ్యానించారు.

## జాతికి పోరాటం కోసం.. తల్లుల చరిత్ర తెలిస్తే ఉద్వేగం..!

మొదటి పేజి తరువాయి



గోవిందరాజులు గద్దెలపైకి రావడంతో మెదవవుతుంది. రేపు చిలకలగుట్ట నుంచి సమ్మక్క గద్దెపైకి వస్తుంది. ప్రస్తుతం పిల్ల నుంచి పెద్ద దాకా ఏ నోట చూసినా సమ్మక్క తల్లి పేరే... రేపు చిలకలగుట్టపైకి రానున్న అమ్మవారిని దర్శించుకోవాలనే భక్తుల కోరిక.. ఇన్ని కోట్ల హృదయాలలో కొలువైన ఆ తల్లికి ఎటువంటి ఆడంబరాలు అక్కర్లేదు. నిండుమనసుతో కొలిస్తే చాలు భక్తుల కోరికలు నెరవేరుస్తుంది. బెల్లం ముద్ద సమర్పిస్తే చాలు వారింట్లో బంగారమై వెలుస్తోంది. అందుకే ఆ తల్లిని దర్శించుకోవడానికి కోట్లసంఖ్యలో ప్రజలు మేడారం వస్తున్నారు. ఆ మాతను దర్శించుకొని తమ జన్మధన్యమైందని సంతోషపడుతున్నారు.తెలంగాణ మహాజాతర గిరిజన కుంభమేళాగా పిలిచే సమ్మక్క సారక్క జాతర విశిష్టతపై ప్రత్యేక కథనం

అడవిలో మేడరాజుకు దొరికిన సమ్మక్క

ప్రస్తుతం ములుగు జిల్లాలో ఉన్న మేడారం ప్రాంతాన్ని అప్పట్లో మేడరాజు అనే గిరిజన రాజు పాలించేవారు. ఈ సందర్భంలో మేడరాజు ఓ సారి వేటకు అడవికి వెళ్లారు. అప్పుడు పుట్ట మీద చిన్నపాప కనిపించింది. ఆ సమయంలో చుట్టూ పులులూ, సింహాలూ ఆమెకు రక్షణగా నిలవడం చూసి ఆమెని దైవాంశ సంభూతురాలిగా భావించారు. కన్నీరు సైతం ఎండిన కరువులో తమకు తోడుగా నిలిచేందుకు వచ్చిందని దేవతగా ఆమెను కొలుచుకున్నారు. సమ్మక్క హస్త వాస్తి సైతం వారి నమ్మకానికి ఎంతో బలం చేకూర్చింది. ఆమె చేత్తో ఆకుపసరు ఇస్తే ఎలాంటి రోగమైనా ఇట్టే నయమైపోయేదని చరిత్ర చెబుతుంది. సమ్మక్క యుక్తవయసు వచ్చాక ఆమెను మేడరాజు తన మేనల్లుడైన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం జరిపించాడు. వీరికి సారలమ్మ (సారక్క), నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు జన్మించారు. వీరు ప్రజలతో మమేకమై సుఖసంతోషాలతో జీవిస్తూ తమ రాజ్యాన్ని సుభిక్షంగా పరిపాలిస్తున్నారు.

ప్రతాప రుద్రుడి దాడి

సూమారు 13 వ శతాబ్దం ఆ సమయంలో కాకతీయ సామ్రాజ్యాన్ని ప్రతాపరుద్రుడు పరిపాలిస్తున్నాడు. ఆసమయంలో మేడారం ప్రాంతంలో వరుసగా కరువు కాటకాలు వచ్చాయి. వర్షాలు లేక పంటలు పండక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తిండికే కష్టంగా మారడంతో కాకతీయ రాజులకు కట్టాల్సిన పన్ను (కప్పం) చెల్లించలేకపోయారు. అయితే ప్రజల కష్టాన్నీ ఏమాత్రం పట్టించుకోని ప్రతాపరుద్రుడు నిర్ధాక్షిణీయంగా మేడారంపై యుద్ధం ప్రకటించాడు.అయితే ప్రతాపరుద్రుని సైన్యం ముందు గెలవలేమని తెలిసినా ఆత్మగౌరవం ప్రాణం కంటే గొప్పదని జాతికి నేర్పడానికి యుద్ధానికి సిద్ధం అన్నారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, కూతురు సారలమ్మ, అల్లుడు గోవిందరాజులు కాకతీయ సైన్యంతో వీరోచితంగా పోరాడారు వీరమరణం పొందారు. కాకతీయ సైన్యం దాటికి తట్టుకోలేక, పరాభవాన్ని భరించలేక సమ్మక్క కుమారుడు జంపన్న అక్కడి సంపంగి వాగులో దూకి నట్లు చరిత్ర చెబుతోంది. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగు అని పిలుస్తున్నారు. అయితే తన జాతికి పోరాటం నేర్పడం కోసం సమ్మక్క తల్లి చివరి వరకూ పోరాడింది. రక్తం చిందుతున్నా ఏమాత్రం వెనకడుగువేయకుండా శత్రువుల భరతం పట్టింది. చివరకు శత్రువుల దాడిలో గాయపడిన సమ్మక్క, తన రక్తపు ధారలతోనే చిలకలగుట్ట వైపు వెళ్లింది. అయితే ఆ సమయంలో నా జాతి బిడ్డలను కాపాడడం కోసం తాను అడివిలోనే ఉంటాను అని చెప్పి మాయమైందని భక్తులు నమ్ముతుంటారు. అనంతరం సమ్మక్క తల్లిని వెతకడానికి అక్కడి ప్రజలు వెళ్లగా చిలకలగుట్టపై ఒక పుట్ట దగ్గర నెమలి పింఛం, పసుపు, కుంకుమలు ఉన్న ఒక భరిణె మాత్రమే కనిపించింది. సమ్మక్క తల్లి కుంకుమ రూపంలోనే ఉందని గిరిజనులు విశ్వసించారు. అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి ఆ తల్లులను స్మరించుకుంటూ జాతర జరుపుతున్నారు. ఆనవాయితీగా మారింది. 900 సంవత్సరాల కలిగిన ఈ మహాజాతరను 1940 వరకూ చిలకల గుట్టపైన జరిపేవారు అయితే ఆతరువాత వచ్చిన అశేషమైన జనవాహిని కారణంగా కొండకింద జరపడం ప్రారంభించారు. ఈ జాతరకు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలు వస్తారు. అయితే కోట్లాది మంది దర్శించుకునే ఈ మహాజాతరను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఈ ఏడాది సమ్మక్క సారక్క జాతర కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## వైఎస్సార్, బాలయోగి నుంచి అజిత్ పవార్ దాకా.. విమాన ప్రమాదాల్లో మరణించిన ప్రముఖులు

ఢిల్లీ: మహారాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అజిత్ పవార్ (ూాయత్ ్ఘుఖుతీ) విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. పుణె జిల్లాలోని బారామతిలో మంగళవారం ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ణ+జూ) ధృవీకరించింది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కోసం అజిత్ పవార్ మంగళవారం ఉదయం 8 గంటలకు ముంబై నుంచి ప్రత్యేక విమానంలో బారామతికి బయల్దేరారు. ఆయన ప్రయాణిస్తున్న విమానంలో మరో నలుగురు కూడా ఉన్నారు. బారామతి విమానాశ్రయం సమీపంలోకి రాగానే విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నించారు. అయితే, అదుపుతప్పి విమానం ఒక్కసారిగా కుప్పకూలింది. కిందపడిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగి, దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు విమానంలోని మిగతా నలుగురూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన, గతంలో దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పలువురు ప్రముఖులు ఇలాంటి వైమానిక ప్రమాదాల్లోనే ప్రాణాలు కోల్పోయిన సంఘటనలను గుర్తుకు తెస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు కీలక నేతలు హెలికాప్టర్ ప్రమాదాల్లోనే మరణించడం తెలుగు ప్రజలను తీవ్రంగా కలిచివేసింది.

నల్లమల అడవుల్లో వైఎస్ మరణం

2009 సెప్టెంబర్ 2న అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి చిత్తూరు జిల్లా పర్యటనకు వెళ్తుండగా నల్లమల అడవుల్లో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. సుమారు 24 గంటల గాలింపు తర్వాత ఆయన మృతదేహాన్ని గుర్తించారు.

హెలికాప్టర్ కూలడంతో జీఎంసీ బాలయోగి మృతి

అంతకుముందు 2002 మార్చి 3న లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న టీడీపీ సీనియర్ నేత జీఎంసీ బాలయోగి పశ్చిమ గోదావరి జిల్లాలో హెలికాప్టర్ కూలిపోవడంతో ప్రాణాలు విడిచారు. ఇదే తరహాలో కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా తండ్రి మాధవరావు సింధియా 2001లో ఉత్తరప్రదేశ్‌లో విమాన ప్రమాదంలో మరణించారు. 1980లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ ఢిల్లీలో విమానం నడుపుతూ ప్రమాదానికి గురై మరణించారు. అలాగే, 2011లో అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండు, 2005లో హర్యానా మంత్రి, పారిశ్రామికవేత్త ఓపీ జిందాల్ కూడా హెలికాప్టర్ ప్రమాదాల్లోనే కన్నుమూశారు.

ఎయిర్‌ఇండియా ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం మృతి

గతేడాది అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ సైతం మరణించిన వారిలో ఉన్నారు. ఇప్పుడు అజిత్ పవార్ మరణం ఈ జాబితాలో చేరడం మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసింది.

### విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం

## అజిత్ పవార్ దుర్మరణం

మొదటి పేజి తరువాయి

మొత్తం ఐదుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన నాలుగు బహిరంగ సభల్లో పాల్గొనేందుకు అజిత్ పవార్ ఈ ఉదయం ముంబై నుంచి బారామతికి బయలుదేరారు. ఉదయం 8 గంటలకు ముంబై నుంచి టేకాఫ్ తీసుకున్న విమానం, గంట తర్వాత బారామతి ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ప్రమాదానికి గురైంది. విమానంలో ప్రయాణిస్తున్న ఐదుగురూ అక్కడికక్కడే మృతి చెందినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) వర్గాలు ధ్రువీకరించాయి. ప్రమాద స్థలంలో విమానం శకలాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. మంటలు, దట్టమైన పొగలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్సులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ హఠాత్పరిణామంతో మహారాష్ట్ర రాజకీయ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి.

మరణానికి ముందు.. అజిత్ పవార్ చివరి పోస్ట్ ఇదే!

మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేత, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ బారామతి సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన చోటుచేసుకోవడానికి కొన్ని గంటల ముందు, ఆయన తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా ప్రజలకు ఒక సందేశం పంపారు. 'మీ నమ్మకమైన ప్రభుత్వం' తీసుకున్న పలు నిర్ణయాలను వివరిస్తూ ఆయన చేసిన ఈ పోస్ట్, ఆయన చివరి సందేశంగా మిగిలిపోయింది. వృత్తి విద్యా శిక్షణా సంస్థల ఏర్పాటు, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ కాంట్రాక్టర్ల చెల్లింపుల వ్యవస్థలో మార్పులు, ప్రభుత్వ భూముల లీజుల పొడిగింపు వంటి అంశాలను ఆయన తన పోస్ట్‌లో ప్రస్తావించారు. పైకి ఇది సాధారణ ప్రభుత్వ కార్యకలాపాల సమాచారంగా కనిపించినప్పటికీ, దీని వెనుక ఇటీవలి రాజకీయ పరిణామాలు ముడిపడి ఉన్నాయి. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని 'మహాయుతి' కూటమిలో అంతర్గత విభేదాల తర్వాత, అంతా సవ్యంగా ఉందని చెప్పే ప్రయత్నంగా ఈ పోస్ట్‌ను విశ్లేషకులు భావించారు. ఇటీవల జరిగిన ముంబై, పూణె, పింప్రి-చించ్‌వాడ్ సహా 28 నగరాల మున్సిపల్ ఎన్నికల సమయంలో బీజేపీతో అజిత్ పవార్‌కు తీవ్ర విభేదాలు తలెత్తాయి. సీట్ల పంపకాల విషయంలో బీజేపీ ఆయన్ను పక్కనపెట్టడంతో అజిత్, శరద్ పవార్‌తో తాత్కాలికంగా చేతులు కలిపారు. కుటుంబ కలహాలను పక్కనపెట్టి పూణె, పింప్రి-చించ్‌వాడ్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశారు. ఈ ప్రచారంలో ఆయన తన మిత్రపక్షమైన బీజేపీపైనే అవినీతి ఆరోపణలు చేస్తూ తీవ్ర విమర్శలు చేశారు. అయితే, ఈ ఎన్నికల్లో బీజేపీ చేతిలో పవార్ కుటుంబం ఓటమి చవిచూసింది. దీంతో కూటమిలో అజిత్ పవార్ రాజకీయ ప్రాబల్యం గణనీయంగా తగ్గినట్లయింది. ఎన్నికల తర్వాత మారిన రాజకీయ సమీకరణాల మధ్య ఆయన తిరిగి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. కానీ, ఇంతలోనే విమాన ప్రమాదం రూపంలో మృత్యువు ఆయన్ను కబళించడంతో అజిత్ రాజకీయ ప్రస్థానం విషాదాంతంగా ముగిసింది.

## ఢిల్లీలో డిప్యూటీ సీఎం.. పిఠాపురం అభివృద్ధికి పవన్ ప్రత్యేక చొరవ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, బుధవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. పిఠాపురంలో చేపట్టాల్సిన పలు కీలక రైల్వే అభివృద్ధి పనులకు సంబంధించి కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. పిఠాపురం రైల్వే స్టేషన్‌ను "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" కింద చేర్చి, ఒక మోడల్ స్టేషన్‌గా తీర్చిదిద్దాలని పవన్ ప్రధానంగా కోరారు. పిఠాపురం అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి కావడం, శ్రీపాద శ్రీవల్లభ స్వామి వారి జన్మస్థలం కావడంతో దేశవ్యాప్తంగా భక్తుల తాకిడి అధికంగా ఉందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. అలాగే, పిఠాపురంలో సేతు బంధన్ పథకం కింద ఇప్పటికే మంజూరైన రోడ్ ఓవర్ బ్రిడ్జి (=ాదీ) ప్రాజెక్టును "పీఎం గతి శక్తి" పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల లెవల్ క్రాసింగ్ సమస్యలు తొలగి, ట్రాఫిక్ ఇబ్బందులు తీరుతాయని తెలిపారు. ఈ =ాదీ కోసం గతంలోనే కేంద్రం రూ.59.70 కోట్లు మంజూరు చేసింది. వీటితో పాటు కాకినాడ-పిఠాపురం మధ్య రైలు కనెక్టివిటీని పెంచాలని కూడా ఆయన కోరినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ చేసిన విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రాష్ట్రంలోని ఇతర పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపైనా ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. అయితే, సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతున్న సమయంలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రైల్వే కోడూరు కేసులో జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై వస్తున్న ఆరోపణల గురించి విలేకరులు ప్రశ్నించగా, పవన్ కల్యాణ్ ఆకస్మికంగా మీడియా సమావేశం నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు. ఈ వ్యవహారంపై పార్టీ అంతర్గత విచారణ కమిటీని ఏర్పాటు చేసిందని, నివేదిక వచ్చే వరకు శ్రీధర్‌ను పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశించినట్లు జనసేన వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి.

## మేడారంలో భక్తులకు ధరల షాక్.. ఆకాశాన్నంటిన రేట్లు.. చెట్టు నీడకూ అద్దె వసూలు!

హైదరాబాద్: తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే, వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ధరల మోత తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జాతర పరిసరాల్లో నిత్యావసరాల నుంచి బస చేసే గదుల వరకు అన్ని ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కోడి, మేకల ధరలు రెట్టింపు.. భక్తుల జేబులకు చిల్లు

జాతరలో అమ్మవార్లకు మొక్కుగా బెల్లం(బంగారం)తో పాటు కోళ్లు, మేకలను సమర్పించడం ఆనవాయితీ. దీన్నే అదునుగా చేసుకున్న వ్యాపారులు ధరలను విపరీతంగా పెంచేశారు. సాధారణంగా కిలో రూ. 420 పలికే మేకపోతు లైవ్, మేడారంలో రూ. 900 నుంచి రూ. 1000 వరకు విక్రయిస్తున్నారు. ఇక, మటన్ ధర అయితే ఏకంగా రూ. 1500కు చేరింది. బయట మార్కెట్‌లో కిలో రూ. 170-180 ఉండే బ్రాయిలర్ కోడిని ఇక్కడ రూ. 300 నుంచి రూ. 350కి అమ్ముతున్నారు. నాటుకోడి ధర రూ. 700 దాటిపోయింది. జాతర చివరి రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని భక్తులు వాపోతున్నారు.

చుక్కలు చూపిస్తున్న గదుల అద్దెలు

మాంసం ధరలే కాకుండా, బస కోసం ఏర్పాటు చేసుకునే గదుల అద్దెలు కూడా చుక్కలు చూపిస్తున్నాయి. కనీస సౌకర్యాలు లేని చిన్న గదులకు సైతం రోజుకు రూ. 6,000 వరకు వసూలు చేస్తున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. కేవలం ఒక్క ఫ్యాన్ మాత్రమే ఉన్న గదికి వేలకు వేలు చెల్లించాల్సి వస్తోంది.

చెట్ల కింద నీడకు సైతం అద్దె

ఇక ఇళ్లు, గదులు దొరకని వారు సేద తీరేందుకు చెట్ల నీడను ఆశ్రయిస్తుంటే, అక్కడ కూడా దోపిడీ తప్పడం లేదు. జాతర పరిసరాల్లోని తోటల యజమానులు చెట్ల కింద నీడను సైతం అద్దెకు ఇస్తున్నారు. ఓ కుటుంబం వంట చేసుకుని, భోజనం చేయడానికి ఒక చెట్టు కింద నీడ కోసం రూ. 1000 వరకు వసూలు చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు తప్పనిసరి పరిస్థితుల్లో స్థానికంగానే కొనుగోలు చేయాల్సి రావడంతో, వ్యాపారులు ఈ విధంగా ధరలు పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దోపిడీని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# నేత్రదానం శ్రేష్ఠమైన దానం

## ఖమ్మం నేత్రనిధి టెక్నిషియన్ మందా నాగేశ్వరరావు



బోనకల్, నేటి శుభోదయ ::: నేత్రదానం శ్రేష్ఠమైన దానం అని ఖమ్మం నేత్రనిధి టెక్నిషియన్ మందా నాగేశ్వరరావు తెలిపారు. బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన పల్లా రామకోటయ్య (93)



మంగళవారం రాత్రి మరణించారు. కుటుంబ సభ్యులు ఆయన కళ్ళను ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. బుధవారం ఉదయం నేత్రదానం అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ నేత్రదానం వల్ల కార్నియా సమస్య ఉన్న 15-20 సంవత్సరాల వయసున్న ఇద్దరికి చూపు తెప్పించడానికి ఉపయోగపడుతుందన్నారు. చొప్పకట్లపాలెంలో ఇప్పటికి 20కి పైగా నేత్రదానం చేసి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా రామకోటయ్య కుమారుడు పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, కుటుంబ సభ్యులు పల్లా స్వరాజ్యలక్ష్మి, కృష్ణకుమారి, మండెపుడి విజయలక్ష్మి, దండముడి శేషుకుమారి, యడ్లపల్లి లీల, మండెపుడి శ్రీలక్ష్మి, చలమల అజెయ్ కుమార్, కొండేటి అప్పారావు, మార్కపూడి రజిని, బోయినపల్లి లక్ష్మి, బోయినపల్లి పున్నయ్య, చలమల హరికిషన్ రావు, ఉన్నం వెంకటేశ్వర్లు, బాలు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద తీర్చడనికి చింపాంజీ వేషధారణ ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ ఇంచార్జ్ (నేటి శుభోదయ) జనవరి28.: భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మర్ పల్లి మండలకేంద్రంలో కోతుల బెడదతో విసిగిపోయిన ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు గ్రామ పంచాయతీ వినూత్న ప్రయత్నం చేసింది. పోతులను భయపెట్టించేందుకు గ్రామపంచాయతీ సిబ్బందికి చింపాంజీ దుస్తులను అందజేశారు. ఈ దుస్తులు ధరించిన సిబ్బంది గ్రామంలో తిరుగుతూ కోతులను తరిమికొడుతున్నారు. తమకంటే పెద్దగా, వింతగా కనిపిస్తున్న ఈ రూపాన్ని చూసి కోతులు భయపడి పారిపోతున్నాయని గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉపసర్పంచ్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం గ్రామప్రజలు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్మూర్ సబ్ కలెక్టర్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటి శుభోదయ) జనవరి28.: భీంగల్ మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ తేదీలు వెలువడిన నేపథ్యంలో భీంగల్ పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా పరిశీలించారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవలని ఎంపీడీవో సంతోష్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నరేందర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## భీంగల్ మున్సిపాలిటీలో మరొకసారి మహిళా రిజర్వేషన్ స్థానం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటి శుభోదయ) జనవరి28.: మున్సిపాలిటీల్లో ఎన్నికల నామినేషన్ తేదీలు వెలువడిన నేపథ్యంలో భీంగల్ మున్సిపాలిటీ మరోసారి ఎన్నికల సమరానికి సిద్ధమయింది. గ్రామపంచాయతీగా ఉన్న పట్టణం 2018 ఆగస్టు 2 మున్సిపాలిటీగా అవతరించింది. 2020లో జరిగిన తొలి మున్సిపల్ ఎన్నికల్లో మొదటి రెండు సంవత్సరలు మల్లెల రాజశ్రీ, తర్వాత మూడు సంవత్సరలు కన్నె ప్రేమలత చైర్ పర్సన్ లుగా ఎన్నికయ్యారు. 12 వార్డులో14045 మంది ఓటర్లు ఉండగా పురుషులు 6616, మహిళలు7429 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు అధికంగా ఉండడంతో ఎన్నికల్లో వారి పాత్ర కీలకం కానుంది.

## సత్యసాయి రథానికి ఘన స్వాగతం పలికిన సేవాసమితి



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటి శుభోదయ) జనవరి28.: పుట్టపర్తి సత్యసాయి బోధనలను వ్యాప్తి చేయడానికి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న రథయాత్ర బుధవారం ధర్పల్లి మండల కేంద్రంనికి చేరుకుంది. సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఎం శ్రీనివాస్, ఆధ్వర్యంలో సాయి సదాన్ భక్తులు రథానికి ఘన స్వాగతం పలికారు. మేళ తాళాలతో శోభాయాత్ర నిర్వహించారు. సత్యసాయి సాహిత్యాన్ని పటణం చేస్తూ భజనలతో దుబ్బాక గ్రామానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాంతంలోని సత్యసాయి సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ధర్పల్లి సర్పంచ్



నిజాంబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)జనవరి28.: ధర్పల్లి మండలకేంద్రంలోని గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులతో కలిసి భోజనశాలను పరిశీలించారు. అనంతరం వంటశాలలో కూరగాయలను, సరుకులను తనిఖీ చేశారు. ప్రతిరోజు విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుల రారాజు

# రాజకీయాల 'దడ'

## అజిత్ పవార్ అప్రతిహత ప్రస్థానం

హైదరాబాద్, మహారాష్ట్ర, నేటి శుభోదయ ::: మహారాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న అజిత్ పవార్ బుధవారం ఉదయం విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా కొనసాగుతున్న ఆయన మరణం రాష్ట్ర రాజకీయాలతో పాటు, దేశారాజకీయాలకు తీరని లోటు గా మిగిలిపోయింది. మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆయన పూర్తి పేరు అజిత్ అనంతరావు పవార్ . ఆయన తన రాజకీయ జీవితాన్ని 1982లో సహకార రంగం ద్వారా ప్రారంభించారు. తన చిన్నాన్న, మరాఠా యోధుడు శరద్ పవార్ అడుగుజాడల్లో నడుస్తూ, అతి చిన్న వయసులోనే చక్కెర సహకార బోర్డు సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1991లో పుణె జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి, తన పరిపాలనా దక్షతను చాటుకున్నారు. అదే ఏడాది బారామతి లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎంపీగా గెలిచినప్పటికీ, కేంద్రంలో శరద్ పవార్‌కు అవకాశం కల్పించేందుకు తన పదవిని త్యాగం చేసి రాష్ట్ర రాజకీయాలపై దృష్టి సారించారు.

### అధికార పీఠం 'డిప్యూటీ సీఎంగా రికార్డు

1991 నుంచి వరుసగా ఆరుసార్లు బారామతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి అజిత్ పవార్ మహారాష్ట్ర రాజకీయాల్లో చెక్కుచెదరని పట్టు సాధించారు. నీటి పారుదల, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక శాఖ వంటి కీలకమైన పోర్ట్‌ఫోలియోలను నిర్వహించిన అజిత్ పవార్, రాష్ట్రంలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నేతగా రికార్డు సృష్టించారు. వివిధ పార్టీల కలయికతో ఏర్పడిన ప్రభుత్వాల్లో (కాంగ్రెస్-ఎన్సీపీ, శివసేన-ఎన్సీపీ-కాంగ్రెస్, బీజేపీ-ఎన్సీపీ-శివసేన) ఆయన ఏకంగా ఐదుసార్లు డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం విశేషం.

### ఎన్సీపీలో చీలిక బాబాయ్‌తో విభేదాలు

శరద్ పవార్‌కు రాజకీయ వారసుడిగా ఎదిగిన అజిత్ పవార్‌కు, పార్టీలో సుప్రియా సూలే ప్రాధాన్యత పెరగడం మింగుడుపడలేదు. ఈ క్రమంలోనే 2019లో దేవేంద్ర ఫడ్నవీస్‌తో కలిసి అర్ధరాత్రి ప్రమాణ స్వీకారం చేసి సంచలనం సృష్టించారు. అయితే ఆ ప్రయత్నం విఫలమైనా, 2023లో తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి ఎన్సీపీని నిట్టనిలువునా చీల్చారు. ఏక్ నాథ్ షిండే, ధబీజేపీ ప్రభుత్వంలో చేరి, అటు పార్టీ పేరును, ఇటు గుర్తును (గడియారం) దక్కించుకుని చిన్నాన్న శరద్ పవార్‌కు గట్టి సవాలు విసిరారు.

### నిర్దాక్షిణ్యమైన పరిపాలన - ప్రజా నేత

మహారాష్ట్రలో అజిత్ పవార్‌ను ఒక కఠినమైన టాస్క్ మాస్టర్‌గా అభివర్ణిస్తారు. క్రమశిక్షణ, సమయ పాలన, పని వేగంలో ఆయనకు సాటిలేరని పేరుంది. వివాదాలు ఎన్ని చుట్టుముట్టినా, బారామతి అభివృద్ధిని తన భుజస్కంధాలపై మోస్తూ ఆ ప్రాంతాన్ని ఒక మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దారు. 2024 డిసెంబర్ నుంచి మరోసారి డిప్యూటీ



సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన, రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, తనదైన శైలిలో పాలనను కొనసాగించారు.

### సీఎం అవ్వాలనే కల తీరకుండానే

మహారాష్ట్ర రాజకీయాల్లో ఎంతో పేరుగాంచిన అజిత్ పవార్ ఏకంగా ఆరుసార్లు డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహించారు. కానీ ఎప్పటికైన సీఎం కావాలనే కల తీరకుండానే అనుకోని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆయన మృతిపై రాజకీయ నాయకులతో పాటు బారామతి ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# నామినేషన్ వేసేద్దాం...

### ఆ తర్వాతే బీఫామ్ కోసం ప్రయత్నాలు

### మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీకి సై అంటున్న ఆశావాహులు

### అభ్యర్థుల ఎంపికపై పార్టీలో కసరత్తు

### ఉపసంహరణ నాటికి బీఫామ్ ఇస్తేనే పార్టీ అభ్యర్థి

వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపల్ నగారా మోగటంతో పోటీకి సై అంటున్న ఆశావాహుల్లో సందడి నెలకొంది. అధికారికంగా ఏ పార్టీ ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకున్నా తొలుత నామినేషన్ వేసి ఆపై బీఫామ్ కోసం ప్రయత్నం చేద్దామని భావనతో పలువురు సిద్ధమవుతున్నారు . నామినేషన్ దాఖలకు మూడు రోజులు సమయమే ఇవ్వడంతో అందుకు అవసరమైన అన్ని పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

### ఆశావాహుల మధ్య పోటా పోటీ

మునిసిపాలిటీలోని పలు వార్డుల్లో పోటీకి కాంగ్రెస్ భారాస లో ఎక్కువమంది సిద్ధమవుతున్నారు. ఒక్కో వార్డు నుంచి ముగ్గురు, నలుగురు తామే బరిలో ఉంటామని చెబుతుండటం ఇంకొన్ని వార్డుల్లో అభ్యర్థులు కొరత ఉండటంతో పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అంతేకాక పొత్తుల ప్రక్రియ కూడా కొలిక్కి రాలేదు. మున్సిపాలిటీ పలు వార్డుల్లో సిపిఎం పార్టీ పొత్తుతో ముందుకెళుతున్నట్టు చెబుతున్న ఇంకా ఓ కొలిక్కి రాలేదు.



### బలమైన వారికే

నామినేషన్ వేసిన పార్టీ నుంచి బి ఫామ్ అందితేనే ఆ పార్టీ గుర్తు దక్కుతుంది. దీంతో నామినేషన్ వేయడానికి ఆశావాహులు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు ఎక్కువగా ఉండటంతో ఏ వార్డుల్లో ఎవరు పార్టీ అభ్యర్థి అనేది నామినేషన్ ఉపసంహరణ తోనే తేలనుంది. దీంతో తొలుత నామినేషన్ వేద్దాం ఆపై చివరి వరకు బీఫామ్ కోసం ప్రయత్నాలు చేయాలనే ఆలోచనలో పలువురు ఉన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా బలమైన అభ్యర్థులు ఎవరన్నది కాంగ్రెస్ పార్టీ సర్వే చేయించినట్లు తెలుస్తోంది. ఈ సర్వేల ప్రకారమే అంగ ఆర్థిక జనబలం ఉన్నవారికి బీఫామ్ ఇవ్వనున్నట్లు సమాచారం. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో భారాస పార్టీ పరిస్థితి కూడా ఇలానే ఉంది దీంతో బలం ఉందనుకునే వారినే బరిలోకి దింపేలా సిద్ధమవుతోంది.

### అంతా వారం లోగానే

ఈనెల 30 వరకు నామినేషన్ స్వీకరణ ఆ తర్వాత పరిశీలన అభ్యంతరాలు ఉపసంహరణల ప్రక్రియ ఉంటుంది వచ్చేనెల మూడు వరకు నామినేషన్ ఉపసహరణకు గడువు ఉంది. అప్పటివరకు బీఫామ్ ఇచ్చే అవకాశం ఉన్నందున పార్టీలు తేల్చే వరకు అభ్యర్థి ఎవరో వేచి చూడక తప్పదు. మొత్తంగా వారం లోపలే ప్రక్రియ ముగియ నుండడంతో పార్టీలకు సవాల్ గా మారనుంది. ఆశావాహులు ఎక్కువ మంది నామినేషన్ వేస్తే వీరిలో పార్టీ అభ్యర్థిని తేల్చటం మిగతా వారిని బుజ్జగించి ఉపసంహరింప చేయడం కత్తి మీద సామిల మారే అవకాశం ఉంది.

### కలిసొస్తే ప్రచారం

షెడ్యూల్ విడుదలైన నుంచి నామినేషన్ల సేకరణ మొదలు కానున్నడంతో అభ్యర్థులను ఎంపిక కోసం పార్టీలకు సమయం లేనట్టే అంతేకాక మూడు రోజులే నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదట రోజె పార్టీబి ఫామ్ తో నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులకు 12 రోజులు పాటు ప్రచారం చేసుకునే అవకాశం ఉంది అందుకే పార్టీలు కూడా అభ్యర్థులను త్వరగా నిర్ణయించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఇదే సమయానికి టిక్కెట్ రాని ఆశావాహులను నచ్చజెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నారు. వైరా మున్సిపాలిటీ 20 వార్డులు 41 పోలింగ్ కేంద్రాలు 24.689 మంది ఓటర్లు పురుషులు 11.696 మహిళలు 12.991 ఇతరులు రెండు మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం జనరల్ మహిళ రిజర్వుడ్ ఈనెల 30 వరకు నామినేషన్ సేకరణ 31 స్క్రూట్ ని ఫిబ్రవరి 11 ఎన్నికలు 13న ఫలితాలు ప్రకటిస్తారు.

## కామ్రేడ్ నాయకుడి ప్రథమ వర్ధంతి పోస్టర్లు ఆవిష్కరణ



నిజామాబాద్ రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)జనవరి28.: సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో గల కామ్రేడ్ నాయకుడు కర్నాటి యాదగిరి ప్రథమ వర్ధంతి సభ పోస్టర్లను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ లాస్ట్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి ప్రభాకర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యమం కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి జీవితాంతం విప్లవోద్యమనికి అంకితమైన యాదగిరి అందరికీ ఆదర్శమన్నారు. ఫిబ్రవరి 1న నిజామాబాదులో జరిగే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వైరా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సారంగపాణి



**ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. రాష్ట్రంలో పలువురు డీఎస్పీల బదిలీల్లో భాగంగా వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణిని నియమిస్తూ ఇటీవల డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈరోజు రిపోర్ట్ చేశారు.**

## నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### 21వ డివిజన్ లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు



### శంఖుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి



తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్

## బదిరెడ్డి నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన రమేష్



నేటిశుభోదయ–గోకవరం.: గోకవరం మండలం తంటికొండ గ్రామం లో బదిరెడ్డి నాగరాజు తండ్రి బదిరెడ్డి సూరయ్యాదొర ఇటీవలే స్వర్గస్తులయ్యారని తెలిసి బుధవారం వారి కుటుంబ సభ్యులను జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మల పల్లి రమేష్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు మిర్యాల గాంధీ, తంటికొండ గ్రామ అధ్యక్షులు తోట వీరబాబు, బదిరెడ్డి దామోదర, అమరా రాజా, మిరియాల నాని, బదిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ, నాగం నాగేందర్, నాగం రాజు, మెడిపూడి అయ్యప్ప, పాలపర్తి ప్రసాద్, మాదారపు వీరబాబు, పాట్టంశెట్టి రమేష్, అడబాల వీరబాబు, గంధం వంశీ పాల్గొన్నారు.

## బాలుడు మృతికి కారణమైన ఇద్దరికీ ఏడేళ్లు జైలు శిక్ష

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: బాలుడు మృతికి కారణమైన ఇద్దరికీ ఏడేళ్లు జైలు శిక్ష విధిస్తూ మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు, న్యాయమూర్తి కె. ఉమాదేవి తీర్పు చెప్పారు. వివరాలలోకి వెళ్తే 2022 ఆగస్టు 21న కల్లూరు మండలం శాంతినగర్ కాలనీలో కంచపోగు పెద్ద సత్యం ఇంట్లో జరుగుతున్న పెండ్లి శుభకార్యానికి ఫ్లడ్లైట్స్ కోసం విద్యుత్ స్తంభం నుండి లాగిన సర్విస్ వైరును నిర్లక్ష్యంగా కిందకు వదిలేసి నా కొడుకు కొత్తపల్లి రాణా హుస్సేన్ (8సం) చావుకు కారకులైన కంచపోగు పెద్ద సత్యం, కంచపోగు నరేష్, కంచపోగు లక్ష్మయ్య (ఎలక్ట్రిషియన్) లపై తగు చర్యలు తీసుకోవాలని తల్లి కొత్తపల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అనంతరం న్యాయస్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు విచారించిన న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు. ఏ 2 కంచపోగు నరేష్ మృతి చెందటంతో ఏ1కంచపోగు పెద్ద సత్యం, ఏ 3 కంచపోగు లక్ష్మయ్య కు జైలు శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ సి.హెచ్. హనోక్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్.పి. జ్యోతిబసు ఎస్సై కె. శ్రీకాంత్, హోంగార్డ్ మహమ్మద్ అయూబ్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారించాలని డిఈఓ కి పిఆర్టియు వినతి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి అని పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు లు పేర్కొన్నారు. బుధవారం పిఆర్ టి యు జిల్లా బాధ్యులు ఆధ్వర్యంలో ఖమ్మం డిఈఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్యజని ని ఖమ్మం జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు కట్టా శేఖర్ ఆధ్వర్యంలో కలిసి పీఆర్టీయూ క్యాలెండర్ డైరీ అందించి ఉపాధ్యాయుల సమస్యలను నివేదించి, వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సమస్యల పరిష్కారం పట్ల జిల్లా విద్యాధికారిణి సానుకూలంగా స్పందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్, గుడిపూడి శ్రీనివాసరావు, ఖమ్మం నగర అధ్యక్షులు పుసులూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శాంత రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు బి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర సహాయకునిపై విచారణ



రాజవొమ్మంగి, నేటి శుభోదయ ::: ఉన్నతధికారుల ఆదేశాలు మేరకు అమినాబాద్ ఫీల్డ్ అసిస్టెంట్ దొండ జగదీష్ ను రంపచోడవరం ద్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ విచారించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమావేశ మందిరంలో విచారణ నిర్వహించిన శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ అమినాబాద్ క్షేత్రసహాయకులు జగదీష్ ఉపాధిహామీ పథకం అమలులో అవినీతి అక్రమాలు చేస్తున్నారని, తప్పుడు మస్తర్లు వేసి ప్రభుత్వ నిధులు స్వాహా చేస్తున్నారని పెయ్యాల చిన్ని అనే మహిళా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయగా ఉన్నత అధికారులు స్పందించి ఏపీడీ శ్రీనివాస విశ్వనాధ్ ను విచారణ అధికారిగా నియమించారు.



సందర్బంగా ఫిర్యాదు మహిళా చిన్న నుంచి వివరాలు సేకరించి సంబంధిత దస్త్రాలను ఏపీడీ పరిశీలించారు. అనంతరం ఏపీడీ శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ సాంకేతిక అంశాలు ముడిపడి ఉండడం వలన విచారణ కొనసాగుతుందని త్వరలో పూర్తి నివేదికను ఉన్నతధికారులకు పంపడం జరుగుతుందని అన్నారు. తప్పు జరిగినట్టు నిర్ధారణ అయితే శాఖపరమైన చర్యలుంటాయని అన్నారు. విచారణ సందర్బంగా ఫీల్డ్ అసిస్టెంటుకు అనుకూలంగా, వ్యతిరేకంగా శ్రామికులు, నాయకులు రావడం విశేషం. విచారణ సమయంలో ఏపీడీ రాంబాబు, ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు, ఏపీఓలు సురేష్, రాంబాబు, టీడీపీ నాయకులు తాతారావు, పుట్టా బుజ్జి, ఏఎంసి చైర్మన్ లోత లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫినియా సీఎంసీ మృతి




మంచిర్యాల జనవరి 28, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ సిబిఎస్సీ స్థాపకురాలైన సీనియర్ ఫినియా సీఎంసీ (82) బుధవారం ఉదయం కేరళలో పరమపదించారు. ఆమె మృతి పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతి లోతైన దుఃఖాన్ని వ్యక్తం చేశారు. సీనియర్ ఫినియా సీఎంసీ 2024లో కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ సిబిఎస్ఈ పాఠశాలను స్థాపించారు. విద్యారంగ అభివృద్ధి కోసం ఆమె జీవితాంతం చేసిన సేవలు అపారమైనవని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఆమె దార్శనికత, అంకితభావం మరియు విలువలతో కూడిన విద్యా దృష్టి ఫలితంగా కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ సీబీఎస్ఇ బలమైన పునాదిపై నిలిచిందని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని, ఆమె సేవలు మరియు ఆదర్శాలు తరతరాలకు ప్రేరణగా నిలుస్తాయని యాజమాన్యం అభిప్రాయపడింది.. సీనియర్ ఫినియా సీఎంసీ అంత్యక్రియలు 2026 జనవరి 31న కేరళలో నిర్వహించనున్నట్లు కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ పాఠశాల యజమాన్యం తెలిపారు..

## మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో భేటీ



మంచిర్యాల జనవరి 28, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో(**నేటి శుభోదయ**): మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక ౘ పురావస్తు శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావును శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలపై మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల్లో పార్టీ వ్యూహాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ స్థానాల్లో, లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని 15 కౌన్సిలర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజలు పార్టీకి పూర్తి మద్దతు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిత్యజీవితములోని బోధనలో సమాచార భావ ప్రసార సాంకేతికతను జోడించండి

## ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని

ఖమ్మం, నేటి శుభోదయ ::: పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఐసిటి అంశాల పైన రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, ముఖ్యఅతిథిగా హాజరైశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటెంట్, పెడగాజి, అసెస్మెంట్, కమ్యూనికేషన్ అంశాలలో కూడా ఐసిటి వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించవచ్చుని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ రెండు రోజులలో గూగుల్ అంశాల పైన అనగా గూగుల్ ఫామ్స్, గూగుల్ షీట్లు, గూగుల్ డాక్యుమెంట్లు, గూగుల్ స్లైడ్ లను ఎలా రూపొందించాలి, వాటిని ఎలా వినియోగించుకోవాలి, వాటి అవసరం ఏమిటి, వాటి ద్వారా పిల్లలకు మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియలను ఏ విధంగా జరపవచ్చో తదితర అంశాల పైన ఇంటర్ ఆక్టివ్ గా వివరిస్తూ, వచ్చిన ఉపాధ్యాయులతో అన్ని శిక్షణ అంశాలను సాధన చేయించడం జరుగుతుంది అని, ఈ శిక్షణ చాలా ఉపయోగకరం- సరస్వతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి, ఖమ్మం, కరోనా సమయంలో, కరోనా అనంతరం జరిగిన మార్పుల నేపథ్యంలో



విద్యాబోధనలో సాంకేతిక వినియోగం చాలా పెరిగింది. నిరంతరం పై అధికారుల నుండి గూగుల్ ఫార్మ్స్ షీట్లు, డాక్యుమెంట్లను పంపిస్తే వాటిని నింపడం వరకే చేస్తున్నాము కానీ వాటిని ఎలా తయారు చేసుకోవాలి ఎలా వినియోగించుకోవాలి వాటి వలన మా విద్యార్థులకు ఏమి ఉపయోగం జరుగుతుందో ఈ శిక్షణ కార్యక్రమంలో స్పష్టంగా తెలుసుకున్నాం దీనివల్ల మా విద్యార్థులకు మేలు జరుగుతుంది. మొత్తం ఖమ్మం జిల్లాలోని 28 పీఎంశ్రీ పాఠశాలల్లోని 508 ఉపాధ్యాయులకు రెండు విడుతలగా సాంకేతిక వినియోగము, ఐసిటి అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపికైన ఉన్నత పాఠశాలలో సాంకేతిక వినియోగం విస్తృతంగా పెరిగింది .దీని నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక లాప్టాప్ ను, ఉపాధ్యాయులకు ట్యాబ్ లను అందజేశారు. ఈ ట్యాబ్లను ఉపయోగిస్తూ, సాంకేతిక అంశాల పైన విద్యార్థులకు నాణ్యమైన బోధన ఏ విధంగా అందించవచ్చు అనేది ఈ శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని కోర్సు కోఆర్డినేటర్ గా ఉన్న జిల్లా ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# పెన్షన్ హక్కును కాపాడుకుందాం

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సదస్సులో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య

వైరా, నేటి శుభోదయ ::: రిటైర్డ్ ఉద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ భిక్ష కాదని అది పెన్షనర్ల హక్కు అని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అన్నారు. వైరాలోని దత్త సాయి కళ్యాణ మండపంలో జరిగిన పెన్షనర్ల సదస్సు వైరా శాఖ అధ్యక్షులు చల్లా కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తున్న పెన్షన్ భారాన్ని నిలిపివేయాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆందోళన చేపడుతుందని తెలిపారు. పెన్షనర్ల విభజన కోసం ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకుంటామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు 2024 మార్చి నుండి ఇవ్వవలసిన ప్రయోజనాలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పెన్షనర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కొందరు మరణించారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వేణు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు 30 సంవత్సరములు పైగా ప్రభుత్వానికి సేవ చేశారని ఉద్యోగ సమయంలో దాచుకున్న ఆర్థిక ప్రయోజనాలను నిలిపివేయటం రాష్ట్ర




ప్రభుత్వానికి తగదని పెన్షనర్లకు ఇవ్వవలసిన ఆరోగ్య కార్డులను అన్ని ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలయ్యే విధంగాచూడవలసిన బాధ్యత ఉంది అని తెలిపారు. ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆరోపించారు. ఉద్యోగుల సహకారంతోనే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రస్తుతం రాష్ట్రంలో పురపాలక సంఘాలకు ఎన్నికలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన పెన్షనలకు రావాల్సిన రాయితీలను పెండింగ్లోని సమస్యలను పరిష్కరించకపోతే దాని పర్యవసానం ప్రభుత్వం మీద పడుతుందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖలు చర్చలకు పిలిచి పెండింగ్లోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ సదస్సులో ఖమ్మం జిల్లా ఖజానా అధికారి వై శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాదినేని పూర్ణచంద్రరావు, వైరా ఎస్ టి ఓ డి యల్లయ్య, టి ఎన్ జి ఓస్ వైరా డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, మధిర మండల శాఖ అధ్యక్షులు అబ్రహం, వైరా ఎస్ బిఐ టౌన్ బ్రాంచ్ మేనేజర్ బి కోటేశ్వరరావు, వైరా మండల శాఖ ప్రధాన కార్యదర్శి మాచర్ల జయశంకర్, ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, సలహాదారులు టివి కృష్ణయ్య సూరి, అసోసియేట్ అధ్యక్షులు ఎస్ కే వలిజాన్, ఉపాధ్యక్షులు ఎన్ పెంటయ్య, కే సరస్వతి కార్యదర్శులు సుబ్బయ్య, జిల్లాకౌన్సిలర్లు జివి కృష్ణారావు, పొన్నం నరసింహారావు, కొంగర నాగేశ్వరరావు, ఏ సాయిబాబు, ఎస్ పిచ్చిరెడ్డి, వై భోగేశ్వరరావు, పి జాన్, చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లకు, పూర్వ మండల శాఖ బాధ్యులకు గౌరవ ఆత్మీయ అతిధులచే ఘనంగా సన్మానించారు.

# ఉన్నతి, చేనేత ఫౌండేషన్, నిరుపేదలకు స్వయం ఉపాధికి చేయూత

## నిరుపేదలకు స్వయం ఉపాధి కోసం కృషి చేస్తాం చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్,వెనే గల్ల, యుఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి

నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్లో చేతన ఫౌండేషన్,యు ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో



ఏర్పాటుచేసిన 40 కుట్టు మిషన్ల పంపిణీ,మరియు 12 తోపుడు బండ్లు, 1 ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,చేతన ఫౌండేషన్ చైర్మన్ రవి కుమార్,యుఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి,హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ల, తోపుడు బండ్లు వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం చేయడం చాలా అభినందనీయం... ఇలాంటి కార్యక్రమాలు చేసిన వారికి నా అభినందనలు భవిష్యత్తులో కూడా



వీరు కల్వకుర్తి నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, మంచి కార్యక్రమాలు చేసే వారికి ఎప్పుడు అండగా ఊశీటమని చెప్పారు.చేతన ఫౌండేషన్ చైర్మన్ వేణిగాళ్ల రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ల్యాప్టాప్లు, అనాధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు,నిరుపేదలకు కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు లాంటి కార్యక్రమాలు అ ఫౌండేషన్ ద్వారా చేస్తూ నిరుపేదలకు అండగా ఉంటున్నామని తెలియజేశారు,యూఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బలోపేతంగా లక్ష్యంగా, పాఠశాలల్లో, కళాశాలలకు పెయింటింగ్, స్పోర్ట్స్ మెటీరియల్, సైన్స్ లాబ్ మెటీరియల్, వాటర్ ఫిల్టర్స్ మొదలగునవి అందిస్తూ ముందుకు సాగుతున్నామని,మరియు నిరుపేదలకు అండగా ఉండాలి అనే ఉద్దేశంతో చేతన ఫౌండేషన్ వారితో కలిసి కుట్టు మిషన్లు,తోపుడు బండ్లు వికలాంగులకు ట్రై సైకిల్స్ మరియు వికలాంగుల కోసం మరి కొన్ని కార్యక్రమాలు త్వరలోనే మొదలు పెడతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌండేషన్ కార్యదర్శి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి,సీతారామయ్య,సురేష్, యార్లగడ్డ వెంకటరమణ,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూర్ ప్రభాకర్ రెడ్డి, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ,పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, సభ్యులు శ్రీరామ్,రమేష్,యాదగిరి,మూడవత్ శివ, లక్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి




జనవరి 28, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: బొగ్గు గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు గనులు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అన్ని బొగ్గు కంపెనీల జనరల్ మేనేజర్లతో మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీలపై తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ గనులు మూసివేసిన తర్వాత సంబంధిత ప్రాంతాలను స్థిరీకరించి సామాజిక అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీ లలో భాగంగా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం, క్రీడా ప్రాంగణాలు నిర్మించడం, పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడం వంటి చర్యలు తీసుకోవాలని, గనుల మూసివేతకు ముందు, తరువాతకు ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయాలని, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మైనింగ్ చేయడం ద్వారా సంబంధిత ప్రాంతాలలో ప్రకృతి దెబ్బతింటుంది అనే భావనను ప్రజలలో తొలగించాలని, మైనింగ్ ప్రభావిత ప్రాంతాలలో




అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో మూసి వేయబడిన గనుల ప్రాంతంలో హాస్పటల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇండస్ట్రియల్ పార్క్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మూసివేయబడిన గనుల పరిసర ప్రాంతాల్లో సామాజిక అభివృద్ధి కొరకు 115 కోట్ల రూపాయలు జిల్లాకు కేటాయించడం జరిగిందని, ఈ నిధులు గనులు మూసి వేయబడిన ప్రాంతాలలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, గనులు భూగర్భ శాఖ ఎ.డి. జగన్ మోహన్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జి జి.ఎం. సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎస్టేట్స్ మేనేజర్లు వరలక్ష్మి, సింగరేణి పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్ హనుమాన్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాల గోదావరి ఘాట్‌లో 24 గంటల వైద్య శిబిరం ప్రారంభం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత



మంచిర్యాల జనవరి 28, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత బుధవారం మంచిర్యాల గోదావరి ఘాట్?లోని సమ్మక్క--సారలమ్మ జాతర ప్రాంగణాన్ని సందర్శించి, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన 24 గంటల వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమ్మక్క--సారలమ్మలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ తరపున అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జాతర సమయంలో వైద్యులు, ఆర్బీఎస్కే సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, 108 అంబులెన్స్ సేవలు అత్యవసర పరిస్థితుల్లో నిరంతరం సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ద్వారా జాతరలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా భక్తులు పరిశుభ్రమైన మంచినీటిని మాత్రమే వినియోగించుకోవాలని, తినే ఆహార పదార్థాలపై దుమ్ము, ఈగలు వాలకుండా కప్పి ఉంచుకోవాలని సూచించారు. అలాగే బయట మల విసర్జన చేయకుండా పరిశుభ్రత పాటించాలని కోరారు.




చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అస్వస్థతకు గురైన వెంటనే సమీప వైద్య శిబిరాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ ఆర్.ఎస్. పద్మ, మార్తా వైద్యులు, వైద్య సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తదితరులు పాల్గొని జాతరలో భక్తులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

# ‘ రాజానగరం నియోజకవర్గంలో కమిటీలు త్వరగతిన పూర్తి చెయ్యాలి’

## మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె); రాజానగరం నియోజకవర్గంలో కమిటీలు త్వరగా పూర్తిచేయాలని డివిజన్ కోఆర్డినేటర్లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కోరారు. బుధవారం డివిజన్ కోఆర్డినేటర్లతో సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ....ఇప్పటికే 5-6 గ్రామాలు కలిపి ఒక డివిజన్ కింద ఏర్పాటు చేశామని .. ప్రతి డివిజన్ కి డివిజన్ ఇంచార్జిని నియమించడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రతి డివిజన్ కి ఇద్దరు సీనియర్ లీడర్లుని అబ్సర్వర్ గా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు .. వీరి సారథ్యంలో గ్రామ కమిటీల నియామకం జరుగుతుందని ఆయన వివరించారు . గ్రామ కమిటీలు చాల కీలకమని కనుక గ్రామాల్లో అందరిని సమన్వయము చేసుకుంటూ గ్రామ కమిటీలు ఏర్పాటు



చెయ్యాలని ఆయన సూచించారు ... కష్టపడిన వారికి కచ్చితముగా గుర్తింపు ఇవ్వాలని ఆయన వివరించారు . డివిజన్ కోఆర్డినేటర్లకు ఆయా డివిజన్ కి సంబందించిన కిట్ లను జక్కంపూడి రాజా అందచేశారు .. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాట్య కళా మహోత్సవంలో ‘సర్వజ్ఞ’ విద్యార్థిని ప్రతిభ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల వీడిఓస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్. బ్రింద అరుదైన ఘనత సాధించింది. ఈ నెల 24న శనివారం హైదరాబాద్?లోని ప్రసిద్ధ భాస్కర బిర్లా ఆడిటోరియంలో, ‘కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్’ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన “నాట్య కళా మహోత్సవం” లో బ్రింద తన అద్భుత నాట్య ప్రదర్శనతో అందరినీ మంత్రముగ్ధులను చేసింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో తన సృజనాత్మకతను చాటుతూ, భరతనాట్య విభాగంలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు ప్రతిష్టాత్మక “నాట్య ప్రతిభ అవార్డు”ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో డైరెక్టర్ కె. నీలిమ బ్రింద కు అవార్డును అందజేసి ఘనంగా అభినందించారు. అనంతరం కె. నీలిమ మాట్లాడుతూ బ్రిందా సాధించిన ఈ విజయం సర్వజ్ఞ పాఠశాలకు గర్వకారణం. చదువుతో పాటు లలిత కళల్లో కూడా ఇంతటి ప్రతిభ కనబరచడం అభినందనీయం. చిన్న వయసులోనే భరతనాట్యం వంటి క్లిష్టమైన కళలో పట్టు సాధించి, రాష్ట్రస్థాయి వేదికపై అవార్డు గెలవడం బ్రింద క్రమశిక్షణకు, పట్టుదలకు నిదర్శనం. సర్వజ్ఞ పాఠశాల ఎప్పుడూ విద్యార్థుల మేధస్సుతో పాటు వారిలోని అంతర్లీన కళా నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది. భవిష్యత్తులో బ్రింద మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మా పాఠశాల కీర్తిని దశదిశలా చాటాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ లు , ఉపాధ్యాయ బృందం బ్రిందకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# మారాథోన్ రన్నర్ పిల్లి రాజు ను అభినందించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల ముంబై, కోల్‌కతా, ఢిల్లీ నగరాలలో జరిగిన అంతర్జాతీయ స్థాయి మారాథోన్ లలో పాల్గొని తన ప్రతిభతో మెడల్స్ సాధించిన ఏఆర్ కానిస్టేబుల్ పిల్లి రాజు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభి నందించారు. ఇటీవల నిర్వహించిన ముంబై మారాథోన్ లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 వేల మంది పాల్గొన్నారని, ఇది ఆసియాలోనే అతిపెద్ద మారాథోన్‌గా గుర్తింపు పొందిందని పిల్లి రాజు తెలిపారు. పోలీస్ అధికారుల ప్రోత్సాహంతో దేశవ్యాప్తంగా అనేక ప్రతిష్టాత్మక మారాథోన్‌లలో పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు.

# పాదచారులకుఇబ్బంది లేకుండా వాహనాల యాజమానులు, డ్రైవర్లు సహకరించాలి

## ట్రాఫిక్ ఎస్. ఐ. నాగరాజు




గుడివాడ, జనవరి 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గుడివాడ పట్టణంలో ని కమర్షియల్ వాహనాల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వాహన యజమానులను ట్రాఫిక్ ఎస్. ఐ. పి. నాగరాజు కోరారు. బుధవారంరోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహనా సదస్సులో మాట్లాడారు. పట్టణ పరిధిలోని కమర్షియల్ వాహనాల యజమానులకు మరియు డ్రైవర్లకు పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ వలన ప్రజలకు కమర్షియల్ వాహనాల వలన ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. డ్రైవర్లు కచ్చితంగా లైసెన్సు, సి బుక్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.



పట్టణంలో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయకూడదని అన్నారు. వాహన దారులుతమ వాహనాలను ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడ పెట్టి పాదచారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు.సదస్సులో ట్రాఫిక్ ఏ. ఎస్. ఐ. సౌభాగ్యవతి, హెచ్. సి. రామచంద్రరావు, సిబ్బంది, వాహనాల యాజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామప్రభు సేవా కార్యక్రమాలను ప్రశంసించిన

## పి ఎ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..



మియాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి.. : మియాపూర్ 240 డివిజన్ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం స్థానిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు తన సొంత ఖర్చుతో ఫాగింగ్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈ దోమల ఫాగింగ్ వాహనాన్ని ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ చేతుల మీదుగా ప్రారంభించారు. రామప్రభు మియాపూర్ డివిజన్ లో చేస్తున్న సేవా కార్యక్రమాలను, అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యుల యొక్క కృషిని అభినందించారు. వర్షాకాలం, చలికాలంలో వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నుండి ప్రజలను కాపాడటమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ప్రజా ఆరోగ్య భద్రత వారి ఆరోగ్యానికి తాము ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం,రాజశేఖర్, గిరి, శివయ్య,దయాకర్, హరినాథ్, శ్రీనివాస్, సోమేశ్వర్, కాంతయ్య, శ్రావణ్, ప్రశాంత్, అజయ్, కిరణ్, ప్రవీణ్, రజనీకాంత్, వెంకట్ రెడ్డి, బన్నీ, చరణ్, రాజు, సాయి, రఘు, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు .

# చిల్లంచర్ల రాధాకృష్ణ ఆశయ సాధనకై పోరాడుదాం

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో వ్యాపార వర్గాల సమస్యలపై ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి చిల్లంచర్ల రాధాకృష్ణ సిపిఎం పార్టీ వ్యాపార వర్గాల శాఖ సభ్యులుగా ఉంటూ నిరంతరం కార్పొరేట్ పెట్టుబడుదారి విధానాలపై పోరాడిన వ్యక్తిని ఆయన మరణం సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మం కిరాణం అండ్ జాగిరి మర్చంట్ హాల్లో ప్రముఖ వ్యాపారస్తులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు అధ్యక్షతన సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ చిల్లంచర్ల రాధాకృష్ణ వారి కుటుంబం వారి నాన్న చిల్లంచర్ల రాములు వారి అన్నదమ్ములు మొత్తం కుటుంబం కమ్యూనిస్టు పార్టీతో ఉద్యమాలతో ముడి పడిందని చిల్లం చర్ల రాములు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. తర్వాత కాలంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడాలని ఆ సందర్భంగా రాములు ని ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అరెస్టు చేపించారని జైలు జీవితం అనుభవించారని రాములు తుది శ్వాస వరకు ఖమ్మంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం కోసం వారి ప్రాంతంలో సిపిఎం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కోసం కృషి చేశారని ఆ తర్వాత కాలంలో చిల్లం చర్ల రాధా సిపిఎం పార్టీ సభ్యులుగా ఉంటూ బురద రాగాపురం, మోతీ నగర్, పిఎస్ఆర్ రోడ్ ప్రాంతాలలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారని సిపిఎం పార్టీ కౌన్సిలర్లు కార్పొరేటర్ల విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి తిరిగేవారని మంచి నాయకుడిగా మంచి వ్యక్తిగా ఆ ప్రాంతంలో గుర్తింపు ఉన్న వ్యక్తిని అన్నారు. అనారోగ్యంతో గుండెపోటుతో శబరిమలై లో మృతి చెందటం దురదృష్టకరమని ఆయన మరణం సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం సుబ్బారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రం,యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ,త్రీ టౌన్ కార్యదర్శి బు క్యా శ్రీను, పార్టీ ఖమ్మం డివిజన్ నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, 31. 35 కార్పొరేటర్లు ఎర్ర గోపి, యల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, ఎస్.కె ఇమామ్, బండారు వీరబాబు, ఎర్ర రంజిత్, ఎస్ కే సైదులు, ఎస్కే బాబు, బజ్జూరి ఇందిరా రమణారెడ్డి, పి జార్జ్, పగడాల మోహన్ రావు, బల్లమూడి వెంకటేశ్వరరావు, వ్యాపార ప్రముఖులు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి సోమ నరేష్, వేములపల్లి వెంకన్న, చిన్ని కృష్ణారావు, అచ్యుతమూర్తి, రాయపూడి వెంకటరమణ, అరవపల్లి అశోక్, చిల్లం చర్ల అశోక్, నున్న సత్యనారాయణ, జిబి చౌదరి, వారి కుటుంబ సభ్యులు, కుమారులు, కూతుళ్లు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

## ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని,ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు.నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని కంటేశ్వర్ మున్సిపల్ జోన్ ఆఫీసు,టీటీడీ కల్యాణ మండపంలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్,నామినేషన్ ఫారంలు,రిజిస్టర్లను పరిశీలించారు.అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా కొనసాగుతున్న నేపథ్యంలో బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మొదటి రోజు ఆయా డివిజన్లు,వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్లస్వీకరణ,స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం,గుర్తుల కేటాయింపు,



పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని,వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని,వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని,క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు.ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్/వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని సూచించారు. అయితే ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే డివిజన్/వార్డు కు చెందిన ఓటరు అయి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు.ఎన్నికల సంఘం నియమ,నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరు కూడా ఎలాంటి అపోహలు,సందేహాలకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తదితరులు ఉన్నారు.

# కమ్యూనిస్టు నేత, సీనియర్ జర్నలిస్ట్ గూడపాటి సువిశ్వేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళిలు అర్పించిన గుడివాడ జర్నలిస్ట్ లు



గుడివాడ, జనవరి 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కమ్యూనిస్టు నేత, సీనియర్ జర్నలిస్టు గూడపాటి సువిశ్వేశ్వరరావు (97) మంగళవారం ఏరుకపాడులోని తన స్వగృహంలో స్వర్గస్తులయ్యారు.తన 15వ ఏటనే సిపిఐలో చేరిన సువిశ్వేశ్వరరావు 80 ఏళ్లుగా ఆ పార్టీకి క్రియాశీలక సేవలు అందించారు. ఒకవైపు పార్టీలో, ఏఐటీయూసీ కార్మిక సంఘంలో చురుగ్గా పనిచేస్తూనే, మరోవైపు పార్టీ అనుబంధ పత్రిక అయిన విశాలాంధ్ర సంపాదకుడుగా సమాజంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉంటున్న సువిశ్వేశ్వరరావు మంగళవారం కన్నుమూశారు.బుధవారం ఎపి యం.పి.ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, కృష్ణాజిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మత్తి శ్రీకాంత్, గోసిపాతల శ్యాంబాబు, సీనియర్ జర్నలిస్టులు డివి వెంకటకృష్ణారావు ఎన్.అజయ్, జనత ప్రసాద్, డి ఆర్ బి ప్రసాద్,బి.ప్రకాశ్, శంకర్ యం.సువర్ణ బాబు, పలువురు జర్నలిస్ట్ లు నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.

# మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవర్ అకాల మృతిపట్ల నివాళులర్పించిన జిల్లా నాయకులు




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)జనవరి28.: మహారాష్ట్ర ప్రభుత్వంలోని యన్సిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు బుధవారం విమాన ప్రమాదంలో అకాల మృత్యువాత పాడడంతో జిల్లాలోని పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. సునీల్ జదవ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లడుతు అంచలంచలుగా ఎదుగుతున్న పార్టీకి తీవ్ర నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు విట్టల్ నాయక్ అజిత్ పవర్ మృతిపట్ల తీరనిలోటుగా తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగణ రాష్ట్రంలోని నాయకులు కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరు. అని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ వసంతరావు, శ్రీధర్ రాజు, సునీల్ కుమార్, గంగాధర్, అభితోష్, తదితరులు పాల్గొనడం జరిగిందిని తెలిపారు.

# రహదారుల ప్రగతి నా ప్రథమ లక్ష్యం,ఎమ్మెల్యే

## బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



**(నేటి శుభోదయ):** తలకొండపల్లి మండలం లింగరాపల్లి గ్రామం నుండి అప్పన్న చెరువు వరకు-1.8 కిలోమీటర్లు ఎస్ డి ఎఫ్ నిధులు2003-2004 సంవత్సరం క్రింద ఒక కోటి రూపాయలు(1,00,00000) మంజూరు కాగా అదనంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధుల నుండి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.లింగరావుపల్లి ప్రజల కోరిక మేరకు బుధవారం ఎమ్మెల్యే హాజరై నాయకుల సమక్షంలో బీటీ రోడ్లు ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రహదారుల ప్రగతి నా ప్రథమ లక్ష్యం. మని తెలిపారు.ఈ కార్యక్రమంలో పడకల్ సర్పంచ్ సునితా ప్రభాకర్ రెడ్డి,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ బూత్కూరు వెంకట రెడ్డి,మాజీ సర్పంచులు సింగల్ విండో చైర్మన్ మాజీ గట్ల కేశవ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ పి శ్యాంసుందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాద నరసింహ,మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, మాజీ సర్పంచి లింగరావుపల్లి, ఎల్లమ్మ తిరుపతయ్య, లింగరాపల్లి నూతన పాలకవర్గం మండల మహిళా నాయకురాలు రమాదేవి,గ్రామ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,దగ్గుల కృష్ణారెడ్డి, పి జగన్మోహన్ రెడ్డి,ఎలమందరెడ్డి, చిట్టీల యాదయ్య, ప్రమోద్ కుమార్,శివలింగం,బొచ్చుపల్లి శేఖర్, బండగల జంగయ్య, వి జంగయ్య, బొచ్చుపల్లి రాములు, ఎల్ జగ్గారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పరిశీలకుల నియామకం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లాకు ఎన్నికల పరిశీలకులను నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఎన్నికల సాధారణ పరిశీలకులుగా తెలంగాణ టెక్నాలజికల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డిని,ఎన్నికల వ్యయ పరిశీలకులుగా కామారెడ్డి జిల్లా ఆడిట్ అధికారి జె.కిషన్ పమర్ ను నియమించిందని తెలిపారు.

# గన్నవరంలో ఈ నెల 30 వ తేదీన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

## ఏర్పాట్లు పరిశీలించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం, జనవరి 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం పట్టణం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధమైంది. ఈ విగ్రహం ఏర్పాటు పనులను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు బుధవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. విగ్రహం చుట్టూ జరుగుతున్న సుందరీకరణ పనులు, లైటింగ్ మరియు ఇతర మౌలిక వసతుల నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. గన్నవరం నడిబొడ్డున ఎంతో కాలంగా ఉన్న ఈ సెంటర్?కు గాంధీ విగ్రహం కొత్త శోభను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని, ఈ నెల 30వ తేదీన ఈ విగ్రహాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నేతలు, ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మాణిక్యమ్మ గూడా గ్రామాన్ని సందర్శించిన ఎంపీఓ రవీందర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 28:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మగూడ గ్రామంలో మహేశ్వరం ఎంపీ ఓ రవీందర్ రెడ్డి గ్రామాన్ని సందర్శించారు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా డ్రైనేజీ సమస్యలు ఉన్న ఎలాంటి అవసరాలు ఉన్న వెంటనే తెలియజేయాలని గ్రామ సర్పంచ్ పద్మ కృష్ణకి తెలియజేయడం జరిగింది పద్మకృష్ణ మాట్లాడుతూ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం ఎంపీ ఓ రవీందర్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ.. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తామని అన్నారు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో అభివృద్ధి పనులు చూడడం గ్రామం పట్ల ఉన్న సమస్యలు తెలుసుకున్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయాకర్ రెడ్డి, వార్డు మెంబర్లు మరియు పంచాయతీ కార్యదర్శి భాస్కర్ పాల్గొనడం జరిగింది

## బరాబర్ ప్రేమిస్తా సినిమాను ఆదరించండి

సినిమా డైరెక్టర్ సంపత్ రుద్ర



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: బరాబర్ ప్రేమిస్తా సినిమాను ఆదరించండి అని సినిమా డైరెక్టర్ సంపత్ రుద్ర అన్నారు.బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో బరాబర్ ప్రేమిస్తా సినిమా టీం డైరెక్టర్ సంపత్ రుద్ర,హీరో చంద్రహాస్,హీరోయిన్ మేఘన ముఖర్జీ,ఇంద్రకరణ్ లు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇదివరకు వచ్చిన ప్రేమ కథలకు భిన్నంగా అన్ని ఎమోషన్లతో కూడిన అందమైన ప్రేమ కథ చిత్రాన్ని నిర్మించి త్వరలో తమ చిత్రం విడుదలై ప్రేక్షకుల ముందుకు రానుందని కావున తమ చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు.ఈ చిత్రం పూర్తిగా దాదాపు తెలంగాణలోని ముఖ్యమైన జిల్లాలలోనే ఉంటుందని ఆయన వివరించారు.ఇదే బ్యానర్ పైన తమ తదుపరి చిత్రం కూడా ఉంటుందని ఆ చిత్రం దాదాపు 40 శాతం వరకు నిజామాబాద్ జిల్లాలోని అందమైన లోకేషన్లను ఎంపిక చేసుకుని రాబోయే తమ చిత్రానికి రూపకల్పన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.బరాబర్ ప్రేమిస్తా చిత్రంలో యువతకు మంచి మెసేజ్ ఇచ్చే విధంగా సినిమాను నిర్మించామన్నారు.సినిమాను తెలంగాణలో తీయడం జరిగిందన్నారు.తాను నెక్స్ట్ నిర్మించే సినిమాను నిజామాబాద్ లో చేసే ప్రయత్నం చేస్తామన్నారు.సి సి క్రియేషన్స్ లో నిర్మించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని కోరారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 28:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోయడం జరిగింది అలాగే ఇంకా ఇల్లు రాని వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా లెటర్ రాయడం జరిగింది గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఉచిత కరెంటు మరియు ప్రభుత్వం నుంచి పథకాలు గ్రామానికి వచ్చే విధంగా ప్రయత్నిస్తానని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఈ సందర్భంగా తెలియజేశారు

## నకిలీ విత్తనాల అక్రమ వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఏఐయుకేఎస్ డిమాండ్



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నకిలీ విత్తనాల అక్రమ వ్యాపారం విస్తృతంగా జరుగుతోందని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము ఆరోపించారు. ఈ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లాలోని బండగొండ, బూనీరు గ్రామాల్లో జనవరి 26న కోటి రూపాయల విలువ గల నకిలీ పత్తి విత్తనాలు బయటపడిన ఘటనను ఉదాహరణగా చూపిస్తూ, ఇలాంటి ఘటనలు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితి చాలాకాలంగా కొనసాగుతున్నప్పటికీ సమర్థవంతమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలే దీనికి కారణమని విమర్శిస్తూ, రైతులకు అనుకూలమైన బలమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. నేరస్తులను కఠినంగా శిక్షించే విధంగా సమగ్ర విత్తన చట్టాన్ని అమలు చేయాలని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కార్పొరేట్ అనుకూల విత్తన చట్ట ముసాయిదాను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇలా నకిలీ విత్తనాల అక్రమ వ్యాపారాన్ని అరికట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతు ఉద్యమం చేపడతామని, రైతుల ఆగ్రహానికి ప్రభుత్వాలు గురికావాల్సి వస్తుందని ఏఐయుకేఎస్ నాయకులు హెచ్చరించారు.

## కలెక్టర్ డీకే.బాలాజీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కార్యదర్శి బట్టు.అనిత



అవనిగడ్డ, జనవరి 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పెరేడ్ గ్రౌండ్లో పులిగడ్డ పంచాయతీ ఉత్తమ కార్యదర్శిగా బట్టు.అనిత కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ అరుణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పులిగడ్డ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సర్పంచ్ దాసరి విజయకుమార్ మాట్లాడుతూ ఉత్తమ సేవ అవార్డును పంచాయతీ సెక్రటరీ బి.అనితకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం తమతో పాటు కృషి చేసిన అనితకు అవార్డు రావడం అభినందనీయమన్నారు. అలాగే కార్యదర్శి అనితను ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు , వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు పంచాయతీ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ కొప్పనాతి రాంప్రసాద్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

## ఫోటోగ్రాఫర్లకు మార్గదర్శకులు కీర్తి శేషులు తూర్పాటి రాజయ్య

సీనియర్ జర్నలిస్ట్ రాము కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, జనవరి-28, నేటిశుభోదయ: మంథని ప్రాంతంలోని ఫోటోగ్రాఫర్ లకు మార్గదర్శకులు తూర్పాటి రాజయ్య అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇటీవల మృతి చెందిన తూర్పాటి రాజయ్య కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో కలసిన మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సౌమ్యునిగా అందరితో కలుపుకోలుగా ఉండే రాజయ్య మృతి వారి కుటుంబ సభ్యులకే కాకుండా అందరికీ తీరనిలోటని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వారి కుమారులను ఉన్నతమైన స్థానంలో చూడాలని లక్ష్యాన్ని ఆయన కుమారుడు నెరవేర్చారని మంత్రి తెలిపారు. రాజయ్య కుమారులు కూడా ఎటువంటి వివాదములు లేకుండా తమ తమ వృత్తుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజయ్య కుటుంబ సభ్యులు తూర్పాటి సత్యనారాయణ, తూర్పాటి రాము, తూర్పాటి దామోదర్, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలీ ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మాజీ ఎంపీపీ కొండా శంకర్, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకుడు శశి భూషణ్ కాచే, ఆకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి

దిసీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: 12 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలు పెంచి కార్మికులు,రైతులు,విద్యార్థులు,ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా తన పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.12 ఏళ్లుగా కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తుందన్నారు.కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలన్నారు.అర్హులైన ఓటర్లను తొలగించే ఎస్ ఐ ఆర్ ను రద్దుచేయాలన్నారు.వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి.మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు.మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.మతోన్మాద దాడులను నివారించాలని,రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకికత్వంపై బిజెపి,ఆర్ఎస్ఎస్ దాడిని ఖండించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఏం నరేందర్,బోధన్ నిజామాబాద్ డివిజన్ ల కార్యదర్శులుఎం.వెంకన్న,డి.రాజేశ్వర్,నగర కార్యదర్శి ఎం.సుధాకర్,జిల్లా నాయకులు కే.గంగాధర్, బి.మల్లేష్, డి.కిషన్ ప్రజాసంఘాల నాయకులు సంధ్యారాణి,విటల్,తారాచంద్, అమూల్య,లింగం,చరణ్, సాయి, గంగాధర్,ఎం.డి.ఇర్షాద్,సాయిబాబా, రమేష్,గంగారం,దేవయ్య, లాలయ్య,మోకేటి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ప్రజలకు ఆపదలో అండగా...

2 వేల సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలు అనారోగ్యం పాలై హాస్పిటల్లలో చికిత్స పొందే సమయంలో డబ్బుల కోసం ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముందువరుసలో ఉన్నారు.బుధవారం కంటేశ్వర్ బైపాస్‌లో గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన 2 వేల దరఖాస్తులపై ఎమ్మెల్యే భూపతి రెడ్డి సంతకాలు చేశారు.నియోజకవర్గంలో ఆర్థికంగా బలహీన వర్గాలు అధికంగా ఉన్న కారణంగా,వారు అనారోగ్యం కారణంగా ఆస్పత్రులలో చికిత్స సమయంలో అవసరమైన ఖర్చులను భరించలేకపోతున్నారని,అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం పేరు మీద సీఎం రిలీఫ్ ఫండ్ అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం ప్రజల మధ్యే ఉంటూ,ప్రజలను దేవుళ్లుగా భావించి సేవ చేయడమే తన ధ్యేయమని ఆయన అన్నారు.

## మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగిన సీఎం కప్ పోటీలు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి28.: సిరికొండ మండలకేంద్రంలో గల ప్రతిభ పాఠశాలలో సీఎం కప్ పోటీలను బుధవారం ఎంపీడీవో మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి, ఎంఈఓ రాములు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి మాట్లాడుతు మారుముల ప్రాంతంలో ఉన్న క్రీడకారులను గుర్తించి ఉన్నత శిఖరలను చేర్చే విధంగ ఈ సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నమని అన్నరు. ఎంఈఓ రాములు మాట్లడుతు మండలస్థాయి క్రీడ పోటీలు బుధవారం నుండి ప్రారంభమై మూడురోజుల పాటు జరుగుతయని తెలిపారు. కావున మండలంలోని యువకులు విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగ పరుచుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ క్రీడా పోటీలలో మొదటి రోజు వాలీబాల్, రెండవరోజు కోకో, మూడవరోజు కబడ్డీ మరియు అథ్లాంటిక్ క్రీడలను నిర్వహిస్తున్నామని అన్నారు. మొదటిరోజు జరిగే వాలీబాల్ పోటీలకుగాను బాలుర నుండి 22 జట్లు, బాలికల నుండి 10 జట్లు రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామల సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నుంచి విముక్తి కార్యక్రమానికి శ్రీకారం

ముత్తారం సర్పంచ్ సుదాడి రవీందర్ రావు



ముత్తారం:నేటి శుభోదయ-28: ముత్తారం మండల కేంద్రంలో కోతుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించిన గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు కోతుల బెడద నుంచి గ్రామానికి విముక్తి కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.బుధవారం ప్రత్యేకంగా ఇనుప బోనుల ద్వారా కోతులను పట్టే నిపుణులను పిలిపించి గ్రామంలో కోతుల పట్టివేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాటి రవీందర్ రావు మాట్లాడుతూ, ఇప్పటివరకు సుమారు 300 కోతులను పట్టినట్లు తెలిపారు.గ్రామంలోని ప్రతి వార్డులోనూ కోతుల సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని వారు భరోసా ఇచ్చారు.గ్రామస్తులు సర్పంచ్ చేపట్టిన ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,కోతుల బెడద నుంచి విముక్తి కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో పార్టీలో చేరిన మాదాపూర్ సర్పంచ్,పాలకవర్గం

కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: జక్రాన్ పల్లి మండలం మాదాపూర్ గ్రామా సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో సర్పంచ్ సుజాత ప్రశాంత్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.తాజాగా జరిగిన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన సుజాత ప్రశాంత్ లతో పాటు వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నమ్మకాన్ని కలిగించాయని అందువల్లనే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్న రెడ్డి,జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చిన్న సాయరెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటి శుభోదయ)జనవరి28.: నిజాంబాద్ జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా మునిపల్లి గ్రామ సర్పంచ్ చిన్న సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలురాజు వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి వీరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎన్నికల అధికారితో ఎలక్షన్ అబ్జర్వర్ భేటీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గా నియమితులైన తెలంగాణ టెక్నాలజికల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డి బుధవారం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠితో భేటీ అయ్యారు.జనరల్ అబ్జర్వర్ కు పూలమొక్క అందించి స్వాగతం పలికిన కలెక్టర్,జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు.చేసిన ఏర్పాట్ల గురించి తెలియజేశారు.ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.కాగా,మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జనరల్ అబ్జర్వర్ కు ఫిర్యాదులు,సూచనలు చేయదలచిన వారు సెల్ నెంబర్: 95533 95000 కు ఫోన్ చేయవచ్చని,మెయిల్ ఐ.డీ:ఎఅస్త్రంఐతీవఖ్శితీ్స్త్రంవ్వశ్రీఖుఅస్తుఖు.ప్త్రశీజ.ఱఅ ద్వారా కూడా తెలుపవచ్చని ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సూచించారు.ఈ భేటీలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,నోడల్ ఆఫీసర్ ఫర్ మైక్రో అబ్జర్వర్ సునీల్ ఉన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి, జనవరి- 28, నేటిశుభోదయ : నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వచ్చిందని కలెక్టర్ తెలిపారు. నేటి నుంచి జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్లు స్వీకరిస్తున్నామని, రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కోసం 8 సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 124 వార్డుల పరిధిలో 62 రిటర్నింగ్ అధికారులు, 62 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలక్షన్ అబ్జర్వర్లు పద్మజ రాణి, సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను బుధవారం



పరిశీలించారు.జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ మున్సిపల్ జోన్ ఆఫీసు,ఫులాంగ్ టీటీడీ కల్యాణ మండపం,గౌతంనగర్,గోల్ హనుమాన్ వాటర్ ట్యాంక్,బడా బజార్ వాటర్ ట్యాంక్ తదితర కేంద్రాలను సందర్శించి,నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు.నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు,హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు.టీ.పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు.అబ్జర్వర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,స్థానిక అధికారులు ఉన్నారు.

## ఎన్నికల విధులకు గైర్హాజర్ అయిన హెచ్.ఎం సస్పెన్షన్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: ఎన్నికల విధులకు గైర్హాజర్ అయిన ఆర్మూర్ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజారెడ్డి సస్పెన్షన్ వేటుకు గురయ్యారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆర్మూర్ లోని 4,5,6 వార్డుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్.ఓ)గా హెచ్.ఎం వనజా రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.అయితే ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా ఎన్నికల విధులకు గైర్హాజర్ అయ్యారని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి వచ్చింది.దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్,ప్రధానోపాధ్యాయురాలు వనజారెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు హెచ్.ఎం వనజా రెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు సన్మానం

ఆర్ఎంపీల సంఘం డివిజన్ అధ్యక్షుడు డా.వీరాచారి



**ముత్తారం:నేటిశుభోదయ-28: రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మంథని ఆర్ఎంపీల సంఘం డివిజన్ అధ్యక్షులు,ముత్తారం మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కసివోజ్జల వీరాచారి బుధవారం మంథనిలో మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దావోస్ విదేశీ పర్యటన ముగించుకొని మంథినికి వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.**

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు





మంథని, జనవరి -28, నేటిశుభోదయ : మంథని పట్టణంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు భాగవతుల శంకర్ తల్లి అమృతమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను, గీట్ల అజయ్ రెడ్డి కుటుంబ సభ్యులను, గూడూరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి మరణించిన వారి చిత్ర పాఠాలకు నివాళు అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.మంత్రి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, కుడుదుల వెంకన్న, సురేందర్ రెడ్డి, ఒడ్నాల శ్రీనివాస్, కొండ శంకర్, రావికంటి సతీష్ కుమార్, పెంద్రు రమాదేవి,మూల సరోజన, ఆయిలి ప్రసాద్,ఆకుల కిరణ్, వంశీ, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిజెపి,బిఆర్ఎస్ కార్యకర్తలు

### పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: బుధవారం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో 23వ డివిజన్ బిజెపి నుండి కొత్త వేణుగోపాల్,24వ డివిజన్ అంతా రెడ్డి గౌతమి,57వ డివిజన్ రేహాన్ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను గమనించిన బిజెపి,బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో అధిక సంఖ్యలో చేరడం జరుగుతుందని,అందులో భాగంగానే నిజామాబాద్ అర్బన్ లో కొత్త వేణుగోపాల్,అంతా రెడ్డి గౌతమి,రేహాన్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే లక్ష్యంగా,ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి ద్వారా ఖచ్చితంగా నిజామాబాద్ అర్బన్ లో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది అని,మేయర్ స్థానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కైవసం చేసుకుంటుందని బొబ్బిలి రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోకుల రాజు రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రస్థానానికి ఎదగాలి

### కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పిలుపు






షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 28: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం రాయన్నగూడ రియల్ ఎస్టేట్ రంగంలో నమ్మకం నిజాయితీతో పనిచేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు శంషాబాద్ మండలంలోని రాయన్నగూడ గ్రామంలో బోకుల రాజు, శ్రీశైలం, ఏర్పాటు చేసిన మణి రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాచారం సర్పంచ్ రామ్ గోపాల్ ఉప సర్పంచ్ రాజకుమార్ ఈ ప్రారంభోత్సవం సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్న రంగమని సేవాభావంతో ముందుకు సాగితే తప్పకుండా మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు బోకుల రాజు, శ్రీశైలం, ఈ రంగంలో నిరంతరంగా ఎదిగి ప్రజలకు విశ్వసనీయ సేవలు అందిస్తూ విజయవంతమైన రియాల్టర్‌గా నిలవాలని ఆకాంక్షించారు ప్రజాప్రతినిధులు,నాయకుల హాజరు ఈ కార్యక్రమంలో కాచారం సర్పంచ్ రామ్ గోపాల్ ఉప సర్పంచ్ రాజకుమార్ మక్తగూడ ఉపసర్పంచ్ రాములు గౌడ్, సర్పంచులు సర్పంచ్ చిట్టేడి నరసింహ రెడ్డి,మీనాక్షి దశరథ్ నాయక్, మాజీ సర్పంచులు రాందాస్ నాయక్,కాట్న రాజు,రవి నాయక్,వార్డు సభ్యులు కాసారం కృష్ణ,నాయకులు పెండ్లిమడుగు రాజు గౌడ్,శ్రీశైలం,లింగం గౌడ్,మైలారం నరేందర్,గుండు శివరాజ్ ముదిరాజ్,దయ్యాల పాండు,ప్రసాద్,ప్రవీణ్,సుధాకర్, యాదయ్య,సురేందర్,మల్లేష్, నరేష్,తదితరులు పాల్గొని కార్యాలయ ప్రారంభానికి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 28 (నేటి శుభోదయ)ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య విస్తృత పర్యటన చేపట్టారు.అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను ప్రారంభించి గ్రామాన్ని వెలుగుల్లో ముంచారు. అలాగే గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం మహిళల సాధికారతకు తోడ్పడేలా మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహిళలు స్వయం ఆధారంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తదుపరి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని బీర్ల అయిలయ్య తెలిపారు. కొరటికల్ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గౌడ్ సంఘం భవనాన్ని ప్రారంభించారు. అలాగే పోతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఉప్పల్ పహడ్ గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్‌తో పాటు అంగన్వాడి భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి శంకుస్థాపనలు నిర్వహించారు. టి రేపాక గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిని కలిసిన

## 123 డివిజన్ నాయకులు



రాజేంద్ర నగర్,జనవరి28(నేటి శుభోదయ): బండ్లగూడ జాగిర్,123 డివిజన్,బిఆర్ఎస్,మాజీ కార్పొరేటర్,పద్మావతిపాండు,రవీందర్‌రెడ్డి (బాబు) కార్తీక్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే గ్రేటెడ్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ గురించి"123 డివిజన్లో"బిఆర్ఎస్ పార్టీని ఏవిధంగా ముందరకు తీసుకెళ్లాలని,హైదర్ షాకోట్,గంధం గూడ, బైరాయగూడ, పీరంచెరువు, హిమాయత్ సాగర్, కాలనీలా సమస్యలపై బిఆర్ఎస్ ఇంచార్జ్,కార్తీక్ రెడ్డికి వివరించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,తలారి పెంటయ్య,యాదయ్య దేవరకొండ,గంధం గూడ,బిఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ సందీప్,ప్రవీణ్ కుమార్,బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అసామాన్యమైన పోరాటాలు సి.పి.ఎం,పార్టీ సొంతం!..

### ప్రజల్లో ఉంటాం!..
### ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం!..
### సి.పి.ఎం,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్న బాబు!..






వి.ఆర్.పురం,జనవరి28(నేటిశుభోదయ ప్రతినిధి) అసామాన్యమైన పోరాటాలు సి.పి.ఎం,పార్టీకే సొంతమని సి.పి.ఎం,పార్టీ మాజీ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు,స్పష్టంచేశారు. బుధవారం నేటి శుభోదయ ప్రతినిధితో ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.ఈ సందర్భంగా కొన్ని విశేషాలు మీకోసం

(1:-ప్రశ్న:సి.పి.ఎం,పార్టీ నిర్మాణం విధివిధానాలుగురించి కొన్ని విషయాలు వివరిస్తారా

(జవాబు:సి.పి.ఎం,పార్టీ అంటేనే క్రమశిక్షణ భాధ్యత,ప్రజల అవసరాల కోసం నిబద్ధతతో పనిచేసే ఏకైక పార్టీ సి.పి.ఎం,పార్టీ, అందులో సందేహం లేదు.

(2:-ప్రశ్న:వరరామచంద్రాపురం మండలంలో మీపార్టీ చేసిన పోరాటాలు వివరిస్తారా

(జవాబు:నిరంతరం పోరాతునే ఉంటాం,మండలంలో పోరాటాలు చేసే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే సి.పి.ఎం,పార్టీనే ఎన్నో పోరాటాలు ఎన్నో నిర్బంధాలు,ఎన్నోకేసులు,జైలు జీవితం,మాకుకొత్తేమీకాదు.పోలవరం, కోసం చేసేశాం,పెద్దమట్టపల్లి "టూ"తెల్లవారిగూడెం,నర్సింగ్ పేట రోడ్డు కోసం అలుపెరుగని పోరాటం చేశాం చేస్తున్నాం.కనీసం ప్రభుత్వాలు స్పందించే పరిస్థితి లేదు.కుందులూరు నుండి టేకులూరు సేమ్ పరిస్థితి.గత ప్రభుత్వంలో ఇదే పరిస్థితి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సేమ్ పరిస్థితి చెప్పేదానికి చేసే దానికి తేడా చాలా ఉంది.

(3:ప్రశ్న:-పెన్షన్ కోసం చాలా మంది సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు ఇప్పటి వరకు ఏమైనా పెన్షన్ దార్లతో పోరాటం నిర్వహించారా

(జవాబు:మంచి ప్రశ్న వేశారు. ఉన్నదాంట్లో గుడ్డి కన్నా మెల్ల లాగాకూటమి ప్రభుత్వం పెర్ఫార్మన్స్ కొంత పర్వాలేదు రెండు సంత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు రాష్ట్రంలో కానీ మండలంలో కానీ కొత్త పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ప్రమాణ స్వీకారం చేసే నాటికే సుమారు రాష్ట్రంలో 2 లక్షల మంది దరఖాస్తు చేసి ఉన్నారు.ప్రస్తుతం ఆసంఖ్య భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.ఇంతవరకు పెన్షన్ ఆప్షన్ ఇవ్వలేదు,జీ.ఓ,పాస్ చేసి సైట్ ఇవ్వాలని అప్పుడే పెన్షన్లు వచ్చే అవకాశాలు ఉంటాయి.ప్రకటనలు చేస్తే ఫలితం శూన్యం.పెన్షన్ల దారులతో సచివాలయాల ముందు ధర్నాలు చేసినా పెద్దగా స్పందన కనబడలేదు అయినా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తూనే ఉంటాం.

(4:ప్రశ్న:-ఉపాధిహామీ పథకం మార్పులు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది,దానిపై మీవాదన ఏంటీ

(జవాబు:కేంద్రం ప్రభుత్వం అన్నీ తనకు అనుకూలంగా మార్చే ప్రయత్నమే చేసింది కమ్యూనిస్టు పార్టీ దేశంలో, రాష్ట్రంలో మేము అడ్డుకునే ప్రయత్నం చేసాం.మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం పేరును,!..(వి.వి.జి,)గా అంటే వికసిత్ భారత్ రోజ్ గార్,గా మార్చింది. నిధులు విడుదల చేయడంలో తార్కారం చేస్తుంది.గతంలో కేంద్ర ప్రభుత్వం90%శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం10%శాతం నిధులు విడుదల చేసేవి,..పేరు మార్చిన తర్వాత కేంద్రం60%శాతం,రాష్ట్రం 40%శాతం ఇస్తున్నారు ఇదేనా వికసిత్ భారత్ అని ఆయన ప్రశ్నించారు.దేశ వ్యాప్తంగా11%శాతం,రాష్ట్ర వ్యాప్తంగా56%శాతం 100 రోజులు పూర్తి చేసిన కుటుంబాలు ఉన్నాయన్నారు.మిగిలిన నిధులను రైతుల కోసం చెరువులు,గోకులాలు,పండ్ల తోటలు,వూటచేరువులు,కొత్త రోడ్ల నిర్మాణం చేస్తున్నారని వివరించారు. ఏది ఏమైనా ప్రక్షాళన చేసి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

(5:ప్రశ్న:-రాబోవు పంచాయతీ ఎన్నికల్లో మీపెర్ఫార్మన్స్ ఎలా ఉండబోతోంది

(జవాబు:-ఏజెన్సీ గ్రామాల్లో మండలంలో ప్రజల కోసం మేమే పనిచేస్తున్నాం,ఎన్నికల్లో మాబలం మా అంచనాలు మాకున్నాయి.మేము ఏదైతే ఆశిస్తున్నాంమో దానికి తప్పకుండా రీచ్ ఔతామన్నారు.

(6:ప్రశ్న:చివరిగా పంచాయతీ ఎన్నికల్లో పొత్తులకు ఏమైనా అవకాశాలు ఉన్నాయా

(జవాబు:-ఇంకా టైం ఉంది అప్పటి పరిస్థితిని బట్టి మా నిర్ణయాలు ఉంటాయి.

నేటి శుభోదయ ప్రతినిధితో అద్భుతమైన ఇంటర్వ్యూ ఇచ్చారు.(మళ్లీ కలుద్దాం).

# కళాకారులకు మాటిచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### కళాక్షేత్రం నిర్మాణానికి రూ.4.38 కోట్లు..
### గత ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపేసిన పనికి మోక్షం..
### ఎమ్మెల్యేను సత్కరించిన కళాకారులు..
### నిరంతరం వెన్నంటే ఉంటానని ఎమ్మెల్యే హామీ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 28: అర్ధాంతరంగా ఆగిపోయిన కళాక్షేత్రాన్ని బాగు చేస్తానని కళాకారులకు మాటిచ్చాను.. ఇప్పుడు ఆ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాను.. ఇప్పుడే కాదు ఎప్పుడు కళాకారుల వెంటే ఉంటాను.. వారికి అన్ని విషయాల్లో అండగా ఉంటాను.. అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గత ప్రభుత్వ హయాంలో కళాక్షేత్రం మొదలైంది. నిర్మాణం మొదలుపెట్టి అర్ధాంతరంగా పనులు ఆపేశారు. ఈ నేపథ్యంలో కళాకారులు ఎమ్మెల్యేను కలవగా దానికి నిధులు మంజూరు



చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి రూ.4.38 కోట్ల మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేకు కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోకాలంగా కళాకారుల కు ఒక వేదిక కావాలని ఎదురుచూస్తున్నామని ఆ కోరిక నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే మరో మూడు నెలల్లో కళాక్షేత్రాన్ని పూర్తి చేసి కళాకారుల చేతుల్లో పెడతానని హామీ ఇవ్వడం విశేషం. నియోజకవర్గ పరిధిలోని వివిధ కళా సంస్థలైన సంస్కారభారతికి చెందిన టీవీ రంగయ్య, సాహితీ కళాభారతి నుంచి హరీష్ కుమార్ శర్మ, కేపీ మ్యాజిక్ నుంచి ఎండి ఖాజా పాషా (కె.పి), శ్రీవాణి సాంస్కృతిక సంస్థ నుంచి కన్నా, శ్రీనివాస్ రెడ్డి, రంగ క్షేత్ర నట శిక్షణాలయం, నటమండలి నుంచి జేయస్వీ శివప్రసాద్ జీ, కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ నుంచి వడ్ల రమేష్, శివ డాన్స్ అకాడమీ నుంచి రవీందర్ శివ, వెంకటేశ్వర సంగీత నృత్య అకాడమీ నుంచి ప్రవీణ్ తబలా, సరరాగ సంగీత సుధా మ్యూజిక్ అకాడమీ నుంచి ప్రేమ్ రాజ్, ప్రబోదయ డాన్స్ అకాడమీ నుంచి రంజు ప్రవీణ, లక్ష్మీనరసింహస్వామి నాటక కళా సంస్థ నుంచి, శివాజీ కల్చర్ అసోసియేషన్ నుంచి సింగారం శ్రీనివాస్, శ్రీ వెంకటేశ్వర కళా నాట్యమండలి నుంచి విజయ రెడ్డి, కె.ఆర్ అకాడమీ ఆఫ్ ఇండియన్ కల్చర్ పెర్ఫార్మెన్స్ నుంచి రాఘవేందర్, శ్రీ సీతారామచంద్ర పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ నుంచి గోపాల్ రెడ్డి, ఎస్సార్ డాన్స్ అకాడమీ నుంచి కోనేటి రాజు, రంగనాథం పెనుకొండ కృష్ణ, పరంధాములు గౌడ్, యాదగిరి ఆచారి, పురుషోత్తమా చారి, సంపత్ చారి, రఘురామ చారి తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

### ఎన్నో ప్రయత్నాల తర్వాత..
### కళాకారుడు టీవీ రంగయ్య..

వివిధ కళలతో విరాళాలు జిల్లుతున్న షాద్ నగర్ పట్టణంలో కళాకారులకు ఒక వేదిక కావాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నాం. ఎన్నో పత్రికల్లో ఎందుకు సంబంధించిన వార్తలుకూడా వచ్చాయి. చివరికి గతంలో ప్రారంభమై అర్ధాంతరంగా పోయిన పనిని పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉంది. కేవలం కళాక్షేత్రం మాత్రమే కాకుండా అన్ని పనులను చకచకా పూర్తి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

### చెయ్యని ప్రయత్నం లేదు..
### కళాకారుడు హరీష్ శర్మ

కళాక్షేత్రం నిర్మాణం కోసం గతంలో మేము చేయని ప్రయత్నం లేదు. సంతకాల సేకరణ ద్వారా కూడా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించారు. చివరికి జర్నలిస్టు కేపీ, ఇతర కళాకారులు, జర్నలిస్టు రంగనాథ్ తదితరులు అందరి సహకారంలో నగర్ ప్రాంతంలో కళాక్షేత్రం ఏర్పాటు కావడం సంతోషాన్ని ఇచ్చింది. వివిధ రూపాల కళలతో విరాజిల్లుతున్న షాద్ నగర్ పట్టణంలో అద్భుతమైన కళా ప్రదర్శనలకు ఈ కళాక్షేత్రం తప్పకుండా ఒక వేదిక అవుతుంది.

### కళలకు పుట్టిల్లు షాద్ నగర్..
### కన్నా, కళాకారుడు

షాద్ నగర్ అంటేనే కళలకు పుట్టినిల్లు.. అలాంటి పట్టణంలో ఉన్న కళాక్షేత్రం శిథిలం అయిపోయి కొత్త కళాక్షేత్రం లేక కళాకారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి కళాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా తమ సేవలు అందిస్తున్నారు. అలాంటి కళాకారులకు చాలామంది దాతలు సహకరిస్తున్నారు. అటుకే ఇక్కడ ఒక కళాక్షేత్రం కావాలని కోరుకున్నాం. మొత్తానికి మా కల నెరవేరుస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి కృతజ్ఞతలు.

### ఆడిటోరియం లేక దాతల సహకారంతో..
### కళాకారుడు శ్రీనివాస్ రెడ్డి

ఇక్కడ కళాకారుల కోసం ఒక కళాక్షేత్రం లేక ప్రతి కార్యక్రమానికి దాతల కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. ఇక్కడ దాతలు ఎంతో ఔదార్యం ఉన్నవాళ్లు కాబట్టి మాకు సహకారాన్ని అందిస్తున్నారు. ఇప్పుడు ఒక వేదిక ఏర్పాటు చేయడం ద్వారా కళా ప్రదర్శనలకు అవకాశం కల్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

### మా మనవి ఆలకించినందుకు ధన్యవాదాలు - జర్నలిస్ట్ కేపి

అర్థం తరంగా ఆగిపోయిన ఆడిటోరియానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో సుమారు నాలుగున్నర కోట్ల రూపాయలతో ఆడిటోరియాన్నీ పనులు ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఒక కళాకారుడిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ ఆడిటోరియం మూడు నెలలు నిర్మించేందుకు పూర్తి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం పట్ల నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను..

# వైద్యులు సమయపాలన పాటించాలి

### ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలి.

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్



మంథని / పెద్దపల్లి, జనవరి-28, నేటిశుభోదయ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం సూపర్వైజర్‌లకు సమీక్ష సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 13 వరకు స్పర్శ్ లెప్రసి అవేర్నెస్ క్యాంపెయిన్ (స్లాక్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామపంచాయితీ సమావేశాలు తదితర వేదికలలో లెప్రసి వ్యాధిపై ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది మరియు డీపీఎంఓలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జీరో టిబి గ్రామాలుగా గుర్తించబడిన గ్రామాలలో స్క్రీనింగ్ పరీక్షలు కొనసాగించాలని, మిగిలిన గ్రామాలను కూడా జీరో టిబి గ్రామాలుగా గుర్తించేందుకు కృషి చేయాలని తెలిపారు. టిబి రోగులకు పోషణ కోసం నెలకు రూ.1000 చొప్పున ఆరు నెలల పాటు అందజేయబడుతుందని, టిబి సంబంధిత పరీక్షలు మరియు మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, అంతర ఇంజెక్షన్లు వంటి తాత్కాలిక గర్భనిరోధక పద్ధతుల వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నాలుగో విడత ఎన్‌సీడీ స్క్రీనింగ్ ను మార్చి 2025 నాటికి పూర్తిచేయాలని, రక్తపోటు మరియు మధుమేహం ఉన్న వారికి మందులు సక్రమంగా అందేలా చూడాలని అన్నారు. క్యాన్సర్ కేసుల ఫాలో-అప్ సేవలు మన జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం నందు అందుబాటులో ఉన్నాయని, ఈ సదుపాయాలను వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి బుధవారం మరియు శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ వి. వాణిశ్రీ, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, పీహెచ్ఎన్‌లు, సూపర్వైజర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనలు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 28 (నేటి శుభోదయ)పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు ఆదేశించారు. భువనగిరి, ఆలేరు,యాదగిరిగుట్ట మోత్కూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కౌంటర్లు, హెల్ప్‌డెస్క్, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని భువనగిరి, ఆలేరు యాదగిరిగుట్ట,పోచంపల్లి, మోత్కూర్, చౌటుప్పల్ మున్సిపాలిటీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు.అన్ని పత్రాలు సమగ్రంగా ఉన్నప్పుడే నామినేషన్‌ను స్వీకరించాలని స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలులో అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించేలా అవగాహన కల్పించాలని, అవసరమైన సూచనలు ముందుగానే అందించాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్ర పరిసరాల్లో గుంపులు ఏర్పడకుండా చూడాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తేదీలను కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని, ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లు సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



# ఈనెల 30న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ కు శంకుస్థాపన

## మొగలిగిద్దకు రానున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఏర్పాట్లను సమీక్షించిన రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి గ్రామాన్ని సందర్శించిన ఏసీపీ, ఆర్డీవో, ఎంపిడిఓ, తహసిల్దార్, ఎంఈవో తదితరులు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 28 : రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామంలో చారిత్రాత్మక 150 సంవత్సరాల ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర భూమయ్య మంత్రి బట్టి విక్రమార్క సందర్శించనున్నారు. గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ గ్రామానికి విచ్చేసి 150 సంవత్సరాల వార్షికోత్సవ కార్యక్రమానికి వచ్చారు. తెలంగాణలో నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో ముందుకు వెళుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పట్లో పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల గౌరవం తగ్గకుండా, వాటి ప్రతిష్టను పెంచడానికి ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 150 ఏళ్లు పూర్తి చేసుకున్న మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని సీఎం రేవంత్ అప్పట్లో అన్నారు. ఈ పాఠశాలకు ఏ అవసరం ఉన్నా సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధం ఉందన్నారు. మొగిలిగిద్ద గ్రామానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)తో పాటు పాఠశాల నూతన భవనం, లైబ్రరీ నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. గ్రామానికి అవసరమైన సీసీ రోడ్లు, మైనారిటీ కమ్యూనిటీ హాలు నిర్మాణం, జూనియర్ కాలేజీలో మౌలిక సదుపాయాల కోసం నిధుల మంజూరు చేశారు. ఈ సందర్భంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) శంకుస్థాపనకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వస్తుండడం విశేషం. ఈ సందర్భంగా బుధవారం గ్రామాన్ని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, ఏసిపి లక్ష్మీనారాయణ, ఆర్డీవో సరిత, ఎంఈఓ మనోహర్, ఎమ్మార్వో నాగయ్య, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు గ్రామాన్ని సందర్శించి కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి గ్రామస్తులు సర్పంచ్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం గుట్ట రాజ్ పటాన్ పాషా వెంకటేష్ తౌడు వెంకటేష్ అమృత్సాగర్ రమేష్ డీలర్ మల్లేష్ శ్యాంసుందర్ కార్తీక్ మరియు తదితర గ్రామస్తులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, ప్రొ. కోదండరాం, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రొ. హరగోపాల్‌తో పాటు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు ఈ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున ఉన్నత అధికారులు వస్తున్నట్లు వారు తెలిపారు. జనవరి 30వ తేదీన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టినట్లు తెలిపారు..

# రాజేంద్రనగర్ లో ప్రారంభమైన సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్ర నగర్,జనవరి28(నేటి శుభోదయ):ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలని ప్రజలకు అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్ పరిధిలో శ్రీరాములు ముదిరాజ్ నిర్వహిస్తున్న సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేలను సన్మానించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..మేడారం జాతర తరహాలో రాజేంద్రనగర్ లో కూడా వనదేవతలను కొలుస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని ఇక్కడ స్థానిక గిరిజన సాంప్రదాయాల ప్రకారం పూజలు జరుగుతాయని అన్నారు.మేడారానికి వెళ్లలేని నగరవాసులు రాజేంద్రనగర్ ప్రాంతంలో జరిగే ఈ జాతరలో పాల్గొంటారని ఇలాంటి జాతర తన ప్రాంతాల్లో జరగడం సంతోషకర విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్,మాజీ మేయర్ మహేందర్ గౌడ్,నాయకులు పాపయ్య యాదవ్,గోకరి సురేష్ గౌడ్,సాగర్ గౌడ్, మహేష్,శ్రావణ్,జగదీష్, సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల గురించి ఆలోచన చేయని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## రెండేళ్లు దాటినా కట్టిన ఇండ్లియ్యకుండా ఇందిరమ్మ పత్రాలు ఇస్తుండ్లు
## ఆనాడు బీదోళ్లను ఎంపిక చేస్తే లోకల్ కాదంటూ అడ్డుకున్నరు
## అబద్దాలకు, మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ దుద్దిళ్ల శ్రీధర్
## మంథని మున్సిపల్ దుద్దిళ్ల శ్రీధర్ చేతిలో పెడితే ఆగమై పోతరు
## మంచి అవకాశం వచ్చింది ఆలోచన చేసి మంథనిని రక్షించుకోవాలే
## గరీబోళ్ల భూములు గుంజకుని అయ్యపేరుతో రింగ్ రోడ్ వేస్తడట
## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని,జనవరి-28 నేటి శుభోదయ: 40ఏండ్లుగా పేదవర్గాలను వాడుకున్న దుద్దిళ్ల కుటుంబం ఈనాటికి పేదోళ్ల గురించి ఆలోచన చేయడం లేదని, అధికారంలోకి వచ్చి 24నెలలు దాటినా పేదోడి గురించి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన చేయడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు.బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము పోచమ్మవాడలో 92ఇండ్లు నిర్మించామని, కూచిరాజ్‌పల్లిలో వందకు పైగా ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పోచమ్మవాడలో నిర్మించిన ఇండ్లను పేదవర్గాలకు కేటాయిస్తే ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ అనేక అడ్డంకులు పెట్టాడని, లోకల్ వాళ్లు లేరంటూ తన సొంత లెటర్ ప్యాడ్‌పై కాంప్లెంట్ చేసినట్లు తెలిపారు. అయినా తాము ఇండ్ల పంపిణీ చేయగా ఎమ్మెల్యే కాంప్లెంట్‌తో 17ఇండ్ల పంపిణీ ఆగిపోయాయని తెలిపారు.మంథని ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చి 24నెలలు గడుస్తున్నా కట్టి ఉన్న ఇండ్లను పేదలకు ఇవ్వకుండా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇస్తున్నారని ఆయన అన్నారు. 26నెలలు గడిచినా 24ఇండ్లు కట్టియ్యలేదు కానీ ఆనాడు తాము పని చేస్తుంటే కాళ్లలో కట్టెలు పెట్టి అడ్డుకున్నారని,ఇండ్లు కట్టిస్తే ఇండ్లను ఆపే ప్రయత్నం చేసి ప్రజలకు ఇవ్వకుండా కుట్రలు చేశారన్నారు. బొక్కలవాగుపై బ్రిడ్జి కట్టిస్తామంటే ఆపించిండ్లని, కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ఆపే ప్రయత్నం చేసిండ్లని ఆయన గుర్తు చేశారు. పోచమ్మవాడకు చెందిన కొట్టె రమేష్ పద్మకు ఇళ్లు లేకపోవడంతో ఆయనకు, రావుల లావణ్య అనే అమ్మాయికి పట్టణంలో వసతులు లేవని వారి పేర్లు పెట్టామని, అలాగే ప్రజాజీవితంలో 30ఏండ్లుగా ఉన్న బీజేపీ నాయకులు కొండపాక సత్యప్రకాశ్ ఈశ్వరమ్మకు ఇళ్లు పెట్టినట్లు ఆయన వివరించారు. ఇలా అనేక మంది పేదలను గుర్తించి జాబితాలో పెట్టామన్నారు. కరోనా విపత్కర పరిస్తితుల్లో అద్దె ఇంట్లో ఉన్నవాళ్లు ఎన్ని ఇబ్బందులు పడ్డారో, ఎంత అవమానాలకు గురయ్యారో అందరికి తెలుసునని, ఈ క్రమంలో తాము ప్రతిపేదవాడికి ఇళ్లు ఉండాలనే ఆలోచన చేశామన్నారు. కానీ పోచమ్మవాడలో మిగిలిన 17ఇండ్లు పంపిణీ చేయని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తన ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను రాజభవనంలా తీర్చిదిద్దుకున్నాడని,పక్కనే ఉన్న ప్రభుత్వ భవనాలను కూల్చివేశాడని తెలిపారు.అలాగే మరో రెండుమూడు చోట్లు డూప్లెక్స్ నిర్మాణాలకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే హైదరాబాద్‌లో రెండువేల కోట్లు సంపాదించుకున్నాడని ఆరోపించారు. ఇండ్లు లేని పేద వర్గాలను గుర్తించి వారి ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన చేయడం తమ తప్పా అని ఆయన ప్రశ్నించారు. ఓట్లు వచ్చినయని ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇచ్చిండ్లని, సర్పంచ్ ఎన్నికలు వస్తే గ్రామాల్లో ఇచ్చిండని, మున్సిపల్ఎన్నికలు అనగానే ఇక్కడ ఇస్తుండని ఎద్దేవా చేశారు. ఓట్ల కోసం తప్ప ప్రజల కష్టాల గురించి ఆలోచనని వ్యక్తి దుద్దిళ్ల శ్రీధర్ అని అన్నారు. పట్టణ బ్యూటిఫికేషన్ పేరుతో లైట్లు పెడుతున్నారని, అయితే బొక్కలవాగుపై ఒక వంతెనపై లైట్లు పెట్టి మరోవంతెనకు ఇప్పటి వరకు అమర్చలేదన్నారు.కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్లు నిర్మించారని లైట్లు పెట్టడం లేదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ ఆనవాళ్లు ఉండకూడదనే ఆలోచన చేస్తున్నారని అన్నారు. తాను పదేపదే చెప్తున్నట్లుగానే మళ్లీ మారువేశంలో వస్తాడని, మోసగాడు ఎన్ని వేశాలు వేస్తడో తెలువదని, మెసాలకు అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ దుద్దిళ్ల శ్రీధర్ అని, దుద్దిళ్లశ్రీధర్ చరిత్ర చెప్పకపోతే చరిత్ర క్షమించదన్నారు. వాస్తవ విషయాలను పత్రికా విలేకరులు సైతం వెలుగులోకి తీసుకురావాలని,పోచమ్మవాడలో 17ఇండ్ల విషయం వెలికితీస్తే ఇప్పటికి 17మంది గరీబులు ఆనందంగా ఉండేవారు కాదా అని ఆయన అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ చేతిలో మున్సపాలిటీని పెడితే ఆగమై పోతరని, ఎమ్మెల్యే మంత్రి కాంగానే నాలుగు ఇండ్లు కూలగొట్టిండ్లని మంథని గ్రామం రక్షించబడాలంటే అభివృద్ధి చెందాలంటే మేధావులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటు అనే పవిత్రమైన ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. దుద్దిళ్ల కుటుంబం, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఓటు అనే ఆయుధాన్ని చాలా చులకనగా చూస్తూ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తుండ్లన్నారు. ఓటు వచ్చినప్పుడు ఆలోచన చేసి వేయాలని కేసీఆర్ చెప్పినట్లుగా మంథని ప్రజలకు మంచి అవకాశం వచ్చిందని, పట్టణ ప్రజలు ముందుగా చైతన్యవంతులు కావాలన్నారు. ఆనాడు 420హామీలకు చైర్మన్‌గా ఉండి యావత్ రాష్ట్రాన్ని వల్లకాడుగా చేసిన ఘనతను ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌కు దక్కిందని, ఎన్నికలు వస్తే అబద్దాలు చెప్పి ఏ విధంగా గెలువాలన్నదే అలవాటు అయిందని, రాష్ట్రంలో కూడా అదే దొంగ హామీలు ఇచ్చి 420హామీలతో గెలిచిండనే విషయాన్ని గమనించాలని, మంథనిలో సైతం ఈనాడు అదే ఆనవాయితీని కొనసాగిస్తుండన్నారు. మంథని అభివృద్ధి పేరుతో గరీబోళ్ల భూములు గుంజుకుని ఎమ్మెల్యే అయ్య పేరున రింగ్ రోడ్ నిర్మిస్తుండని, ఇదెక్కడి న్యాయమనిప్రశ్నించాలన్నారు. ఎన్నికలు వస్తేనే పథకాలు, ప్రజలు గుర్తుకు వస్తాయని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, దుద్దిళ్ల కుటుంబ హయాంలో మంథని ఎలా ధ్వంసం అయిందో బేరీజు వేసుకుని ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకుని మంథని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్ లాల్, ఆకుల రాజబాబు, శంకర్ గౌడ్, ఆరెల్లి కుమార్, కాయిత సమ్మయ్య,జావిద్, గొబ్బూరి వంశీకృష్ణ, కామ తిరుపతి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో తనిఖీ చేసిన మండల తాహసిల్దార్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటి శుభోదయ)జనవరి28.: ధర్పల్లి మండలం రామడుగు ప్రాజెక్టు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసిల్దార్ శాంత బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆమె స్వయంగా పరిశీలించి వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని తాజ కూరగాయలలిని వాడలని ఆదేశించారు. భోజనంలో ఎటువంటి అవకతవకలు జరగకుండ జాగ్రత్త వహించాలని స్పష్టం చేశారు. అనంతరం రామడుగు, గోవిందుపల్లి గ్రామాలలో సాగునీటి బోరుబావుల గణనను తహసిల్దార్ శాంత పరిశీలించారు. పంటల సాగు అంచన కోసమే ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని మొత్తం 4,236 వ్యవసాయ బోర్ల ద్వార సాగునీరు అందుతున్నాయని ఏఎస్ఓ రాజీవు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వివరలను పక్కాగ సేకరించాలని రెవిన్యూ సిబ్బందిని తహసిల్దార్ ఆదేశించారు. అలాగే మండలంలో ఏడవ చిన్న నీటి వనరుల గణన ప్రకారం 4,236 బోరుబావులు, 42 చెరువులు, కుంటలు ఉన్నట్లు తహసిల్దార్ శాంత వెల్లడించారు. ఈ వనరులతో పంట పొలాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న బోర్లు, పనిచేయనివి, కొత్తగా ఏర్పాటు చేసిన బోర్లను పూర్తిస్థాయిలో గణనలోకి తీసుకున్నట్లు వివరించారు. సాగునీటి లభ్యతపై పక్క అంచన కోసమే ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ఏఎస్ఓ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సెంటర్ ను పరిశీలించిన పోలీస్ కమిషనర్

## నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందొబస్త్ ఏర్పాట్లు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: నిజామాబాదు జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు 2026 లో భాగంగా బుధవారం డివిజన్లోని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రంను పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రంను పరిశీలించి,నామినేషన్ ప్రక్రియను గురించి తెలుసుకొని,పోలీస్ సిబ్బంది కి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని,అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాదు ఎ.సి.పి బి.ప్రకాష్,4వ టౌన్ ఎస్.హెచ్.ఓ సతీష్ కుమార్,ఆర్.ఓ వెంకటేష్,ఏ.ఆర్.ఓ రమేష్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎఫ్ ఎల్ ఎన్ విద్యాబోధనతో మెరుగైన ఫలితాలు



పులిచెర్ల, జనవరి 28,(నేటి శుభోదయ) :ప్రభుత్వ పాఠశాల అమలు చేస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ విద్యా బోధనలతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలు పడుతున్నదని ఎంఈఓ లు సిద్ధరామయ్య పోకల తాతయ్య అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మోడల్ ప్రైమరీ స్కూల్లో అమలు చేస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ విద్యా బోధన పై తనిఖీ చేసి విద్యార్థుల నుంచి అభ్యసనా సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం శివలింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ పైప్లైన్ వ్యవస్థ పనులలో నాణ్యత పరిమాణాలు పాటించండి:తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్ర నగర్,జనవరి28(నేటి శుభోదయ): రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని విల్లేజ్ లో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ పైప్లైన్ వ్యవస్థ పనులను రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, అధికారులు,పార్టీ నాయకులు,బస్తీ వాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..త్వరితగతిన పనులను అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత ప్రమాణాలు లోపాలు లేకుండా సకాలంలో నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్,నోముల పవన్ యాదవ్, దేవులపల్లి దాసు,శ్రీకాంత్ రెడ్డి,మదర్,నోముల కరణ్ యాదవ్,శంకర్ రెడ్డి,కోవాకుల బాబు,రవీందర్ రెడ్డి,పిల్లి శివ,గజ్జల సురేష్ ముదిరాజ్,దుర్గం రాజేష్ గౌడ్, రిషికాంత్ రెడ్డి,నోముల సంతు,రాజు గౌడ్, అధికారులు లోక్నాథ్ జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, స్థానిక బస్తి యువకులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కాంగ్రెస్ "ఓబీసీ సెల్ చైర్మన్"గా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 28: తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎంపికయ్యారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. చైర్మన్ గా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అదేవిధంగా కన్వీనర్లుగా డాక్టర్ కేతురి వెంకటేష్, డాక్టర్ జూలూరు ధనలక్ష్మిలను ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..

# అంగరంగ వైభవంగా బిజెపి సీనియర్ నాయకులు పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు..



మియాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి.: మియాపూర్ బీజేపీ సీనియర్ నాయకులు నల్లూరి పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు మాతృశ్రీ నగర్ లో మిత్రులు , శ్రేయోభిలాషులు , బిజెపి పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత శాలువాలతో సత్కరించి ఆయనచే కేక్ కట్ చేయించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మొక్కలు బహుమతి గా అందించి పూల బోకేలు అందిస్తూ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గరికిపాటి మోహన్ రావు ,శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ,సారంగ పానీ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,మియాపూర్ డివిజన్ 108 అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ , జనసేన శేరిలింగంపల్లి అధ్యక్షుడు ప్రేంకుమార్ ,మాణిక్యం , నాగేశ్వర్ గౌడ్ , రాధాకృష్ణ , గణేష్ ముదిరాజ్, దుర్గా ప్రసాద్, విజేందర్, రాఘవేంద్రరావు , బీజేవైఎం మన్యం,కిలారి మనోహర్ , మహేష్ యాదవ్,మన్నేపల్లి సాంబశివరావు, పొలిటికల్ అనలిస్ట్ కన్నికంటి ప్రభాకర్ రావు, నరేశ్, యలమంచి ఉదయ్ కిరణ్, రాజేష్ గౌడ్, కామినేని శ్రీనివాసరావు, వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## రాజేంద్రనగర్ లో ప్రారంభమైన సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.




రాజేంద్ర నగర్,జనవరి28(నేటి శుభోదయ): ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలని ప్రజలకు అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్ పరిధిలో సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేలను సన్మానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...మేడారం జాతర తరహాలో రాజేంద్రనగర్ లో కూడా వనదేవతలను కొలుస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని ఇక్కడ స్థానిక గిరిజన సాంప్రదాయాల ప్రకారం పూజలు జరుగుతాయని అన్నారు.మేడారానికి వెళ్లలేని నగరవాసులు రాజేంద్రనగర్ ప్రాంతంలో జరిగే ఈ జాతరలో పాల్గొంటారని,ఇలాంటి జాతర తన ప్రాంతాల్లో జరగడం సంతోషకర విషయమని పేర్కొన్నారు.

## మెడల్ కొట్టే వరకు విశ్రమించకండి

### మీ కలలను సాకారం చేసుకోండి

### ఎంచుకున్న లక్ష్యాలు దరిచేరే వరకు వెనకాడవద్దు

### ప్రతి క్రీడాకారిణికి విద్య, క్రీడా రెండు ప్రధానమే

### ఆల్ ది బెస్ట్ ఫర్ ఆల్ : డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇందిరాగాంధీ ఐదవ జాతీయ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్ షిప్ ఆఫ్ 2026 లో మీ క్రీడా ప్రతిభను ప్రదర్శించి మెడల్ కొట్టే వరకు విశ్రమించవద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని



ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో మాట్లాడారు. మీ కలలను సాకారం చేసుకోవాలని, మీరు ఎంచుకున్న లక్ష్యాలు దరిచేరే వరకు వెనకాడవద్దని, ప్రతి క్రీడాకారిణికి విద్య, క్రీడా రెండు ప్రధానమేనని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ పేరిట మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్, ఏడబ్ల్యుటిసిఏ డైరెక్టర్ సందీప్ ఆర్యలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు..క్రీడాకారుల అభ్యున్నతి కోసం తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారిణి తమ తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తూ తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, మాజీ సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, సిటీ సెంట్రల్ లైబ్రరీ మాజీ చైర్మన్ మహమ్మద్ అశ్రీఫ్, నాయకులు ఫరీఫ్ ఖాద్రి, రాజస్థాన్ మార్బుల్స్ అధినేత భావర్జి, ఉమేష్ జి, సైద్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా నల్లూరి పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు..

### పాల్గొన్న యలమంచిఉదయ్ కిరణ్, టీం సభ్యులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ తమ మియాపూర్ బృందంతో కలిసి, మియాపూర్‌లో నిర్వహించిన మియాపూర్ డివిజన్ బిజెపి నాయకులు నల్లూరి పట్టాభిరామ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లూరి పట్టాభిరామ్ కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం కి ఆకుల లక్ష్మణ్,చాడ కిరణ్ రెడ్డి ,వాసు ,గోకినేపల్లి రమేష్, వంశీ, రత్నాచారి, వినోద్, నాగ సాయి, బొబ్బ సాయి తదితర యువ నాయకులు హాజరై కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. నల్లూరి పట్టాభిరామ్ గారికి మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు, ప్రజాసేవలో మరింత పురోగతి కలగాలనీ ఆకాంక్షించారు.

## హైదర్ నగర్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా వివిధ ప్రాంతాల్లో కరెంటు కోతలు: ఏ ఈ మాధురి..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : హైదర్ నగర్ 33 బై 11 వేసింది కేళి మరమ్మత్తుల కారణంగా గురువారం రోజు ఉదయం 10 గంటలకు కెపిహెచ్బి ఎస్ఎస్ తోపాటు జయభారత్ నగర్ నిజాంపేట్ రోడ్ నందమూరి నగర్ బృందావన్ కాలనీ హైదర్నగర్ గ్రామము వరకు విద్యుత్ కోత ఉంటుందని ఏ ఈ మాధురి ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు ప్రశాంత్ నగర్ 11 కెవి మరమ్మతుల కారణంగా 33 బై 11 మయూరి నగర్ ఎస్ఎస్ పరిధిలోని ప్రశాంత్ నగర్ మయూరి నగర్ పార్ట్ ఎస్బిఐ బ్యాంక్ రోడ్ వాటర్ ట్యాంక్ జి ఎల్ ఆర్ కాలనీ ఓల్డ్ ఏజ్ హోమ్ ఇంద్రమ్మ కాలనీ ఫేస్ వన్ వెంకట్రాయ నగర్ ప్రాంతాలలో విద్యుత్ కోత ఉంటుందని తెలిపారు.ఈ అసౌకర్యానికి వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని హైదర్ నగర్ ఏ ఈ మాధురి విజ్ఞప్తి చేశారు.

## క్లస్టర్ ఇన్చార్జిగా ముచ్చు వీర వెంకట సత్యనారాయణ నియమకం



నేటి శుభోదయం దేవీపట్నం జనవరి 28: రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముచ్చు వీర వెంకట సత్యనారాయణను, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవి, మరియు నియోజకవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతోదేవిపట్నం మండలం క్లస్టర్ ఇన్చార్జిగా నియమిస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి శముచిత స్థానాలు కల్పించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ విధి విధానాలు లోబడి పని చేయాలని ఆయన అన్నారు.

## ట్రాన్స్‌కో డి ఈ ఈ నరేంద్రకు ఘన సన్మానం



పులిచెర్ల, జనవరి 28,(నేటి శుభోదయ) :విద్యుత్ విధానం అమలులో మెరుగైన ఫలితాలు సాధించినందుకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ట్రాన్స్‌కో సదుం సబ్ డివిజన్కు ఉత్తమ అవార్డు లభించింది. ఉత్తమ అవార్డు అందుకున్న డి ఈ ఈ నరేంద్రను బుధవారం కల్లూరు విద్యుత్ సబ్ స్టేషన్. కార్యాలయంలో ఏఈ పురుషోత్తం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎస్ ఈ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ వెంకట ప్రకాష్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది నందకుమార్, కృష్ణయ్య, నాగేశ్వర నాయక్, హిమ శేఖర్, మిధున్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ శేఖర్ యాదవ్ తీరును ఖండించిన, మండల మైనార్టీ అధ్యక్షుడు ఆరిఫ్




నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలోని ఉన్నతి, చేతన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అర్హులైన వారికి స్వయం ఉపాధి కోసం కుట్టుమిషన్లు తోపుడు బండ్లు,పంపిణీ చేయడం జరిగింది.ఇది కేవలం ప్రైవేట్ ప్రోగ్రాం చేతన ఫౌండేషన్ నిర్మించినటువంటిది మీరు కూడా ఒక ఫౌండేషన్ నడుపుతున్నారు గవర్నమెంట్ ప్రోగ్రామ్ ప్రైవేట్ ప్రోగ్రాం ఏదో గమనించగలరు సర్పంచ్ గమనించాలనీ కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆరిఫ్ తెలిపారు.ఆరిఫ్ మాట్లాడుతూ..సర్పంచ్ మీరు కూడా మీ ఫౌండేషన్ ద్వారా అనేక ప్రోగ్రాంలు చేస్తున్నారు దానికి కూడా ఫోటో కాల్ ప్రాటించండినిరుపేదలకు స్వయం ఉపాధి కోసం కృషి చేస్తాం చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్,యుఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్లో చేతన ఫౌండేషన్ ఉయు ఎస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 40 కుట్టు మిషన్ల పంపిణీ, మరియు 12 తోపుడు బండ్లు,1 ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ చైర్మన్ రవి కుమార్ మరియు యుఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి నిరుపేదలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ల, తోపుడు బండ్లు, వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం చేయడం చాలా అభినందనీయం... ఇలాంటి కార్యక్రమాలు చేసిన వారికి నా అభినందనలు భవిష్యత్తులో కూడా వీరు కల్వకుర్తి నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, మంచి కార్యక్రమాలు చేసే వారికి ఎప్పుడు అండగా ఉంటామని చెప్పారు.చేతన ఫౌండేషన్ చైర్మన్ వేణిగాళ్ల రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ల్యాప్టాప్లు,అనాధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, నిరుపేదలకు కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు లాంటి కార్యక్రమాలు అ ఫౌండేషన్ ద్వారా చేస్తూ నిరుపేదలకు అండగా ఉంటున్నామని తెలియజేశారు, యూఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బలోపేతంగా లక్ష్యంగా, పాఠశాలల్లో,కళాశాలలకు పెయింటింగ్, స్పోర్ట్స్ మెటీరియల్, సైన్స్ లాబ్ మెటీరియల్, వాటర్ ఫిల్టర్స్ మొదలగునవి అందిస్తూ ముందుకు సాగుతున్నామని,మరియు నిరుపేదలకు అండగా ఉండాలి అనే ఉద్దేశంతో చేతన ఫౌండేషన్ వారితో కలిసి కుట్టు మిషన్లు,తోపుడు బండ్లు వికలాంగులకు ట్రై సైకిల్స్ మరియు వికలాంగుల కోసం మరి కొన్ని కార్యక్రమాలు త్వరలోనే మొదలు పెడతామని చెప్పడం జరిగింది.మండల్ మైనార్టీ అధ్యక్షుల ఎండి ఆరిఫ్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

### ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి

### వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వివిధ విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ను పర్యవేక్షించాలని, అనుమతిలేని సెలవులు, గైర్హాజరుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ వంద శాతం జరగాలన్నారు. 4 సార్లు పరీక్షలు జరిగివుండాలని తెలిపారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి కేసును పరిశీలించి, అవసరంలేని ఆపరేషన్లు నిరోధించాలన్నారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని దీనిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎల్ఎంపి రిజిస్టర్స్ రాయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వె నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళకి వైద్యాధికారికి లక్ష్యాలు ఇచ్చి, వాటిని ఆన్లైన్ చేసి, మానిటరింగ్ చేయాలన్నారు. టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎంత మంది ఓపి, ఎన్ని సాంపుల్ సేకరించింది, ఎన్ని రిపోర్టులు 24 గంటల్లో అందించింది, ఎన్ని తిరస్కరించింది వివరాల నివేదిక ప్రతినెలా సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. ఆర్బిఎస్ కె టీమ్ వంద శాతం పిల్లల్ని స్క్రీనింగ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లాలని, ప్రభుత్వ వసతి గృహాలు రెగ్యులర్ గా సందర్శించి, అవసరమైన పిల్లలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. సికిల్ సెల్ లక్ష్యం పూర్తి చేయాలని, గుర్తించిన వారికి తగు చికిత్స అందించాలని తెలిపారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మధిరలో క్రొత్త బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ల అవసరం గుర్తించిన వారికి ఆపరేషన్లు చేపట్టాలని అన్నారు. దత్తత నియమాల ప్రకారం పొందేలా చూడాలన్నారు. మూడవ అమ్మాయి పుట్టినచోట వారిని ట్రాక్ చేయాలన్నారు. వేసవికాలంలో హీట్ వేవ్ దృష్ట్యా ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో తగినంత అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. వేణు మనోహర్, పీవో లు డా. సుబ్బారావు, డా. బిందుశ్రీ, డా. ప్రవీణ, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలు దళారుల ప్రమేయం లేకుండా,రాజకీయ జోక్యానికి తావు లేకుండా అర్హులైన పేదలకు అందేలా చూడాలి



రాజేంద్రనగర్,జనవరి28(నేటిశుభోదయ): రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ను మర్యాదపూర్వకముగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజల సాధారణ సమస్యలను విన్నవించాను.ప్రభుత్వ పథకాలు దళారుల ప్రమేయం లేకుండా,రాజకీయ జోక్యానికి తావు లేకుండా అర్హులైన పేదలకు అందేలా చూడగలరు.ఇదివరకు దళిత బంధు పథకము అనర్హులే తన్నుకు పోయారని వినికిడి.స్వార్థపర రాజకీయాలే ఇందుకు కారణము అన్న అనుమానం కలుగుచున్నది.కావున విచారణ జరిపి వీలైతే తిరిగి స్వాధీనం చేసుకొని అరులైన వారికి అందించగలరు.ప్రభుత్వ ఇల్లు కేటాయింపులో కూడా అవకతవకలు జరిగినట్టు జనం మాట.కావున అర్హులైన వారికి అందేలా చూడగలరు.చాలీ చాలని వేతనాలతో రోడ్లు మురికి కాలువలు శుభ్రం చేస్తూ జీవనం సాగించే పారిశుద్ధ కార్మికుల మీద ఇతర సామాజిక వర్గానికి చెందిన వాళ్ళు నాయకులుగా చలమనేవుతూ ఏమైనా ప్రయోజనం పొందుచున్నట్లయితే అది సహించరానిది.ఈ విషయమై ఆరాతీసి అలాంటి వాళ్ల జ్యోక్యము లేకుండా కార్మికులకు ప్రభుత్వపరంగా రావాల్సిన బెనిఫిట్స్ జీ.ఓలు అమలు అయ్యేలా చూడగలరు.నాయకుల జోక్యం అవసరం లేనివిధంగా కార్మికులతో సమావేశాలు జరిపి వారిని చైతన్యం వంతం కలిగించితే బాగుంటుందేమో అనే అభిప్రాయపడుతున్న.పేదల బాగు కోసం ఎవరైనా స్వచ్ఛందంగా కృషి చేస్తే ఓర్వలేని అభివృద్ధి నిరోధక శక్తులు పనులు కాకుండా ఇబ్బందులు గురి చేసే అవకాశం లేకపోలేదు అలాంటిదేమీ జరగనివ్వరన్న ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నా.ప్రజాధనాన్ని ప్రజల అభివృద్ధి కోసమే వినియోగించేల చూడగలరు.పేదల ఉపాధికి,పేదరిమ నుండి విముక్తి కలిగే పనులకే తప్ప ఏవో భవనాలు వంటి వాటికి ఖర్చు కాకుండా చూడగలరు.జరగనున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో రాజకీయ పెట్టుబడి దారులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ఓటుకు డబ్బు(నోట్లు)మద్యము పంపిణీ వంటివి జరగకుండా ప్రత్యేక దృష్టి సారించి ఎవరైనా అలాంటివి పంచి ప్రలోభాలకు గురి చేసినట్లయితే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బహుజన ముక్తి పార్టీ తెలంగాణ గుఱ్ఱంపల్లీ శామల్ రాజ్.

## క్రీడలతోనే పరిపూర్ణ వికాసమని ఎంపీడీవో వెల్లడి




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)జనవరి28.: భీంగల్ మండలంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం బాబాపూర్ ప్రాథమిక పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడ పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయడనికి సీఎం కప్ పోటీలు గొప్ప వేదిక అని పేర్కొన్నారు. యువత క్రీడలను కెరియర్ గా మలుచుకుని ఉన్నత స్థాయికి ఎదగలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి దిశా నిర్దేశం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ముఖ్యనేతల సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలో గతంలో మూడు (3) మున్సిపాలిటీలు ఉన్నాయని ఇప్పుడు రెండు మున్సిపాలిటీలు పెరిగి మొత్తం ఐదు(5) మున్సిపాలిటీలు అయ్యాయని ఈ ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా విజయకేతనం ఎగురవేయాలని ఆ దిశగా ప్రజల వద్దకు మన ప్రజాపాలన అందిస్తున్న ఫలాలు ఓటర్లకు వివరించాలని ముఖ్య నాయకులను కోరారు. అదే విధంగా ముఖ్య నాయకులు ఈ ఐదు మున్సిపాలిటీలలో పార్టీ విజయం కొరకు పాటు పడుతూ అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యలు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీ అభ్యర్థుల విజయం కొరకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## భీఆర్ఎస్ పార్టీలో చేరికలు



మంథని, జనవరి-28 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ పరిధిలోని 9వ వార్డ్ కు చెందిన దాసరి మల్లేష్ పుష్ప, పల్లె బాపు , పుల్ల రాజబాబు, చిప్ప వేణు, దాసరి నరేందర్ లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం సాయంత్రం మంథని పట్టణంలోని రాజగృహ లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో భీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొత్త బాలయ్య, లక్కాకుల రాము, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపల్లె నాస్వంత ఊరే..!

పట్టణాలను తీసి పోనీ రీతీలో తీర్చిదిద్దుతా

మీ బిడ్డగా ఆశీర్వదించారు నిధులు తెస్తా.. సమస్యలు తీరుస్తా

ఓడిపోయిన వారిని చిన్నచూపు చూడొద్దు

అప్పారెడ్డిగూడ గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవంలో

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యకర్తలకు దిశా నిర్దేశం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 28: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండలం అప్పారెడ్డి కూడా గ్రామపంచాయతీ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ శిలాఫలకాలతోనే సరిపెట్టుకుందని గెలిచిన రెండేళ్ల కాలంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజల గడపకు చేర్చి ప్రజల విశ్వాసాన్ని కూడగట్టుకొని ప్రగతి వైపు అడుగులు వేస్తున్నామని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు అందరూ కలిసిమెలిసి ఉండండి, నిధులు తెచ్చే బాధ్యత నాది .. ప్రతి పల్లె నా సొంత ఊరే.. వచ్చే మూడేళ్ల కాలంలో నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని షాద్నగర్ ఎమ్మెల్యే, ఓబీసీ సెల్ చైర్మన్ ,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు,. బుధవారం నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు పంచాయతీలను పటించుకోకపోవడంతో ప్రగతికి నోచుకోలేదని ధ్వజమెత్తారు.

## షాద్ నగర్ లో మొదటిరోజు ఆరు నామినేషన్లు దాఖలు

పేర్లు వివరాలు గోప్యంగా ఉంచిన ఎన్నికల అధికారులు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 28: షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధవారం మొదటి రోజు 6 నామినేషన్లు దాఖలేనట్టు అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్ సునీత రెడ్డి మీడియాతో తెలిపారు. పట్టణంలోని ఐదవ వార్డు, ఏడవ వార్డు, ఎనిమిదవ వార్డు, 16వ వార్డు, 28 వార్డులకు మొత్తం 5 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు ఇందులో ఒకరు రెండు నామినేషన్ సెట్లను వేశారు.

**పేర్లు వివరాలు గోప్యం..**

షాద్ నగర్ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను ఫోటోలను ఎలక్షన్ అధికారులు గోప్యంగా ఉంచారు. పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేసిన వారి వివరాలను మీడియాకు వెల్లడించలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పేర్లు ఫోటోలు మీడియాకు ఇవ్వలేదని అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్ సునీత రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా సోషల్ మీడియాలో ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ తల్లి ఆలుగడ్డ పుష్పమ్మ తదితరులు నామినేషన్ వేసిన ఫోటోలు దర్శనమిచ్చాయి. మరి ఎన్నికల అధికారులు ఈ ఫోటోలను బయటికి ఎలా ఇచ్చారు నామినేషన్ పత్రాలు తీసుకుంటూ ఫోటోలు ఎలా పెట్టారో అధికారులకే తెలియాలి.

## సిద్దాపూర్ గ్రామపంచాయతీకి

## కంప్యూటర్ అందించిన వార్డ్ సభ్యులు స్రవంతి మహిపాల్

పాఠశాల విద్యార్థులకు క్యారం బోర్డులు మరియు కుక్కర్ అందచేత

పాల్గొన్న సర్పంచ్ బాసు నాయక్ మరియు సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 28 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామపంచాయతీ 9 వ వార్డు నెంబర్ స్రవంతి మహిపాల్ గ్రామపంచాయతీ కార్యాలయానికి కంప్యూటర్ అందించడం జరిగింది. అదేవిధంగా చింతగట్టు తండా లోని అంగన్వాడి కేంద్రానికి కుక్కర్ ను అందించడం జరిగింది . అంతేకాకుండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐదు క్యారంబోర్డును అందించడం జరిగింది. అనంతరం స్రవంతి మహిపాల్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ అవసరాల దృష్ట్యా గ్రామపంచాయతీ కార్యాలయానికి నూతన కంప్యూటర్ను అందించడం జరిగిందని మరియు విద్యార్థుల అవసరాల కోసం పప్పు కుక్కర్ తో పాటు హై స్కూల్ విద్యార్థులకు క్యారంబోర్డును అందించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఏ అవసరమైన సహాయం చేయడానికి ముందు ఉంటాను స్రవంతి మహిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## మణికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంతేనా.?



రాజేంద్రనగర్,జనవరి 28 నేటి శుభోదయ):పంచాయతీ సమితి కాలములో ప్రజా సంక్షేమ పథకాలు చేస్తూ పేరుగాంచిన మణికొండ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,ప్రస్తుత తరుణంలో మొత్తంగా దుమ్ము ధూళితో విరాజిల్లుతున్నను పేరుకు పెద్ద ఉరికి దిబ్బ మాదిరి పట్టించుకొని మునిసిపల్ అధికారులు,తత్ ఫలితముగా రాత్రి కాగానే ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకులు పరిశీలించడం జరిగిందన్నారు.ఘోర పరిస్థితికి కారణ బూతులైన,సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.కార్య క్రమంలో పాల్గొన్న పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ,వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్,ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు,ల్సోషియల్ మీడియా అధ్యక్షుడు షేక్ ఆరిఫ్ మొహమ్మద్, ల్కార్యదర్శి సుమనళిని,ఎస్.సి విభాగపు అధ్యక్షుడు యాలల కిరణ్,నాయకులు సముద్రాల రమేశ్,తిరుపతి,శేఖర్ తది తరులు పాల్గొన్నారు.



## కేశంపేట పీహెచ్ సీలో

## డిప్యూటీ డీఎం - హెచ్ఓ డా. విజయలక్ష్మి తనిఖీలు



కేశంపేట,నేటి శుభోదయ: షాద్నగర్ డిప్యూటీ డీఎం ౦ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి గారు కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్సీలోని డీ ఫ్రీజర్లో భద్రపరిచిన వ్యాక్సిన్లను పరిశీలించి, వాటి ఉష్ణోగ్రతలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని తనిఖీ చేశారు. అలాగే ఐఎల్ఆర్ మిషన్లోని ఐస్ ప్యాక్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనల ప్రకారం మెయింటెనెన్స్ జరుగుతోందా లేదా అన్నది పరిశీలించారు. తదుపరి ఫార్మసీలో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లను వెరిఫై చేశారు. ఊపి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్లను కూడా తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం కేశంపేట సబ్ సెంటర్లో ఇమ్యూనైజేషన్ నిర్వహిస్తున్న ఏఎన్ఎంతో మాట్లాడి, వ్యాక్సిన్ వేసిన వెంటనే ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని స్పష్టంగా సూచించారు. అలాగే కేశంపేట వైద్యాధికారి డాక్టర్ నికిత మేడంకు పెండింగ్లో ఉన్న డెలివరీస్, ఏఎన్సీలు మరియు ఎన్సీడీ కేసులను త్వరితగతిన ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నికిత, హెల్త్ ఎడ్యుకేటర్ జై శ్రీనివాసులు, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ పరిపాలనకు గుర్తింపు

## ఎంపీడీఓను సత్కరించిన కాకునూర్ ప్రజాప్రతినిధులు

ఎంపీడీఓ రవిచంద్ర రెడ్డికి ఘన సన్మానం



కేశంపేట, నేటి శుభోదయ : ఉత్తమ పరిపాలన అధికారిగా తన సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎంపీడీఓ రవిచంద్ర రెడ్డి గారిని కాకునూర్ గ్రామ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాకునూర్ గ్రామ సర్పంచ్ బుద్ద రాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గంద్ర జగదీశ్వర్ గౌడ్ గారు, వార్డ్ మెంబర్లు అరె రాఘవేందర్, సీమల శ్రీనివాసులు, దన్నె రామకృష్ణ పాల్గొని ఎంపీడీఓ కి శాలువా కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంలో ఎంపీడీఓ రవిచంద్ర రెడ్డి గారు విశేష కృషి చేస్తున్నారని వారు ప్రశంసించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం, ప్రజాసేవ రంగాల్లో ఆయన చూపుతున్న నిబద్ధత ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఇలాంటి అధికారులకు లభించే గౌరవం మరింత బాధ్యతతో ప్రజల కోసం పని చేయడానికి ప్రోత్సాహం ఇస్తుందని, భవిష్యత్తులోనూ ఆయన సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## కాకునూర్లో ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో బుధవారం ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు చేసి, కళ్లద్దాలు అవసరమైన వారికి సూచనలు ఇవ్వగా, సర్జరీ అవసరమైన వారిని ఎల్వి ప్రసాద్ హాస్పిటల్కు తీసుకెళ్లి చికిత్స అందించి తిరిగి గ్రామానికి పంపించడం హాస్పిటల్ బాధ్యతగా చేపట్టింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బందితో పాటు గ్రామ సర్పంచ్ బుద్ద రాజు, వార్డు సభ్యులు అరె రాఘవేందర్, వలికె శ్రీనివాస్, సీమల శ్రీనివాసులు, అజమ్ ,భాయ్, శ్రీశైలం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న గ్రామ ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిజామాబాద్ లో ఎక్స్ యు వి 7ఎక్సఓ గ్రాండ్ లాంచ్....

ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 28 నేటి శుభోదయ: డిచ్పల్లి మండలం బర్దిపూర్ గ్రామ శివారులో మహీంద్రా సంస్థ తాజా మోడల్ ఎక్స్ యు వి 7ఎక్సఓ కారును ఘనంగా ఆవిష్కరించారు. నిజామాబాద్ మహీంద్రా షోరూం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కారును లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.."ఇండియన్ కంపెనీగా ప్రపంచ మార్కెట్లో మహీంద్రా తనదైన ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంది. కాలానుగుణంగా నూతన సాంకేతికతను వినియోగదారులకు అందిస్తూ నిరంతరం ముందంజలో నిలుస్తోంది" అన్నారు. అందుబాటు ధరలో



భద్రత,వినియోగ ప్రయోజనం,ఫీచర్లు అన్నీ కలబోసిన వాహనాన్ని ప్రజలు ఎక్కువగా ఆశిస్తారని,ఎక్స్ యు వి 7ఎక్సఓ ఆ అంచనాలను అందుకునే మోడల్ అని అభిప్రాయపడ్డారు. తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్గా ఆనంద్ మహీంద్రా నియామకాన్ని ఈ సందర్భంగా ఆయన సంతోషంగా అభినందించారు. మహీంద్రా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,పిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మునిపల్లి చిన్న సాయిరెడ్డి,రూరల్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వాసు బాబు,సర్పంచ్ గంగారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్,నాయకులు పోలసాని శ్రీనివాస్,రామచంద్ర గౌడ్,భోజన్న,కాంగ్రెస్ కార్యకర్తలు,మహీంద్రా షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్కు ఘన గౌరవం



కేశంపేట, నేటి శుభోదయ: లింగంధన గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన గ్రామ సర్పంచ్, విద్యావంతుడు నాగిళ్ల వెంకటేష్కు భాగ్యనగర్, శ్రీనగర్ కాలనీల సంయుక్త ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా లింగంధన గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్పై యాదయ్య సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచ్ వెంకటేష్ చూపిస్తున్న నిబద్ధత ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకులకు ఇటువంటి సన్మానాలు మరింత ప్రేరణనిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. అలాగే, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సేవాభావాన్ని బలపరుస్తాయని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కత్తి చంద్రశేఖరప్ప, జమాల్పూర్ చందూలాల్, విష్ణువర్ధన్ రెడ్డి, భీమ్ రెడ్డి, నవీన్ రెడ్డి, బుయ్యంకర్ రాజు, వివేక్, కేశవులు, శశిధర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అస్సాగో కాలుష్య సమస్య పరిష్కారం కోసం

## సబ్ కలెక్టర్ వారికి కాంగ్రెస్ పార్టీ అల్టిమేటం



నేటి శుభోదయం-గోకవరం.: తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోడా వెంకట్ తో కలిసి జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ ఆధ్వర్యంలో గోకవరం మండలం గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో నిర్మాణం చేసిన అస్సాగో ఇథైల్ ఆల్కహాల్ పరిశ్రమ కాలుష్య సమస్యను జనవరి నెల ఆఖరి లోపు పరిష్కరించకపోతే స్థానిక ప్రజలతో కలిసి గాంధీయ మార్గంలో శాంతియుత ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ అల్టిమేటం వినతి పత్రాన్ని రాజమండ్రి సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో సమర్పించారు. అదేవిధంగా గోకవరం మండలంలో ఆ అపరిష్కృతంగా ఉన్న మరో నాలుగు సమస్యలైనటువంటి శ్రీ సత్య సాయి బాబా మంచినీటి సరఫరా పథకం నిర్వహణ, గోకవరం పట్టణంలో ఏజన్సీ ముఖద్వారం వద్ద శాశ్వత పరిష్కృతంగా ఉన్న ఇరుకు వంతెన అనే జెడ్ బ్రిడ్జి పునర్నిర్మాణం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అనే ప్రభుత్వ ఆసుపత్రి లో సంపూర్ణంగా వైద్యుల నియామకం, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో అదనపు మరుగుదొడ్ల నిర్మాణం, నీటి సదుపాయం కల్పించాలని వినతిపత్రం సమర్పించారన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు బోడ వెంకట్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా సమూహాలతో కలిసి ప్రజల కోసం పనిచేస్తూనేఉంటుందని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివ గణేష్ మాట్లాడుతూ ఈ జనవరి నెలాఖరులోపు అస్సాగో కాలుష్య సమస్యను పరిష్కరించడం (లేదా) పరిశ్రమను మూసి వేయించడం (లేదా) పరిశ్రమను స్థానచలనం చేయడం చేయకపోతే ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి స్థానిక బాధితులతో కలిసి గాంధీ మార్గంలో శాంతియుత నిరసన తెలియజేస్తూ సామూహిక ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని ప్రభుత్వాన్

## 7 వ వార్డ్ కౌన్సిలర్ గా నామినేషన్

ఇనుముల విజేత- సత్యనారాయణ




మంథని, జనవరి-28, నేటిశుభోదయ :: మంథని మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 7వ వార్డు కౌన్సిలర్ గా బుధవారం మంచి ముహూర్తం ఉన్న కారణంగా ఒక సెట్ నామినేషన్ ను మంథని మున్సిపల్ కార్యాలయంలో దాఖలు చేసిన 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఇనుముల విజేత -సత్యనారాయణ, 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిటి పాముల సదానందం లతో పాటు పెద్దపల్లి వెంకటేశం, నీలం వెంకట స్వామి, మండల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా సత్యనారాయణ స్వామి కళ్యాణం



నేడు సత్యనారాయణ స్వామి వ్రతాలు

10వేల మందికి అన్నసమారాధన

గుడివాడ, జనవరి 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) త్రిశక్తి త్రిమూర్త స్వరూప శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాత్రి ఆలయంలో స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక ఎన్. టి. ఆర్. కాలనీ గణేష్ నగర్ లోని ఆలయంలో శతాధిక ప్రతిష్టాచార్య శ్రీమాన్ చలమచర్ల మురళీకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి కళ్యాణం నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే ప్రథమ వార్షికోత్సవం తొలిరోజు అఖండ సుందరకాండ పారాయణం, రెండోరోజు బుధవారం తిరుకల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం 108 మంది దంపతులతో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వ్రతాల అనంతరం10వేల మందికి అన్నసమారాధన నిర్వహించనున్నట్టు చెప్పారు.





## మేడారం వెళ్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం

మంథని ఆర్యవైశ్య సంఘం



మంథని, జనవరి-28 నేటి శుభోదయ: మంథని పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మేడారం జాతరకు వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం ఉద్దేశించి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ఆర్యవైశ్య సంఘ సోదరులు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు. మేడారం వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బస్సులను అందుబాటులో ఉంచాలని డిపో మేనేజర్ కు తెలిపారు. బస్టాండ్ లో ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపు గురించి తెలుసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రావికంటి సతీష్, ఎల్లంకి వంశీ-రాధిక, వైశ్యులు, కుడుదుల వెంకన్న, నలమాస్ ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి సేవలకు ఆకర్షితులై

## బి ఆర్ఎస్లోకి కాంగ్రెస్ సీనియర్ల చేరిక....



శామీర్ పేట, జనవరి 28:**(నేటి శుభోదయ):** మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలే పార్టీకి పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గత పాలనలో అమలైన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై లాల్గాడి మలక్పేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీఆర్ఎస్లో చేరుతున్నారని పేర్కొన్నారు. బుధవారం లాల్గాడి మలక్పేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పిస్తా హౌస్లోని క్యాంపు కార్యాలయం లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే, అలియాబాద్ మున్సిపాలిటీ టీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆళ్ల నరసింహారెడ్డికి పార్టీ కండువా కప్పి టీఆర్ఎస్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, "టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాయి. అభివృద్ధి, సంక్షేమమే మా రాజకీయ దిశ. అదే నమ్మకంతో వివిధ పార్టీల నుంచి నాయకులు టీఆర్ఎస్ వైపు వస్తున్నారు" అని తెలిపారు. మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మేడ్చల్--మల్కాజిగిరి ప్రాంతాల్లో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని, చేరిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నేమురి నాగేశ్, వేముల హరిబాబు, ఆకుల వెంకటేష్, ఉప్పల నవీన్, ఆళ్ల నరేష్ రెడ్డి, ఉప్పల అశోక్, మచ్చ అశోక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండి రవి, జనరల్ సెక్రటరీ మురళి తదితరులు పాల్గొన్నారు. 28ఎస్ ఎమ్ పి టి 3 లాల్ గడి మలక్ పేట్ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆలనరసింహారెడ్డి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.

## రుచిగా... శుచిగా..!



పులిచెర్ల, జనవరి 28,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం ఎల్లంకివారిపల్లె జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హరి శంకర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఎంతో రుచికరంగా, శుచికరంగా ప్రభుత్వ మెన్యూ ప్రకారం ప్రతిరోజు అమలు చేస్తున్నారు. విద్యార్థులు కూడా ఎంతో తృప్తిగా భోజనం చేస్తున్నారు. మధ్యాహ్నం భోజనం



పథకం నిర్వాహకులు హెచ్ఎం హరి శంకర్ సూచనలు సమన్వయంతో ప్రభుత్వ ఆశయం నెరవేరుతున్నది. విద్యార్థులకు మంచి రుచికర, నాణ్యమైన భోజనాలు అందించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యాశాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన

### అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు,. సిసిటిఎన్ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.



## తంటికొండలో అశ్లీల నృత్యాలపై కేసు నమోదు

### ఇద్దరు ఆర్గనైజర్లు, 3 గురు డ్యాన్సర్ లు అరెస్టు-



నేటిశుభోదయ- గోకవరం.: మండలంలోని తంటికొండ గ్రామంలో 18-01-2026 తేదీ రాత్రి, తెల్లవారితే 19-1-2026 2.30 - 3.30 గంటల ప్రాంతంలో గ్రామంలోని కుంతీదేవి అమ్మవారి జాతర సందర్భంగా అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు, అశ్లీల నృత్యాలు చేసిన డ్యాన్సర్ ల పై కేసు నమోదుచేసి అదే గ్రామానికి చెందిన ఆర్గనైజర్లు: కండెల్లి అశోక్ కుమార్, సుంకర దుర్గా ప్రసాద్, డ్యాన్సర్ లు రాజమహేంద్రవరానికి చెందిన గుర్రం ఏసుబాబు (రోహిణి), కానూరు సుబ్రమణ్యం (నక్షత్ర) రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన పిల్లి మహేష్ (మహీ) అనువారిని 28-01-2026 తేదీన గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం 1వ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు కోరుకొండ సి.ఐ ఎస్.వి.వి.ఎస్.మూర్తి తెలిపారు.

## ఘనంగా ఎం.ఈ ఓ చిమ్మరాజు దొర కి సన్మానం



నేటిశుభోదయ-గోకవరం.: ఇటీవల రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కార అవార్డ్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ వై.మేఘా స్వరూప్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నా గోకవరం మండలం విద్యాశాఖ అధికారి ఎం చిమ్మరాజు దొర గోకవరం మండల యూటీఫ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గౌరమ్మ, జిల్లా కార్యదర్శి కే నాగభూషణం, గౌరవ అధ్యక్షులు ఎస్ కుమార్, అధ్యక్షులు పి వి ఎస్ ఆర్ త్రిమూర్తులు, ప్రధాన కార్యదర్శి పి వి ఎస్ ఎస్ డి ప్రసాద్, సహాధ్యక్షులు ఆర్ హరినాథ్, సీనియర్ ఉపాధ్యాయులు అబ్రహం పాల్, ప్రేమ్ కుమార్, ట్రెజరర్ పార్థ, కుటుంబ సంక్షేమ బాధ్యులు డి సత్యనారాయణ, పత్రిక బాధ్యులు విశ్వనాధ్, మండల ఆడిటర్ కే శ్రీనివాస్, గంగాధర్, బాలు దొర, వల్లభా , బి శ్రీనివాస్, నవీన్, అబ్బుల రెడ్డి, మోహన్ బాబు, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడల ఆధ్వర్యాన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ ని వీడి పార్టీలో చేరిన - భీమా దంపతులు



హైదరాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన భీమా శ్రీధర్,శ్రీవల్లి దంపతులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. కొత్తగూడెం మునిసిపాలిటీ 36వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ భీమా శ్రీవల్లి తన భర్త, కాంగ్రెస్ నాయకులు భీమా శ్రీధర్ తో కలిసి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ల ఆధ్వర్యాన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సమక్షంలో బుధవారం హైదరాబాద్ లో పార్టీలో చేరారు. తెలంగాణ భవన్ లో బుధవారం సాయంత్రం భీమా దంపతులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు అజయ్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి తదితరులు ఉన్నారు.



## స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త లాలాలజిపతిరాయ్ జన్మదిన వేడుక




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణంలోని త్రివేణి విద్యాసంస్థ లో ప్రముఖ రచయిత, సంఘసంస్కర్త , స్వాతంత్ర సమరయోధుడు అయిన లాలాజపతిరాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజేంద్రప్రసాద్ లాలా లజపతిరాయ్ చిత్రమాలికకి పూలమాల అలంకరించి,వారు చేసినటువంటి సేవలను వారి యొక్క కృషిని కొనియాడారు. వారు పంజాబ్ కేసరిగా ఎలా పేరు పొందారు, ఆర్య సమాజం ఎలా స్థాపించారో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏఐ సునామీ.. వచ్చేస్తోంది

**అంతర్జాతీయంగా 40 శాతం ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం**

**ఏఐని నియంత్రించకపోతే అసమానతలు పెరిగిపోతాయి**

**మధ్యతరగతిపై తీవ్రమైన ఒత్తిడి : ఐఎంఎఫ్ ఎండీ క్రిస్టలీనా జార్జీవా**

**2026 చివరికి మనుషుల కన్నా తెలివైన ఏఐలు వస్తాయి**

**ఫ్యూచర్ లో మన జనాభా కన్నా రోబోలే ఎక్కువుంటాయి :ఎలాన్ మస్క్**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ప్రస్తుతం ఏ రంగంలో చూసినా కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోయింది. దాదాపుగా అన్ని పనులను ఏఐ చేయగలు గుతోంది. దీంతో పలు సంస్థలు ఇప్పటికే భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. దావోస్ వేదికగా జరుగు తున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) లో కూడా ఏఐపై విస్తృతమైన చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ప్రపంచాన్ని కుదిపేసే 'ఏఐ సునామీ' వస్తోందని అంతర్జా తీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలీనా జార్జీవా హెచ్చరించారు. ముఖ్యంగా లేబర్ మార్కెట్లపై దీని ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుందని ఆమె హెచ్చరించారు. ఏఐ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని, దీని నియంత్ర ణకు ప్రభుత్వాలు చట్టాలు తెచ్చేలోపే ఏఐ మరో అడుగు ముందు కెళ్లిపోతోందని చెప్పుకొచ్చారు. ఈ సాంకేతికతను సేఫ్ గా మార్చడం, కలుపుకొని పోవడం ఎలాగో ఇప్పటికీ ప్రపంచానికి తెలియదన్నారు. ఈ నేపథ్యంలోనే భవిష్యత్తులో ఉద్యోగాలపై ఏఐ తీవ్రప్రభావం చూపుతుందన్నారు.

### పాజిటివ్ ప్రభావం కూడా

అడ్వాన్స్ డ్ ఆర్థిక వ్యవస్థల్లో 60 శాతంపైగా ఉద్యోగాలపై ఏఐ ప్రభావం ఉంటుందని ఐఎంఎఫ్ చేసిన పరిశోధనలో తేలింది. ఈ విషయాన్ని వెల్లడించిన జార్జీవా సదరు ఉద్యోగాలు ఏఐ వల్ల మరింత సులభం అవ్వొచ్చు. లేదా పూర్తిగా ఏఐ ఈ ఉద్యోగులను భర్తీ చేయొచ్చు అని వివరిం చారు. అంతర్జాతీయంగా చూసుకుంటే సుమారు 40 శాతం ఉద్యోగాలపై ఏఐ కచ్చితమైన ప్రభావం చూపుతుందని చెప్పు కొచ్చారు. ప్రస్తుతం కొన్ని రంగాల్లో ఉత్పాదకతను ఏఐ పెంచు తోందని,తద్వారా కొందరి జీతాలు కూడా పెరుగుతున్నాయని ఆమె తెలిపారు. అయితే ఏఐ ప్రభావాన్ని ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు సరిగా మేనేజ్ చెయ్యపోతే అసమానతలు పెరిగిపోతాయని హెచ్చరించారు.

### ఏఐతో మిడిల్ క్లాస్ పై ఒత్తిడి

అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి పది ఉద్యోగాల్లో ఒకదాన్ని ఏఐ మెరుగు పరుస్తోందని, అదే సమయంలో యువత ఎక్కువగా చేరే ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలపై ఏఐ ఆటోమేషన్ తీవ్రమైన నెగిటివ్ ప్రభావం చూపుతుందని ఆమె వివరిం చారు. దీంతో కొత్త వారికి ఉద్యోగాలు దొరకడం దుర్లభమయ్యే పరిస్థితి ఉందన్నారు. అంతేకాకుండా నేరుగా ఏఐ ప్రభావం లేని ఉద్యోగాలపై కూడా దీని వల్ల ఒత్తిడి పెరుగు తుందని తెలిపారు. ఏఐ రాకతో ఉత్పాదకతకు పెద్ద పీట పడుతుందని, దీంతో టెక్నాలజీని సరిగా ఉపయోగించుకోలేని వారి జీతాల్లో పెరుగుదల కనిపించదని చెప్పారు. ఈ ప్రభావం ముఖ్యంగా మధ్యతరగతిపై తీవ్రంగా పడుతుందన్నారు.

### మనుషుల కన్నా ఎక్కువ రోబోలు, మస్క్

డబ్ల్యూఈఎఫ్ వేదికపై టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ కూడా షాకింగ్ కామెంట్స్ చేశారు. బ్లాక్ రాక్ సీఈవో ల్యారీ ఫింక్ తో కలిసి ఏఐ గురించి మాట్లాడిన మస్క్ ఈ ఏడాది చివరి కల్లా మనుషుల కన్నా ఏఐ తెలివైనదిగా మారుతుందని జోస్యం చెప్పారు. మరో ఐదేళ్లలో మొత్తం మానవాళి కన్నా ఏఐ తెలివిగా ఉంటుందని ఊహించారు. 'పదేళ్లలో ఏం జరుగుతుందో నేను చెప్పలేను. అయితే ఏఐ ఎదుగుతున్న తీరు చూస్తుంటే 2026 చివరి కల్లా ప్రపంచంలోనే అత్యంత తెలివైన మనిషి కన్నా ఇంటెలిజెంట్ గా ఏఐ మారుతుంది. ఆ తర్వాత 2030 లేదా ఇంకో ఐదేళ్లకు మొత్తం మానవాళి కన్నా ఏఐ తెలివైనదిగా మారుతుంది' అని చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది చివరి నుంచి ప్రజలకు హ్యూమ నాయిడ్ రోబోలో అమ్ముతామని అనుకుంటున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మనుషుల కన్నా రోబోలే ఎక్కువ ఉంటారని మస్క్ జోస్యం చెప్పారు.

## కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

### కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరిన కొత్తగూడెం మాజీ కౌన్సిలర్ భీమా శ్రీధర్, శ్రీవల్లి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: హైదరాబాద్ తెలంగాణ భవన్ నందు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భీమా శ్రీధర్, శ్రీవల్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బిగ్ షాక్ తగిలింది. కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్,జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై కుట్రలు చేస్తే సహించేది లేదు

### బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజాసంఘాల రాష్ట్ర చైర్మన్ లింగాల రవికుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజాసంఘాల రాష్ట్ర చైర్మన్ దళిత బహుజన సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్ హెచ్చరించారు. సింగరేణి నైని కోల్ బ్లాక్ టెండర్లలో అక్రమాలు జరిగాయని భట్టి విక్రమార్క పై మీడియాలో అసత్య కథనాలు ప్రచారం చేయడం ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేయడం రాజకీయ దురుద్దేశంతో కూడినవని భట్టి విక్రమార్క ఎదుగుదలను చూసి ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని లింగాల రవికుమార్ ఆరోపించారు. నాడు బి ఆర్ఎస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలతో చేర్చుకుని దళితుడైన భట్టి విక్రమార్క కు ప్రతిపక్ష హోదా దక్కకుండా కుట్రలు చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క ప్రజాపాలనలో కీలక పాత్ర పోషిస్తూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని లింగాల రవికుమార్ అన్నారు. నాలుగు పర్యాయాలు శాసనసభ్యుడుగా, ఎమ్మెల్సీగా ప్రజల చేత ఎన్నికై అన్ని వర్గాల ప్రజాభిమానాన్ని చూరగొన్న బట్టి విక్రమార్క పై నిందలు వేస్తే ప్రజలు సహించబోరని లింగాల రవికుమార్ పేర్కొన్నారు. దేశ సంపదను అంబానీ ఆదాని లకు దోచిపెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ పెద్దలు బట్టి విక్రమార్కను విమర్శించడం విడ్డూరంగా ఉందని లింగాల రవికుమార్ పేర్కొన్నారు. భట్టి విక్రమార్క ఉన్నత విద్యావంతుడుగా గొప్ప విజనరీ కలిగిన నేతగా అత్యంత శక్తివంతమైన రాజకీయవేత్తగా లింగాల రవికుమార్ అభివర్ణించారు.



## అక్రమణకు గురైన అరణ్యపు హద్దులు గుర్తించేది ఎప్పుడు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి 28.: సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామం అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుండ కాపాడలని ఐదు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో =ఖీూ, ఐఖీూ లకు పలుమార్లు వినతులు సమర్పించిన గ్రామస్తులు అటవీ భూమిని గత పది, పదిహేను సంవత్సరల నుంచి కొందరు ఆక్రమించుకొని వ్యవసాయం చేసుకుంటున్నరు మరియు ప్రతి సంవత్సరం స్థానిక అటవీ శాఖ అధికారులతో కుమ్మకై కొందరు రైతులు చెట్లు నరుకుతు అటవీ భూమి అభివృద్ధి చేసుకుని పంట పండించుకుంటున్నరని తెలుసుకుని రెవిన్యూ, ఫారెస్ట్ జాయింట్ సర్వే నిర్వహించి హద్దును గుర్తించి జేసీబీతో కందకం తవ్వలిని పలుమార్లు న్యావనందీ గ్రామప్రజలు విడిసి ద్వార వినతి పత్రాలు సమర్పించిన అధికారులు తూతూ మంత్రంగా కబ్జాదారులుతో కుమ్మకై ఇన్ని సంవత్సరాలుగా ఫారెస్ట్ ను గుర్తించలేదని పెద్దమనుషులు గ్రామ నాయకులు వాపోయారు. ఈ సరైన అధికారులు చట్ట ప్రకారం సర్వే చేసి హద్దులు గుర్తించాలని ఎమ్మెల్యే గారి సహకారంతో ఈ రోజు జాయింట్ సర్వే నిర్వహించడం జరిగింది. అని ఎలాంటి ఒత్తిళ్ళకి, ప్రలోభాలకు లొంగకుండా అధికారులు న్యాయంగా హద్దులు గుర్తించి అటవీ భూమి ఆక్రమణ తొలగించాలని మండలానికి వచ్చిన నూతన రేంజ్ ఆదికారికి గ్రామ ప్రజలు న్యాయం చేయాలని కోరుతు ఆక్రమణకు గురైన అటవీ భూమిని వాటి హద్దులు గుర్తించి ట్రంచు వేయాలని గ్రామస్తులు తెలపడం జరిగింది.

## వైరా తొలిరోజు రెండు నామినేషన్లు




వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మొదటిరోజు మొత్తం రెండు నామినేషన్ దాఖలు అయినట్టు రిటర్నింగ్ అధికారి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున రెండో వార్డ్ నుంచి తిరుపతి శివకుమారి, 11వ వార్డు నుంచి దొంతు బోయిన వెంకటేశ్వర్లు తమ అనుచరులతో తరలివచ్చి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈనెల 30 వరకు నామినేషన్ స్వీకరిస్తారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న పాలెపు విజయ వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 21వ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ పూనుకొల్లు నీరజ తో కలిసి 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగంపాలెం సోమాలమ్మ తల్లి జాతరకు "కంబాల " 84,500 రూపాయలు విరాళం



నేటిశుభోదయ-గోకవరం: గోకవరం మండలం గంగంపాలెం గ్రామంలో సంక్రాంతి పండగ రోజు సోమాలమ్మ తల్లి వార్షికోత్సవ జాతర మహోత్సవాలు నిర్వహించారు. ఈ మహోత్సవాలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ రోజు జాతర మహోత్సవాల లైటింగ్, స్టేజ్, గరగరలాటకు తదితరు వాటికీ అయ్యో ఖర్చు మొత్తం తానే విరాళం అందజేస్తానని కంబాల శ్రీనివాసరావు ప్రకటించారు. దీనిలో భాగంగా ఆ రోజు ప్రకటించిన విధంగా జాతరకు అయిన 84,500 రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు సీఎండీ కార్యాలయం వద్ద బుధవారం రాత్రి అందజేశారు.

## నాలుగు నెలల తర్వాత ఎట్టకేలకు రెగ్యులర్ ఏసీపీ



వైరా, నేటి శుభోదయ ::: నాలుగు నెలల వ్యవధి తర్వాత ఎట్టకేలకు వైరాకు రెగ్యులర్ ఏసీబీ పోస్ట్ భర్తీ అయింది. వైరాలోని ఏసీపీ కార్యాలయంలో వైరా ఏసీపీగా సాదుల సారంగపాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గత ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు వైరా ఏసీపీగా బాధ్యతలు నిర్వహించిన రెహమాన్ ఉద్యోగ విరమణ పొందారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కల్లూరు ఏసీపీలు రఘు, వసుంధర యాదవ్ వైరా ఇన్చార్జి ఏసీపీ లుగా బాధ్యతలు నిర్వహించారు. రెండు రోజుల క్రితం ఇల్లందు డిఎస్పీగా నియమితులైన సారంగపాణిని అనూహ్యంగా వైరా ఏసీపీగా నియమిస్తూ సోమవారం డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ వైరా సబ్ డివిజన్ లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. ప్రధానంగా మున్సిపాలిటీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. వైరా, మధిర మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఏసీపీ సారంగపాణిని వైరా సీఐ వెంకట ప్రసాద్, ఎస్ఐ పుష్పాల రామారావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## దోమల నివారణకు ముమ్మరంగ ఫాగింగ్ కార్యక్రమం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి 28.: సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో దోమల నివారణకు పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం (స్ప్రేయింగ్ (ఫాగింగ్) కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ మానసశ్రీధర్ మాట్లాడుతూ గ్రామస్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజు దోమల నివారణ చర్యలు చేపడతమని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, సెక్రెటరీ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల విధుల నుంచి ఎస్జిటిలకు మినహాయింపు కొరకు వినతి పత్రం సమర్పణ



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)జనవరి28.: పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ విధుల నుండి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతూ ఎస్జిటి యూనియన్ నాయకులు ఎంఈఓ స్వామికి బుధవారం వినతిపత్రం అందజేశారు. మార్చిలో జరగబోయే పరీక్షలకు ఎస్జిటీలను పంపడం వల్ల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు నష్ట పోతున్నరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నవీన్, శేఖర్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ట్రోలర్స్ కి రష్మిక కౌంటర్.. ఇప్పుడైనా?



రష్మిక మందన్న.. కన్నడ ముద్దుగుమ్మ అయినప్పటికీ టాలీవుడ్ లో సత్తా చాటి నేడు పాన్ ఇండియా హీరోయిన్గా చలామణి అవుతోంది. అది తక్కువ సమయంలోనే నాలుగు వేల కోట్లకు పైగా కలెక్షన్స్ బాక్స్ ఆఫీస్ వద్ద రాబట్టి.. స్టార్ హీరోలను సైతం ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఏ ఒక్క హీరోకి సాధ్యం కానీ అతి కష్టమైన రికార్డులను బ్రేక్ చేసి అందరి చేత ప్రశంసలు అందుకుంది రష్మిక.. తన నటనతోనే కాదు అందంతో ఆకట్టుకుంటూ నేషనల్ క్రష్ గా పేరు సొంతం చేసుకుంది. ఇకపోతే ఒకవైపు సినిమాలు మరొకవైపు సోషల్ మీడియాలో బిజీబిజీగా గడిపేస్తున్న ఈమె.. తన ఫోటోలను మార్ఫింగ్ చేయడం పై ఎప్పటికప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మరొకసారి ఏఐ దుర్వినియోగంపై ఒక సుదీర్ఘ నోటు పంచుకుంది. ఎక్స్ వేదికగా రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ వైరల్ అవ్వడమే కాకుండా ఏఐని దుర్వినియోగం చేస్తూ తన ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వదిలిన వారికి గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. అధునాతన టెక్నాలజీ రోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ టెక్నాలజీ మనిషికి ఉపయోగపడాలి కాని దుర్వినియోగం కాకూడదు. అయితే కొంతమంది ఈ ఏఐ రంగంలో అద్భుతాలు సృష్టిస్తుంటే మరికొంతమంది దీనిని తప్పు దోవలో ఉపయోగిస్తూ అటు సెలబ్రిటీలకు ఇటు సామాన్యులకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై ఎంతోమంది సోషల్ మీడియా వేదికగా స్పందించడమే కాకుండా సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడం లేదా కోర్టును ఆశ్రయించడం లాంటివి చేశారు. అయితే ఇప్పుడు తాజాగా దీనిపై రష్మిక స్పందించింది. రష్మిక తన ఎక్స్ ఖాతా ద్వారా.."మహిళలను లక్ష్యంగా చేసుకొని ఏఐని ఉపయోగిస్తూ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తుండడం కొంతమంది వ్యక్తులలో నైతిక క్షీణతను సూచిస్తోంది. నిజానికి ఇంటర్నెట్ ప్రతిబింబం లాంటిది కాదని గుర్తుపెట్టుకోవాలి. ఏదైనా వక్రీకరించగలిగే కాన్వాస్ ఇది. గౌరవప్రదమైన మెరుగైన సమాజం కోసం మాత్రమే ఏఐ ను వినియోగిద్దాం. నిర్లక్ష్యాన్ని వదిలిపెట్టి బాధ్యతగా వ్యవహరిద్దాము. ఇక నిజాన్ని తయారు చేయగలిగినప్పుడే విచక్షణే మనకు గొప్ప రక్షణగా మారుతుంది" అంటూ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించే వారిని ఉద్దేశిస్తూ రష్మిక ఈ పోస్ట్ పెట్టింది. ముఖ్యంగా ఇటువంటి వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా ఏఐ ను తప్పుదోవ పట్టిస్తూ వ్యక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని.. మనుషుల్లాగా ప్రవర్తించని వారిని కఠినంగా శిక్షించాలి అంటూ డిమాండ్ చేసింది రష్మిక. ప్రస్తుతం రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే...



ప్రస్తుతం ఈమె ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి గంగా దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే స్పిరిట్ సినిమా షూటింగ్ కార్యక్రమాలు లాంచనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై సినిమాను ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా ప్రారంభం కావడంతో తృప్తి డిమ్రి కూడా సంతోషం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో తృప్తి డిమ్రి... వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉండే తృప్తి డిమ్రి మరోవైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్గా అభిమానులతో టచ్ లో ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన ఫోటోలను షేర్ చేయడం మాత్రమే కాకుండా తన రొటీన్ లైఫ్ ఫోటోలను వీడియోలను అభిమానులతో పంచుకోవడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా తన ఎనర్జీ బూస్టర్ అంటూ ఒక చిన్న వీడియోని షేర్ చేసింది. మనలో చాలా మందికి అలసటగా ఉన్నప్పుడు టీ తాగడం అలవాటుగా ఉంటుంది. టీ తాగితే చాలా వరకు రిఫ్రెషన్ అయినట్లుగా అనిపిస్తుంది. మనలో చాలా మంది టీ తాగడం ద్వారా తిరిగి ఎనర్జీ పొందినట్లు ఫీల్ పొందుతారు. హీరోయిన్ తృప్తి కూడా తన ఎనర్జీ బూస్టర్ చాయ్ బిస్కెట్ అంటూ ఈ వీడియో ద్వారా చెప్పకనే చెప్పింది. చాయ్ బిస్కెట్ ఎంతో ఇష్టంగా తింటాను అంటూ తృప్తి తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్స్టాగ్రామ్ ద్వారా వీడియోను షేర్ చేసి అభిమానులతో పంచుకుంది. షూటింగ్ గ్యాప్ లో తృప్తి ఇలా చాయ్ బిస్కెట్ తింటూ తిరిగి ఎనర్జీని సొంతం చేసుకుని షూటింగ్లో పాల్గొంటున్నట్లుగా ఈ వీడియోని చూస్తే అర్థమవుతుంది. చాలామంది స్టార్స్ కి కూడా కాఫీ లేదా టీ ఎనర్జీ బూస్టర్ గా పనిచేస్తుందని అంటారు. బాలీవుడ్ వరుస సినిమాల్లో తృప్తి...



2017లో హిందీ చిత్రం పోస్టర్ బాయ్స్ తో బాలీవుడ్ లో అడుగుపెట్టిన తృప్తి ఆశించిన స్థాయిలో గుర్తింపుని సొంతం చేసుకోలేక పోయింది. ఆ వెంటనే లైలా మజ్ను సినిమాతో 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది. ఆ సినిమా కూడా పెద్దగా గుర్తింపుని తెచ్చి పెట్టలేదు. ఒకవైపు సినిమాల్లో నటిస్తూ మరోవైపు వెబ్ సిరీస్లో నటించడం ద్వారా ఇండస్ట్రీలో కొనసాగాలని ఈమె భావించింది. ఆ సమయంలో వచ్చిన యానిమల్ సినిమా అవకాశం ఈమె కెరియర్ మలుపు తిప్పింది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ కి జోడిగా నటించడంతో ఒకసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది. పైగా సినిమాలో ఎక్కువగా రొమాంటిక్ సీన్స్ ఉన్న కారణంగా యూత్ దృష్టిని ఆకర్షించడంలో ఈ అమ్మడు సక్సెస్ అయింది. అందువల్లే బాలీవుడ్ నుంచి ఈమెకి వరసగా ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీ నుంచి కూడా ఈమెకి సినిమా అవకాశాలు వస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. స్పిరిట్ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈమె మరిన్ని సినిమాలు చేస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. స్పిరిట్ సినిమా కోసం ఈమె భారీ పారితోషికం అందుకుంటున్నట్లు సమాచారం అందుతుంది. పాన్ ఇండియా సూపర్ స్టార్ గా దూసుకుపోతున్న ప్రభాస్ చేస్తున్న మూవీ కావడంతో స్పిరిట్ పై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా దర్శకుడు సందీప్ వంగా ఈ సినిమాను తన గత చిత్రాలకు ఏమాత్రం తగ్గకుండా తీస్తాడని నమ్మకంను ప్రేక్షకులు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి భారీ స్కేల్ ఉన్న సినిమాలో తృప్తి నటించడం ద్వారా కెరియర్లో చాలా పెద్ద మూవీగా స్పిరిట్ నిలుస్తుంది అనే విశ్వాసం ఆమె అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఏకంగా 60 లక్షలకు పైగా ఫాలోవర్స్ ని సొంతం చేసుకుంది. వారంతా ఇప్పుడు తృప్తి ని స్పిరిట్ సినిమాలో ఎలా చూస్తామా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ ప్రారంభం అయింది కనుక ఏ క్షణంలోనైనా స్పిరిట్ సినిమాలోని తృప్తి లుక్ రివీల్ అయ్యే అవకాశం ఉంది. దీపికా పదుకొనే వంటి స్టార్ హీరోయిన్ నటించాల్సిన పాత్రలో ఈమె నటిస్తున్న కారణంగా సహజంగానే కాస్త ఒత్తిడి అనేది ఉంటుంది. కాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తన ప్రతిభతో తృప్తిని పూర్తిగా పాత్రలో లీనం అయ్యే విధంగా నటింప చేస్తాడని విశ్లేషకులు అభి.ప్రాయం వ్యక్తం చేస్తు న్నారు.

బాలీవుడ్ లోనే కాకుండా ప్రస్తుతం అన్ని సినిమా ఇండస్ట్రీలో కూడా తృప్తి డిమ్రి గురించి ప్రముఖంగా వినిపిస్తోంది. రణబీర్ కపూర్ హీరోగా నటించిన యానిమల్ సినిమాలు ఈమె పోషించిన పాత్ర చిన్నదే అయినప్పటికీ చాలా పెద్ద ఇంపాక్ట్ క్రియేట్ చేసింది అనే విషయం అందరికీ తెలిసిందే. యానిమల్ సినిమా తర్వాత తృప్తి డిమ్రి ఏకంగా 10 సినిమాలను చేసింది. అందులో ఎక్కువ శాతం గ్లామర్ రోల్స్ ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆమె క్రేజీ ఎప్పటికప్పుడు పెరుగుతూ వచ్చింది.



## రెడ్ కలర్ చీరలో మెస్మరైజ్ చేస్తున్న సమంత!

అగ్ర కథానాయిక సమంత గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన నటనతో, అందంతో ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి, భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా సినిమాల ద్వారా ఎంత క్రేజ్ అయితే అందుకుందో.. వ్యక్తిగతంగా అన్నే విమర్శలు కూడా ఎదుర్కొంది ఈ ముద్దుగుమ్మ. మొదట్లో ప్రముఖ హీరో సిద్ధార్థ్ తో ప్రేమాయణం నడిపిన ఈమె.. ఆ ప్రేమ కొంతకాలం కూడా నిలవలేకపోయింది. ఆ తర్వాత తన తొలి తెలుగు చిత్రం ఏ మాయ చేసావే సినిమాలో హీరోగా నటించిన అక్కినేని వారసుడు నాగచైతన్యతో ప్రేమలో పడింది. దాదాపు ఏడేళ్ల పాటు ప్రేమించుకున్న ఈ జంట పెద్దలను ఒప్పించి మరీ క్రిస్టియన్ , హిందూ సాంప్రదాయ పద్ధతుల్లో వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత మజిలీ అంటూ పలు చిత్రాలలో నటించిన ఈ జంట కలిసి పలు కమర్షియల్ యాడ్స్ లో కూడా నటించారు. ఇక వైవాహిక జీవితంలో అన్యోన్యంగా ఉన్న ఈ జంట అనూహ్యంగా విడాకులు ప్రకటించింది. ముఖ్యంగా నాలుగు ఏళ్లకు విడాకులు ప్రకటించడంతో అభిమానులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద సెలబ్రిటీలు కూడా వీళ్లను కలిపే ప్రయత్నం చేసినా కుదరలేదు. తర్వాత మయోసైటీస్ వ్యాధి బారిన పడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈమె.. ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో ప్రేమలో పడి, ఎట్టకేలకు డిసెంబర్ 1న కోయంబత్తూర్ లోని ఈషా యోగ సెంటర్ సమీపంలో ఉన్న లింగ భైరవి సన్నిధిలో భూత శుద్ధి పద్ధతిలో రెండవ వివాహం చేసుకుంది. ఈ వివాహాన్ని సమంత అధికారికంగా ప్రకటిస్తూ తన ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా కొన్ని ఫోటోలను కూడా పంచుకుంది. ఇకపోతే ఈరోజు ఆమె స్నేహితురాలు సమంత పెళ్లి వేడుకలకు సంబంధించి..ఎవరూ చూడని కొన్ని ఫోటోలను పంచుకున్నారు. ముఖ్యంగా అందులో సమంత ఎరుపు రంగు చీర కట్టుకొని చాలా క్యాజువల్ లుక్ లో అందంగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. రెడ్ కలర్ చీర కట్టుకున్న ఈమె దీనికి కాంబినేషన్లో రెడ్ కలర్ బ్లౌజ్ తో తన మేకవర్న్ ఫుల్ ఫిల్ చేసింది. ముఖ్యంగా జుట్టును బన్ రూపంలో ముడిపెట్టి.. చుట్టూ పూలు పెట్టి చాలా సాంప్రదాయంగా కనిపించింది. ఎరుపు రంగు చీరలో అందరి హృదయాలను దోచుకుంది సమంతా అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలు చూసి కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం సమంత కు సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. సమంత విషయానికి వస్తే.. ఒకవైపు హీరోయిన్గా చేస్తూనే మరొకవైపు నిర్మాతగా కూడా తన కెరీర్ ను మొదలుపెట్టింది. ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించిన ఈమె శుభం అనే సినిమాను నిర్మించి, మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో మాయ అనే ఒక చిన్న క్యారెక్టర్ లో నటించి ఆకట్టుకుంది. ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో మా ఇంటి బంగారం అనే సినిమా చేస్తోంది. యాక్షన్ పర్ఫామెన్స్ బేస్డ్ గా వస్తున్న ఈ సినిమాపై ఇప్పుడు సమంత అంచనాలు పెట్టుకున్న విషయం తెలిసిందే. అలాగే బాలీవుడ్లో తన భర్త ప్రముఖ డైరెక్టర్ రాజ్ నిడిమోరు దర్శకత్వంలో వస్తున్న రక్త బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ లో కూడా నటిస్తోంది.



# పూజాహెగ్డే నెక్స్ట్ ప్లాన్స్ ఏంటి..?



బుట్ట బొమ్మ పూజా హెగ్డే సౌత్ కెరీర్ అంతంత మాత్రంగానే ఉంది. తమిళ్ లో కాస్త పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అమ్మడికి ఛాన్స్ లు లేక కాస్త ఇబ్బంది పడుతుంది. ప్రభాస్ తో రాధే శ్యాం చేసిన ఈ అమ్మడు నెక్స్ట్ మహేష్ గుంటూరు కారం లో ఛాన్స్ వచ్చినట్టే వచ్చి చేజార్చుకుంది. ఆ తర్వాత పూజా హెగ్డేకి తెలుగులో ఒక్క మూవీ కూడా పడలేదు. నాగ చైతన్య, నాని సినిమాల్లో ఛాన్స్ అంటూ వార్తలు రావడమే కానీ అందులో ఏ ఒక్కటి నిజం కాలేదు.

### తెలుగులో ఛాన్స్ లు లేకుండా..

ఐతే తమిళ్ లో ఆల్రెడీ జన నాయగన్ లో నటిస్తున్న పూజా హెగ్డే నెక్స్ట్ కాంచనా 4లో కూడా ఉందని తెలుస్తుంది. ఇదే కాకుండా మరో సినిమా డిస్కషన్ లో ఉందట. హిందీలో కూడా ఒక ప్రాజెక్ట్ చేస్తుంది పూజా బేబ్. ఎటొచ్చి అమ్మడికి తెలుగులోనే సరైన ఛాన్స్ లు లేకుండా అవుతున్నాయి.

పూజా హెగ్డే దుల్కర్ సల్మాన్ కాంబినేషన్ లో ఒక సినిమా వస్తుంది. ఆ సినిమాతో అమ్మడి కొద్దిపాటి గ్యాప్ తర్వాత తెలుగు ఎంట్రీ ఇస్తుంది. బుట్ట బొమ్మని తెలుగు మేకర్స్ ఎందుకు పట్టించుకోవట్లేదు అన్నది తెలియదు కానీ ఆమె ఉంటే సినిమాలో గ్లామర్ షోకి డౌట్ పడాల్సిన అవసరం లేదు. ఇక పూజా బేబీ ఫ్యాన్స్ కి కావాల్సినంత హాట్ స్టఫ్ ఇస్తుంది. కెరీర్ లో ఇప్పటివరకు గ్లామర్ పరంగా తన మార్క్ చూపిస్తూ వచ్చిన పూజా హెగ్డే ఇక మీదట గ్లామర్ ఒక్కటే కాదు తన యాక్టింగ్ టాలెంట్ కూడా చూపించాలని ఫిక్స్ అయ్యింది. అందుకే అమ్మడు ఈమధ్య సినిమాలను కూడా ఆచి తూచి సెలెక్ట్ చేస్తుంది.

### దుల్కర్ సల్మాన్ తో పూజా హెగ్డే..

దుల్కర్ సల్మాన్ తో సినిమా అంటే మినిమం గ్యారెంటీ ఉన్నట్టే లెక్క. తెలుగు, తమిళ్ భాషల్లో ఈ సినిమా రిలీజ్ ఛాన్స్ ఉందని తెలుస్తుంది. సో అటు కోలీవుడ్ లో పూజా మేనియా కొనసాగించేందుకు కూడా ఈ సినిమా సపోర్ట్ చేస్తుంది. ఇదే కాదు టాలీవుడ్ స్టార్ సినిమాల్లో కూడా పూజా నటించాలని చూస్తుంది. ముఖ్యంగా హిందీ ఆడియన్స్ కి తను పరిచయమే కాబట్టి తెలుగు పాన్ ఇండియా సినిమాలు ఆఫర్ వస్తే చేయాలని ఆసక్తిగా ఉంది పూజా హెగ్డే. మరి ఆ ఛాన్స్ ఎవరిస్తారన్నది చూడాలి. పూజా హెగ్డే హిందీలో ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆమెకు అక్కడ సరైన లక్ కలిసి రావట్లేదు. అందుకే అమ్మడు సౌత్ సినిమాల మీదే తన ఫోకస్ పెడుతుంది. తెలుగులో ఒక్క స్టార్ మూవీ ఛాన్స్ వస్తే మళ్లీ తిరిగి కెరీర్ లో పట్టు సాధించాలని చూస్తుంది అమ్మడు.

# అందాలతో ఆకట్టుకుంటున్న చికిరి.. రాత్రి వేళల్లో!





: ఈమధ్య కాలంలో హీరోయిన్లు గ్లామర్ తో అభిమానులను కట్టిపడేయడమే కాకుండా తమ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా పలు విషయాలను అభిమా నులతో పంచుకుంటూ ఆకట్టు కుం టున్నారు. అంతేకాదు అప్పుడప్పుడు తమ పాత్రలను ఇలా సోషల్ మీడియా ద్వారానే రివీల్ చేస్తూ ఫాలోవర్స్ ను పెంచు కుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా అందాల తార అతిలోకసుందరి కూతురు నయా అతిలోక సుందరి జాన్వీ కపూర్ సోషల్ మీడియాను ఏ రేంజ్ లో ఉపయోగి స్తోందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా గ్లామర్ తో ఫాలోవర్స్ ను పెంచుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషనల్ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకోవడానికి సోషల్ మీడియాను అధికంగా ఉపయోగిస్తోంది. మొన్నటి వరకు పరమ్ సుందరి, సన్నీ సంస్కారీకి తులసి కుమారి వంటి చిత్రాలను సోషల్ మీడియా ద్వారా జోరుగా ప్రమోట్ చేసిన ఈమె.. అప్పుడే పెద్ది సినిమాని కూడా ప్రమోట్ చేయడం మొదలుపెట్టింది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. విషయంలోకి వెళ్తే.. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తున్న చిత్రం పెద్ది. వచ్చే ఏడాది రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇకపోతే భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి మేకర్స్ ఇప్పటి నుంచే అప్డేట్స్ వదులుతున్న విషయం తెలిసిందే . అందులో భాగంగానే జాన్వీ కపూర్ పై రాసిన "చికిరి చికిరి" అనే పాటను విడుదల చేశారు.. నిజానికి లిరికల్ సాంగ్ విడుదల చేస్తారన్నారు కానీ ఏకంగా వీడియో సాంగ్ ని రిలీజ్ చేసేసరికి అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. ఇందులో తన అందాలతో ఆకట్టుకుంది జాన్వీ కపూర్..ఇదిలా ఉండగా ఇప్పుడు తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ.." మీ చికిరి" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోల విషయానికి వస్తే.. గోల్డెన్ గ్లిట్టర్ కలిగిన వన్ స్లీవ్ లెస్ హ్యాండ్ కలిగిన లెహంగా ధరించిన ఈమె రాత్రి వేళల్లో ఈ గ్లిట్టర్ వెలుగుల్లో తన అందాన్ని మరింత రెట్టింపు చేసుకుంది. అంతేకాదు మరికొన్ని ఫోటోలలో రెడ్ అండ్ క్రీం కలర్ కాంబినేషన్ లో ఉన్న హెవీ ఎంబ్రాయిడరీ శారీ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా బ్లౌజ్ ను ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్న జాన్వీ.. అందమైన ఆభరణాలు ధరించి మరీ తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. ప్రస్తుతం జాన్వీ కపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. ఏది ఏమైనా తన అందంతో ఆకట్టుకుంటున్న జాన్వీ కపూర్ పెద్ది సినిమాతో సక్సెస్ అందుకోవాలని అభిమానులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

# 'స్వయంభు' వచ్చే వరకూ నభా కవితలేనా?



సాయంత్రం వెలుగులో నన్ను వెతుక్కుందాం.. నా ముఖంలో చిరునవ్వుతో, నా హృదయంలో వెచ్చదనంతో.. కూర్చుని ఆకాశ సౌందర్యం గురించి మాట్లాడుకుందాం.. గాలితో ఊపిరి పీల్చుకుందాం.., మేఘాల నీడలో విశ్రాంతి తీసుకుందాం.. సూర్యాస్తమయంలో మారుతున్న రంగుల్లో నవ్వుకుందాం.. ఎప్పటికీ నన్ను వెతుక్కుందాం.. ఎవరిలో ఇంత సొగసైన కవిత్వం పొంగి పొర్లుతోంది? ఏమో! అది నభా నటేష్ కావొచ్చు. ఈ కన్నడ బ్యూటీ టాలీవుడ్ లో అడుగుపెట్టినప్పటి నుంచి కెరీర్ పరంగా వరుసగా అవకాశాలు అందుకుంటూనే ఉంది. కానీ ఊహించని విధంగా కెరీర్ దూసుకెళుతున్న సమయంలోనే ఒకే ఒక్క యాక్సిడెంట్ తన కలల్ని కల్లలు చేసేస్తుందని భయపడినట్టు చెప్పుకొచ్చింది నభా. అప్పట్లో తన కెరీర్ గురించి చాలా ఆందోళన చెందింది. అయితే చూస్తుండగానే అంతా మారిపోయింది. తాను అనుకున్న విధంగా కంబ్యాక్ అయింది. ఇప్పుడు దర్శకనిర్మాతలను ఆకర్షించడంలో రేసులో ముందుంది. ఈరోజు ఉన్నది రేపు ఉండదు.. రేపు ఉన్నది ఆ తర్వాత ఉండదు.. ప్రతి రోజూ మారిపోతూనే ఉంటుంది. లైఫ్ అంటే ఇదే కదా.. అయితే కొంచెం ఓపిక సహనం అవసరం. కాలంతో పాటే మార్పు ఉంటుందని గ్రహించి సహనంతో ఎదురు చూడాలి. ఇప్పుడు తాను వేచి చూసిన సమయం రానే వచ్చింది. తిరిగి ఎప్పటిలానే నభా నటేష్ తన సొగసైన రూపాన్ని తిరిగి పొందింది. బోయ్స్ ని కవ్వించే అందం చందం తనలో మెండుగా ఉన్నాయని చెప్పకనే చెబుతోంది నభా ఇన్స్టాలోని ప్రతి పోస్ట్. ఎంతో అందంగా డిజైనర్ లుక్కుల్లోకి ఒదిగిపోయి ఫోటోషూట్లలో మిలమిల మెరిసిపోతోంది నభ. తాజాగా నభా నటేష్ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. చాలా సింపుల్ గా.. చాలా నేచురల్ గా సహజసిద్ధంగా ప్రకృతి అందాల నడుమ ఒదిగిపోయి కనిపించింది నభా. వైట్ ఫ్రాక్ లో గుబులు రేపేంత అందంగా కనిపిస్తోంది. మునుపటితో పోలిస్తే జిమ్ లో బాగా శ్రమిస్తోంది. దీని ఫలితం నభా ఎంతో స్లిమ్ గా టీనేజర్ ని తలపిస్తోంది. ఈ మేకోవర్ నిజంగా స్టన్నింగ్. హూ ఆర్ యు క్వీన్ నభా.. ఐ మిస్ యు! అంటూ ఒక అభిమాని లవ్ ఈమోజీలను షేర్ చేసాడు. చాలా మంది అభిమానులు నభా నటేష్ అందచందాలకు మైమరిచి పోతున్నామని చెబుతున్నారు. లవ్ కిస్ ఫైర్ ఈమోజీలతో ఫ్యాన్స్ విరుచుకుపడుతున్నారు. తాజా ఫోటోషూట్ వెబ్లో మోంతా తుఫాన్ లా దూసుకెళుతోంది.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. నిఖిల్ సరసన - స్వయంభు - అనే హిస్టారికల్ వారియర్ డ్రామా చిత్రంలో నటిస్తోంది. భరత్ కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాపై నభా చాలా హోప్స్ పెట్టుకుంది. కొంత గ్యాప్ తర్వాత తనకు బిగ్ బ్రేక్ ఇస్తుందని నభా ఆశిస్తోంది. నభాతో పాటు, సంయుక్త మీనన్ మరో కథానాయికగా నటిస్తోంది.

## అమెరికాలో మంచు తుఫాను వల్ల 38 మంది మృతి



వాషింగ్టన్ : అమెరికాలో మంచు తుఫాను విరుచుకుపడింది. మధ్య, తూర్పు అమెరికాలోని చాలా ప్రాంతాల్లో మంచు గడ్డకట్టింది. ఈ మంచు తుఫాను వల్ల మంగళవారం నాటికి 14 రాష్ట్రాల్లో 38 మంది మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక మీడియా వెల్లడించింది. ఈ మంచు తుఫాను జనవరి 23వ తేదీ నుంచే ప్రారంభమైంది. విపరీతమైన మంచు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జనవరి 26వ తేదీన విద్యుత్ అంతరాయమేర్పడింది. పలు విమానాలు రద్దయ్యాయి. రోడ్లపై వాహనాల రాకపోకల్ని నిలిపివేయడం జరిగింది. ఇక జనవరి 27 మంగళవారం నాటికి దేశవ్యాప్తంగా 550,000 కంటే ఎక్కువ ఇళ్లకు, వ్యాపారాలకు విద్యుత్ సరఫరా లేదు. అయితే రెస్క్యూ ఆపరేషన్స్ ద్వారా నివాసితుల్ని, ప్రత్యేకంగా ఇళ్లులేని ప్రజలను సురక్షితంగా ఉండేలా నగర అధికారులు చర్యలు చేపట్టారు. నగరవాసుల్ని సురక్షితంగా ఉంచి, వారికి తగిన వనరుల్ని సమకూర్చారు. కాగా, న్యూయార్క్ నగరంలో మంచు తుఫాను వల్ల పదిమంది మృతి చెందారు. న్యూయార్క్‌లో గత ఎనిమిదేళ్లలో ఎన్నడూ లేనంత ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంగళవారం ఆ నగరంలో 8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ విషయంపై నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ మీడియాతో మాట్లాడుతూ.. మంచు తుఫాను వల్ల న్యూయార్క్‌లో పదిమంది మృతి చెందారు. అయితే వారు నిరాశ్రయులా కాదా అనేది స్పష్టంగా తెలియలేదు అని అన్నారు.

## సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



న్యూఢిల్లీ : దేశంలో సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్రపది ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. దేశంలో సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుమారు 95కోట్ల మంది దేశ పౌరులకు సామాజిక భద్రత ప్రయోజనాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయని అన్నారు. "భారతదేశం శ్రీగురు తేజ్ భాదూర్ జీ 350వ అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంది. బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా దేశం యావత్తు ఆయనకు నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా గిరిజనులకు ఆయన చేసిన సేవను గుర్తు చేసుకుంది. సర్దార్ పటేల్ 150 జయంతి, భారతరత్న భూపేన్ హజారికా జయంతి వేడుకలతో ఐక్యతా భావంతో నింపాయని చెప్పడానికి దేశం మొత్తం సాక్షిగా నిలిచింది" అని అన్నారు. ప్రస్తుతం దేశంలో 150 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని అన్నారు. 2026 సంవత్సరం వికసిత్ భారత్ వైపు దేశ ప్రయాణానికి ప్రధాన పునాది అని అన్నారు. గత 10-11 సంవత్సరాల్లో భారత దేశం ప్రతిరంగంలో తన పునాదిని బలోపేతం చేసిందని అన్నారు. సబ్‌కా సాథ్ సబ్‌కా వికసిత్ ప్రతి పౌరుడి జీవితాలపై సానుకూల ప్రభావం చూపుతోందని అన్నారు. దళితులు, వెనుకబడిన, ఇతర గిరిజన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 2014ఓల 25కోట్ల మంది పౌరులు ఉండగా, ప్రస్తుతం దాదాపు 95కోట్ల మంది భారతీయులు సామాజిక భద్రతా ప్రయోజనాలను పొందుతున్నారని అన్నారు. గురువారం ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంటులో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను సమర్పించనున్నారు.

## విమానం క్రాష్ ల్యాండింగ్ - అజిత్ పవార్ దుర్మరణం



పుణె : మహారాష్ట్రలో జరిగిన విమాన ప్రమాదంలో ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం చెందారు. పుణె జిల్లాలోని బారామతిలో ఆయన ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలడంతో అజిత్ తుదిశ్వాస విడిచినట్లు పీటీఐ తెలిపింది. ఈ ప్రమాదంలో మొత్తం ఆరుగురు మృతి చెందారు. అందిన సమాచారం ప్రకారం .. జిల్లా పరిషత్ ఎన్నికలకు ప్రచార సమావేశాలు బారామతిలో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అజిత్ పవార్ బుధవారం ఉదయం ముంబై నుంచి ప్రత్యేక విమానంలో బారామతికి బయలుదేరారు. అయితే, విమానం ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై ల్యాండ్ అవుతుండగా, అకస్మాత్తుగా సాంకేతిక లోపం ఏర్పడింది. దీని కారణంగా, పైలట్ నియంత్రణ కోల్పోయి విమానం కూలిపోయింది. ప్రమాదం చాలా దారుణంగా జరిగినట్లు సమాచారం. విమానం కూలిపోయిన తర్వాత పెద్ద ఎత్తున పొగ వ్యాపించింది. విమానం తీవ్రంగా దెబ్బతింది. అజిత్ పవార్ మరణవార్త తెలియగానే, బారామతితో సహా జిల్లా అంతటా ఆందోళన వాతావరణం వ్యాపించింది. సమావేశ స్థలాల్లో ఉన్న కార్యకర్తలు విమానాశ్రయం, ఆసుపత్రికి చేరుకుంటున్నారు. విమాన ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఇది సాంకేతిక లోపమా లేదా మరేదైనా కారణమా అని దర్యాప్తు చేయడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉన్నత స్థాయి విచారణ నిర్వహించే అవకాశం ఉంది.

## చండీగఢ్‌లో 20కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు



చండీగఢ్ : చండీగఢ్ నగరంలో బుధవారం ఉదయం 20కి పైగా స్కూళ్లకు ఇ -- మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులొచ్చాయి. దీంతో పోలీసులు 26 స్కూళ్లలో విద్యార్థులను, ఉపాధ్యాయులను బయటకు పంపి పాఠశాలలను ఖాళీ చేయించి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. చండీగఢ్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్‌పి) వివరాల ప్రకారం.. సెయింట్ కబీర్ పబ్లిక్ స్కూల్, వివేక్ హై స్కూల్, భవన్ విద్యాల, సేక్రెడ్ హార్ట్ స్కూల్, చిత్కార స్కూల్ సహా కనీసం 26 పాఠశాలలకు, పలు ప్రభుత్వ పాఠశాలలకు ఇమెయిల్ ద్వారా ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే పోలీసులు పాఠశాలలకు చేరుకుని ఉపాధ్యాయులను, విద్యార్థులను త్వరత్వరగా పాఠశాల నుంచి బయటకు పంపారు. త్వరగా తమ చిన్నారులను ఇళ్లకు తీసుకెళ్లమని పోలీసులు తల్లిదండ్రుల్ని కోరారు. ఈ ఘటన సమయంలో తానెంతో భయాందోళనలకు గురయ్యాయనని నిమిర్దీప్ బ్రార్ అనే ఓ చిన్నారి తండ్రి చెప్పారు. 'నేను నా కూతుర్ని స్కూల్‌లో డ్రాప్ చేయడానికి వెళ్లినప్పుడు.. ఓ టీచర్ పరుగెత్తుకుంటూ వచ్చి వెంటనే ఇంటికి వెళ్లండి అని చెప్పారు' అని ఆ ఉద్విగ క్షణాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. కాగా, ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో.. సెక్టార్ 20 గురుద్వారా సమీపంలో అత్యవసర పరిస్థితిలా అనిపించింది అని మరొక తల్లి ఆరాధన బన్సాల్ అన్నారు. పోలీసు బృందాలు, బాంబు నిర్వీర్య బృందాలు పాఠశాలల ఆవరణలో తనిఖీలు చేపట్టాయి. విద్యా సంస్థలకు ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబు బెదిరింపులతో స్కూళ్ల గేట్ల ముందు వేలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఆందోళనకు గురయ్యారు. పిల్లలు లేదా సిబ్బందికి ఎటువంటి ప్రమాదం జరగకుండా ప్రోటోకాల్‌లను అనుసరించినట్లు అధికారులు తెలిపారు. బెదిరింపుల వచ్చిన ఇ-మెయిల్‌ని పోలీసులు ట్రేస్ చేసే ప్రయత్నంలో ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# దేశాన్ని షాక్‌కు గురి చేసిన విషాదాలు



ఎన్సీపీ సీనియర్ నేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలు కావడం యావత్ దేశాన్ని షాక్‌కు గురి చేసింది. అయితే ఈ ఘటన మరోసారి రాజకీయ నేతల హెలికాప్టర్.. విమాన ప్రయాణాల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తింది. గతంలో కూడా పలువురు ప్రముఖ నేతలు ఇలాంటి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి దేశాన్ని విషాదంలో ముంచారు. ఆ ఘటనలను ఓసారి గుర్తు చేసుకుంటే.. 2001లో.. కాంగ్రెస్ సీనియర్ నేత మాధవరావ్ సింధియా విమాన ప్రమాదంలో మరణించారు. గ్వాలియర్ రాజవంశానికి చెందిన మాధవరావ్.. 9సార్లు లోక్‌సభకు ఎంపీగా పని చేశారు. రైల్వే, పర్యాటకం, మానవ వనరుల అభివృద్ధి, సివిల్ ఏవియేషన్ వంటి కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. సెప్టెంబర్ 30వ తేదీన ఢిల్లీ నుంచి పాట్నాకు ఆయన ప్రయాణిస్తున్న విమానం ఘజియాబాద్ వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో మాధవరావ్‌తో పాటు పలువురు అనుచరులు మరణించారు. జీఎంసీ బాలయోగి.. దేశ తొలి దళిత లోక్‌సభ స్పీకర్. 2002లో స్పీకర్‌గా ఉన్న టైంలో ఆయన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. మార్చి 3వ తేదీన ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా పరిసరాల్లో కూలిపోయింది. ఈ ఘటనలో బాలయోగితో పాటు ఇద్దరు పైలట్లు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన దేశాన్ని షాక్‌కు గురి చేసింది.

వైఎస్ రాజశేఖర రెడ్డి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి రెండోసారి సీఎంగా ఉన్న సమయంలో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. 2009 సెప్టెంబర్ 2వ తేదీన ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ బేగంపేట నుంచి బయల్దేరిన గంట సేపటికి నల్లమల అటవీ ప్రాంతంలో కూలిపోయింది. ఈ ఘటనలో వైఎస్సార్ సహా ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన తెలుగు రాష్ట్రాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖాండు కూడా హెలికాప్టర్ ప్రమాదంలోనే మరణించారు. 2011 ఏప్రిల్ 30వ తేదీన ఆయన ప్రయానిస్తున్న హెలికాప్టర్ తవాంగ్ జిల్లా అటవీ ప్రాంతంలో కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో దోర్జీ ఖాండుతో పాటు మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. 2025 జూన్ 12న జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ మరణించారు. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన కొద్ది సెకన్లకే కుప్పకూలి పేలిపోయింది. ఈ ఘటనలో మొత్తం 260 మంది మరణించిన సంగతి తెలిసిందే. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న టైంలో.. బల్వంత్‌రాయ్ మెహతా విమాన ప్రమాదంలో మరణించారు. 1965లో ఆయన ప్రయాణిస్తున్న విమానంపై పాకిస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కచ్ వద్ద దాడి జరిపింది. దేశంలో ఇప్పటిదాకా.. యుద్ధంలో మరణించిన ఒకే ఒక్క సీఎంగా బల్వంత్‌రాయ్ మెహతా నిలిచారు. అణు శాస్త్రవేత్త హోమి జహంగీర్ బాబా.. 1965లో ఆల్ప్స్ పర్వతాల్లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించారు. కేంద్ర మాజీ మంత్రి మోహన్ కుమారమంగళం 1973లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాదంలో మరణించారు. నటుడు ఇందర్ థాకూర్ 1985లో కనిష్క విమాన ప్రమాదంలో మరణించారు. హిమాచల్ ప్రదేశ్‌లో 1994లో జరిగిన ప్రమాదంలో పంజాబ్ మాజీ గవర్నర్ సురేంద్ర నాథ్ మరణించారు 1997లో కేంద్ర రక్షణ మంత్రి(సహాయ) ఎన్వీఎన్ సోము అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు అరుణాచల్ ప్రదేశ్ మాజీ విద్యాశాఖ మంత్రి దేరా నాతుంగ్ 2001లో తవాంగ్ వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు మేఘాలయా ఎమ్మెల్యే సైప్రియన్ సంగ్మా 2004లో హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు చైల్డ్ ఆర్టిస్ట్ తరుణీ సచ్ దేవ్.. నేపాల్‌లో 2012లో జరిగిన ప్రమాదంలో మరణించారు పైన చెప్పుకునే జాబితానే కాదు.. ప్రముఖ వ్యాపారవేత్త, హర్యానా మంత్రి ఓం ప్రకాశ్ జిందాల్ కూడా యూపీ షాహరన్‌పూర్‌లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. ఈ ప్రమాదంలో మరో మంత్రి సురేందర్ సింగ్ కూడా దుర్మరణం పాలయ్యారు. ఇండియన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ కూడా డిసెంబర్ 08, 2021లో జరిగిన ప్రమాదంలో మరణించారు. ఈ ప్రమాదంలో ఆయన సతీమణి మధులిక, మరో 12 మంది మరణించారు. 2004, ఏప్రిల్ 17న సినీ నటి సౌందర్య తన సోదరి అమర్నాథ్ తరఫున ఎన్నికల ప్రచారం కోసం వెళ్తూ హెలికాప్టర్ ప్రమాదంలోనే మరణించారు. ఇందిరా గాంధీ తనయుడు సంజయ్ గాంధీ (1980) ఢిల్లీలో ఈ తరహా ప్రమాదంలోనే కన్నుమూయగా.. స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లు కూడా విమాన ప్రమాదాల్లోనే మరణించారన్న ప్రచారం ఉన్నది తెలిసిందే.

# సహనమే శరణ్యం



సహనం, ఓరిమి, క్షమ -- ఉత్తములైన మనుషుల సహజ లక్షణాలని వేద పురాణేతిహాసాలు, వివిధ మత గ్రంథాలు, నీతిశాస్త్రాలు చెబుతున్నాయి. 'క్షమా భూమిః క్షమా సర్వం/ క్షమయా ధార్యతే జగత్' అని అథర్వణ వేదం చెబుతోంది. 'క్షమా దానం క్షమా సత్యం క్షమా యజ్ఞః చ పుత్రికాః/ క్షమా యశః క్షమా ధర్మః క్షమాయాం విష్ఠితం జగత్' అని వాల్మీకి రామాయణం చెబుతోంది. 'క్షమా ధర్మః క్షమా యజ్ఞః/ క్షమా వేదః క్షమా శ్రుతిః/ క్షమయా ధార్యతే లోకః క్షమయా కిం న సాధ్యతే' అని వ్యాస మహాభారతం చెబుతోంది. క్షమను మించిన సుగుణం లేదు, క్షమతో సాధ్యం కానిది లేదు అని ఈ శ్లోకాల సారాంశం. 'ఖంతీ పరమం తపో తితిక్ఖా' అని బుద్ధుని ధమ్మపదం చెబుతోంది. అంటే, సహనమే అత్యున్నత తపస్సు అని అర్థం. 'సహన శీలః సజ్జనః/ కోపహీన సదా భవేత్/ కోపోహి శత్రురత్యంతం/ తస్మాత్ క్షమైవ శ్రేయసీ' అని భర్తృహరి నీతి శతకం చెబుతోంది. ఇదే నీతిని 'తన కోపమె తన శత్రువు/ తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ/ తన సంతోషమె స్వర్గము/ తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ' అని సుమతీ శతకం చెబుతోంది.'గర్విష్ఠుల కంటే సహనము గలవాడు మేలు' అని బైబిల్ చెబుతోంది. 'నిశ్చయంగా అల్లాహ్ సహనశీలురతో ఉంటాడు' అని ఖురాన్ చెబుతోంది. పురాణేతిహాసాలు, వివిధ మతాల పవిత్ర గ్రంథాలు, నీతిశాస్త్రాలు చెప్పిన ఈ మాటలను ప్రవచనాల్లోను, ఉపన్యాసాల్లోను తరచు ఉట్టంకిస్తుంటారు. అయితే, వీటిని ఆచరించడాన్నే మనుషులు మరచిపోతుంటారు. ఎదుటి మనిషి తమకు నచ్చని అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తే చాలు, ఒక్కసారిగా సహనం నశించి, కోపం కట్టలు తెంచుకుంటుంది. అప్పటి వరకు వల్లించిన నీతులన్నీ ఒక్కసారిగా మరపు మరుగున పడిపోయి, బూతుల ప్రవాహం వరదలా పోటెత్తుతుంది. తగవు మొదలై బాహాబాహీ సిగపట్ల వరకు వ్యవహారం ముదురుతుంది. మనుషుల్లో సహనం నశించినప్పుడే సమాజంలో నేరాలు, ఘోరాలు జరుగుతుంటాయి. పౌరుల్లో సహనం నశించి, తప్పటడుగులు వేస్తే, చక్కదిద్దే పనిని పాలనా వ్యవస్థలు చేపడతాయి. దురదృష్టవశాత్తూ పాలనా వ్యవస్థలు కూడా సహనం కోల్పోయి, కక్ష సాధింపులకు తెగబడుతున్న రోజులు దాపురించాయి. సత్యం పట్ల అసహనం, ప్రశ్న పట్ల అసహనం, ధిక్కారం పట్ల అసహనం, భిన్నాభిప్రాయం పట్ల అసహనం పెచ్చుమీరిన పాలకులు సత్యాన్ని ప్రకటించే పాత్రికేయుల పట్ల, ప్రశ్నించే పౌరుల పట్ల, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే విపక్ష నేతల పట్ల కక్ష సాధింపు చర్యలకు తెగబడే ధోరణి పెరుగుతోంది. ధిక్కార స్వరాలను వినిపించే వారిని కటకటాల్లోకి నెట్టే వైఖరి ప్రబలుతోంది. పట్టించుకోవలసిన అనేక సమస్యలను పట్టించుకోకుండా, భిన్నస్వరాలపై కక్ష సాధింపు చర్యలకే ప్రాధాన్య మిస్తున్న ప్రభుత్వాలు ప్రజాస్వామ్యం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఇవన్నీ ఇటీవలి కాలంలో మన దేశంలో కనిపిస్తున్న పరిస్థితులు. ప్రపంచ పరిస్థితులు కూడా ఏమంత భిన్నంగా లేవు. ఆర్థికబలం, ఆయుధ బలగం దండిగా కలిగిన అగ్రరాజ్యాలు బలహీన దేశాలపై అసహనంతో యుద్ధాలకు తెగబడుతున్నాయి. బలహీన దేశాల అధినేతలను చెరబడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం దాదాపు దేశాలు ప్రత్యక్షంగా యుద్ధాలను ఎదుర్కొంటున్నాయి. సుమారు మరో ఇరవై దేశాలు అంతర్యుద్ధాలతో అట్టుడుకుతున్నాయి. ఇంకో పదిహేను దేశాలు ప్రచ్ఛన్న యుద్ధాలతోను, చొరబాట్లు, సైనిక హింస తదితర సమస్యలతో సతమతం అవుతున్నాయి. ఈ దారుణ దుర్భర పరిస్థితులకు మూలకారణం అసహనం. ప్రపంచంలో యుద్ధాలు సద్దుమణగాలన్నా; దేశాల్లో పౌరుల స్వేచ్ఛకు భద్రత దొరకాలన్నా; విభిన్న మతాలు, జాతుల మధ్య సామరస్యం పెరగాలన్నా సహనమే కీలకం. 'క్షమా బలమశక్తానాం/ శక్తానాం భూషణం క్షమా' అని మహాభారతం చెబుతోంది. బలహీనులకు క్షమే బలం; బలవంతులకు అది అలంకారం. మనుషుల్లో క్షమ, ఓరిమి, సహనం వంటి సహజ సుగుణాలు పెరిగినప్పుడే ప్రపంచంలో శాంతి పరిఢవిల్లుతుంది. మన గణతంత్రం 'ఘన'తంత్రమవుతుంది.

# సడలిన అమెరికా వైఖరి



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎంచుకున్న టీం సభ్యులు సైతం అచ్చం ఆయన తరహాలోనే రోజుకో రీతిన మాట్లాడటంలో ఆరితేరారు. అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్ చేస్తున్న ప్రకటనలు దాన్నే నిరూపిస్తున్నాయి. భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదరబోతున్నదని, తమ షరతులన్నిటికీ తలొగ్గటానికి ఆ దేశం సిద్ధపడిందని పలుమార్లు ఏకపక్షంగా ప్రకటించటం, అంతలోనే ఏదో సాకుతో అదనపు సుంకాలు విధించటం ట్రంప్ అలవాటు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయనందు వల్ల భారత్‌పై విధించే సుంకాలు 500 శాతానికి కూడా చేరుకోవచ్చని పదిరోజులనాడు కూడా ట్రంప్ బెదిరించారు. స్కాట్ బిసెంట్ సైతం ఆ తోవనే పోయారు. కానీ ఇప్పుడు బెదిరింపుల పర్వం ఉపశమించినట్టు కనబడుతోంది. భారత్‌పై విధించిన అదనపు సుంకాల్లో 25 శాతాన్ని తగ్గించబోతున్నామని బిసెంట్ ప్రకటించారు. రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోళ్లు పడిపోయినందు వల్ల ఈ నిర్ణయం తీసుకోబోతున్నామని చెప్పారు. చమురు కొనుగోళ్లు తగ్గిన మాట వాస్తవమే అయినా, దాన్ని అసలు గుర్తించనట్టు ఎప్పటికప్పుడు కొత్త డిమాండ్లు పెట్టడం అలవాటు చేసుకున్న అమెరికా వైఖరి మార్చుకోవటం వెనక వేరే మతలబు ఉంది. యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో మన దేశం రేపో మాపో వాణిజ్య ఒప్పందం కుదురుతుండటమే ఇందుకు కారణం. ఉక్రెయిన్‌పై 2022లో రష్యా దాడి తర్వాత అమెరికా, పాశ్చాత్య దేశాలు ఆదేశంతో సంబంధాలు తెంచుకున్నాయి. అటు తర్వాత మన రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లు పెరిగాయి. ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల్లో మనం రెండో స్థానంలో ఉన్నాం. ప్రపంచం మునుపటిలా లేదు. ఏకపక్షంగా, అనాలోచితంగా ఆంక్షలు విధిస్తే స్వీయ నష్టాలు కూడా తప్పవు. ప్రపంచ దేశాలపై విధించిన ఆంక్షల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒడుదొడుకుల్లో పడింది. తాజాగా డాలర్ విలువ నాలుగు నెలల కనిష్ఠస్థాయికి పడి పోయింది. అమెరికా బెదిరింపులకు దిగిన మొదట్లో మన దేశానికి చెందిన ప్రైవేటు సంస్థలు రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు తగ్గించిన మాట వాస్తవం. అప్పటికి రోజూ సగటున 17 లక్షల బ్యారెళ్ల ముడిచమురు కొనుగోలు చేస్తుండగా, మొన్న డిసెంబర్ నాటికి అది 12 లక్షల బ్యారెళ్లకు తగ్గింది. అమెరికా సంస్థలతో లావాదేవీలున్న కొన్ని భారత్ కంపెనీలు ఆంక్షలకు తలొగ్గటమే మంచిదని నిర్ణయించుకోవటం ఇందుకు కారణం. కానీ రష్యా ప్రముఖ చమురు కంపెనీలైన రోజ్నెఫ్ట్, లుకోయిల్ నుంచి చమురు కొనుగోలు చేయరాదన్నది అమెరికా పెట్టిన ఆంక్షల్లో ఒకటి. దానికి విరుగుడుగా రష్యా వేరే కంపెనీలను రంగంలోకి దించి వాటిద్వారా భారత్‌కు ముడి చమురు ఎగుమతులు మొదలుపెట్టింది. వీటి ప్రభావం ఒకటి రెండు నెలల్లో కనబడుతుందనీ, అటుతర్వాత రష్యా నుంచి వచ్చే ముడిచమురు కొనుగోళ్లు యథాప్రకారం ఉంటాయని నిపుణుల అంచనా. చవగ్గా వచ్చే రష్యా ముడి చమురును వదులుకోవటం ఎవరికైనా అంత సులభం కాదు. రష్యా చమురుకూ, సౌదీ అరేబియా నుంచి కొనే చమురుకూ మధ్య బ్యారెల్‌కు దాదాపు 10 డాలర్ల వ్యత్యాసం కనబడుతున్నప్పుడు ఆంక్షలకు తలొగ్గాలని ఎవరూ అనుకోలేరు. తమ డెయిరీ ఉత్పత్తులనూ, జన్యుపరంగా మార్పుచేసిన ఆహారధాన్యాలనూ భారత్ మార్కెట్‌లో విక్రయించేందుకు అనుమతించాలని అమెరికా ఒత్తిడి చేస్తున్నందు వల్లే వాణిజ్య ఒప్పందం కుదరటంలో ఆలస్యం అవుతోంది. ఏదో వంకతో ఆంక్షలు విధిస్తే భారత్ దారికొస్తుందని అమెరికా భావన. ఈలోగా ఈయూ--భారత్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదిరే అవకాశాలు కనబడటం అమెరికా జీర్ణించు కోలేకపోతోంది. అందుకే ఒకపక్క ఎఫ్‌టీఏను దృష్టిలో పెట్టుకున్నందు వల్లే భారత్ పట్ల ఈయూ మెతకవైఖరి ప్రదర్శించిందని విమర్శిస్తూనే, తాను విధించిన అదనపు సుంకాల్లో కోతకు సిద్ధపడుతోంది. అమెరికాతో ఒప్పందం కుదరటం మాటెలావున్నా, ప్రపంచ దేశాలన్నిటితో వాణిజ్య సంబంధాలు పెంపొందించుకునే ప్రస్తుత విధానాన్ని మన దేశం కొనసాగించటమే ఉత్తమం. ఒకరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే ధోరణి ఎప్పుడూ ప్రమాదకరమే!

# పాడి రైతుకు క్లైమేట్ పోటు!

## పాడి పశువుల పెంపకంతో 8 కోట్ల కుటుంబాలకు జీవనోపాధి

## పాడి పశువుల పెంపకంతో 8 కోట్ల కుటుంబాలకు జీవనోపాధి

పాడి రైతుల్లో 80% 1--2 ఆవులనో, గేదెలనో పెంచుతున్న వారే

పాల ఉత్పత్తిలో, వినియోగంలో ప్రపంచంలోకెల్లా మన దేశమే ఫస్ట్. 30 కోట్లకు పైగా ఆవులు, గేదెలను పెంచుతున్న 8 కోట్లకు పైగా రైతులకు పశు పోషణే ముఖ్య జీవనోపాధి. జాతీయ స్థూల దేశీయోత్పత్తికి పాలు దాదాపు 5 శాతం దోహదం చేస్తున్నాయి. 2003--2019 మధ్య దేశ పాల ఉత్పత్తి 86 మిలియన్ టన్నుల నుంచి 188 మిలియన్ టన్నులకు (దాదాపు 2.2 రెట్లు) పెరిగింది. పశువుల సంఖ్య పెరిగింది 11 శాతం మాత్రమే. తలసరి పాల లభ్యత 471 గ్రాములు. సగటున తలసరి పోషకాహార అవసరం 300 గ్రాముల కంటే ఇది చాలా ఎక్కువ. అయితే, ఈ మొత్తం గణాంకాలు గొప్పగా ఉన్నప్పటికీ పాడి/పశుపోషణ రంగంలో కష్టాలు, సమస్యలు, సవాళ్లు ఎన్నో ఉన్నాయి. పెరుగుతున్న భూతాపం పశువులపై ప్రతికూల ప్రభావాలకు దారితీస్తోంది. ఇటువంటి ఎన్నో ముఖ్య విషయాలపై గణాంకాలను ఒక తాజా అధ్యయనం మొట్టమొదటి సారి వెలుగులోకి తెచ్చింది. 'కౌన్సెల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సీఈఈడబ్ల్యూ) అనే స్వతంత్ర పరిశోధనా సంస్థ ఈ అధ్యయనం చేసింది. దేశంలోని 91% ఆవులు, గేదెల పెంపకం జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ సహా 15 రాష్ట్రాల్లో 7,350 మంది రైతులను అడిగిన వివరాలను విశ్లేషించి అధ్యయన నివేదికను సీఈఈడబ్ల్యూ వెలువరించింది. మన దేశంలో పశు పోషకుల స్థితిగతులపై జరిగిన తొలి విస్తృత స్థాయి అధ్యయనం ఇదే కావటం విశేషం.

### పాడి రైతుల్లో 80% వీరే

పాడి రైతుల్లో 80% 1--2 ఆవులనో గేదెలనో పెంచుకునే చిన్న, సన్నకారు రైతులే. దక్షిణాదిలో సంకరజాతి ఆవులు, ఉత్తరాదిలో గేదెలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. పంజాబ్, హరియాణాలోని అధికంగా పాలిచ్చే గేదెలు, ఆవులను అధిక సంఖ్యలో పెంచే సాంద్ర పెంపకం పద్ధతి (ఇంటెన్సివ్ సిస్టమ్) అమల్లో ఉంది. మహారాష్ట్రలో పాలతో పాటు పశువులను వ్యవసాయంలో, రవాణా కోసం వాడుకునే పరిస్థితులున్నాయి. తూర్పు రాష్ట్రాల్లో పశువుల యాజమాన్యాన్ని సామాజిక--సాంస్కృతిక అంశాలు బలంగా ప్రభావితం చేస్తున్నాయి. అధ్యయనం చేసిన 15 రాష్ట్రాల్లోని 9 రాష్ట్రాల్లో సగం కంటే తక్కువ మంది పశుపోషకులు తాము పాల అమ్మకం ఆదాయంపై ఆధారపడి ఉన్నామన్నారు. దేశవ్యాప్తంగా పశువుల పెంపకందారుల్లో దాదాపు 38 శాతం (సుమారు 3 కోట్లు) రైతు కుటుంబాలకు పశువుల పెంపకానికి పాల అమ్మకమే ప్రేరణ కాదు. వీరి ఇళ్లలో చాలా వరకు సాధారణంగా 1--2 దేశీయ జాతుల ఆవులు ఉంటాయి. ఇంట్లో వారి అవసరాల కోసం పోషకాలతో కూడిన పాల కోసం, ప్రకృతి/సేంద్రియ వ్యవసాయానికి పేడ, మూత్రం కోసం, వ్యవసాయ పనుల్లో ఎద్దుల కోసం వీరు పశువులు పెంచుకుంటున్నారు. ముఖ్యంగా సమీకృత వ్యవసాయంలో దేశీయ పశువుల పాత్ర ఈ రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపించింది. మహారాష్ట్ర, కర్ణాటకలలో పాడి పరిశ్రమ విస్తరించి ఉన్నప్పటికీ, ఈ రాష్ట్రాల్లో 30 శాతం కంటే ఎక్కువ మంది పశుపెంపకందారులు పాలకు ప్రాధాన్యం ఇవ్వటం లేదని అధ్యయనం తెలిపింది. 1--2 దేశీయ పశువులను పెంచే రైతుల్లో ఈ ధోరణులు సర్వసాధారణం. హిమాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, అస్సాంలలో, 15 శాతం కంటే ఎక్కువ మంది రైతులు సామాజిక--సాంస్కృతిక లేదా మతపరమైన అంశాల ప్రేరణతో పశువులను పెంచుతున్నట్లు చెపారు.

### 42%లో బలమైన ఆసక్తి

దేశవ్యాప్తంగా దాదాపు 42 శాతం మంది పశు పెంపకందారులు మరిన్ని



ఆవులు/ గేదెలను కొని పెంచాలన్న ఆకాంక్షతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది 46%. అంతేకాకుండా, తమ కుటుంబంలోని భవిష్యత్ తరాలకు పశువుల పెంపకంపై ఆసక్తి ఉందని దేశంలో 39 శాతం రైతులు చెబితే, ఆసక్తి ఉండే అవకాశం ఉందని మరో 35 శాతం చెపారు. కేవలం 9 శాతం మంది మాత్రమే తమ వారసులకు పశువుల పెంపకంపై ఆసక్తి చూపబోరన్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో వారసుల్లో 30%కు మాత్రమే ఆసక్తి ఉంటుందన్నారు. 45% మంది తెలియదన్నారు.

### వేడి ఒత్తిడి ఇక్కట్లు

ఉష్ణోగ్రతలు గత మూడేళ్లుగా అతిగా పెరుగుతున్నాయి. వాతావరణ ఒత్తిళు పశువులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పశువుల పెంపకందారులు వాపోతున్నారు. రాబోయే 5 దశాబ్దాలలో వాతావరణ ఒత్తిడి గోవుల



ఉత్పాదకతను దాదాపు 25 శాతం తగ్గిస్తుందని అంచనా. ఇప్పటికే, 54 శాతం గేదెల పెంపకందారులు, 50 శాతం సంకరజాతి ఆవుల పెంపకందారులు, 41 శాతం దేశీ ఆవుల పెంపకందారులు తమ పశువులకు వాతావరణ సంబంధిత ఇబ్బందులు పెరిగాయని చెపారు. 33 శాతం రైతులు తమ పశువులు ఎక్కువగా జబ్బుపడుతున్నాయని, చనిపోతున్నాయని చెపారు. అలాగే 20 శాతం రైతులు ఎండ దెబ్బకు పశువులు నిస్సత్తువగా ఉంటున్నాయన్నారు. గేదెలు, సంకరజాతి ఆవులపై వాతావరణ మార్పు ప్రతికూల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు రైతులు గుర్తించారు. స్వదేశీ జాతి ఆవులు వాతావరణంలో హెచ్చుతగ్గుల్ని మెరుగ్గా తట్టుకోగలుగుతున్నాయని రైతులు తెలిపారు. వాణిజ్యస్థాయిలో పాడి పరిశ్రమను విస్తరింపజేయదలచిన రైతులు గేదెలు, సంకరజాతి ఆవుల వైపే దృష్టి సారిస్తున్నారు. తద్వారా వాతావరణ మార్పుల సెగ పాడి రైతులకు ముున్ముందు పెరుగుతుందని చెప్పుకోవచ్చు.

### ప్రభుత్వం కదలాలి

వాతావరణ మార్పుల్ని తట్టుకొనే మెళకువలపై రైతుల్లో చైతన్యం కలిగించేందుకు ప్రభుత్వం కృషి చెయ్యాలని సీఈఈడబ్ల్యూ అధ్యయన నివేదికలో సూచించింది. గేదెలు వేడి ఒత్తిడిని తట్టుకోలేవు కాబట్టి రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలి. ఆయా రాష్ట్రాల్లో పరిస్థితులకు అనుగుణంగా వేడి ఒత్తిడిని తట్టుకునే దేశీ బ్రీడ్స్‌ను ప్రోత్సహించాలి. సంకరజాతి ఆవులు, గేదెల పెంపకం చేపట్టే రైతులకు షేడ్‌నెట్స్, నీటి స్ప్రింక్లర్లు వంటి ప్రత్యేకమైన శీతల సదుపాయాలు కల్పించాలి. పశుబీమా ప్రీమియం తగ్గించాలి. బీమా ప్రక్రియను సులభతరం చెయ్యాలి. క్లెయిమ్‌లను సత్వరం పరిష్కరించాలి. తద్వారా వాతావరణ మార్పులను తట్టుకునేలా పాడి రైతులకు రక్షణ కల్పించాలి.

### పాడి పరిశ్రమకు సవాళ్లెన్నో..

దాణా, పశుగ్రాసాలను సరసమైన ధరకు పొందటమే పశు పెంపకందారులకు అతిపెద్ద సవాలు. దేశంలోని నలుగురిలో దాదాపు ముగ్గురు పశువుల పెంపకందారులు మేత, పశుగ్రాసానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నట్లు చెపారు. పచ్చి, ఎండు గడ్డి ఆ ప్రాంతంలో అవసరానికి మించి ఉన్నప్పటికీ అందుబాటు ధరలో దొరక్కపోవటం పాడి రైతులకు ఆందోళన కలిగిస్తోంది. పచ్చిక బయళ్ల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోవటం చాలా రాష్ట్రాల్లో రైతులకు సమస్యగా మారింది. ఈ కొరత తీర్చే సైలేజ్ గడ్డి గురించి 80% మందికి తెలియదు. 25% మంది రైతులు అరకొర పశువైద్య సేవలు, అధిక చికిత్స ఖర్చులతో సతమతమవుతున్నారు. సగం మంది రైతులు తమ పశు వులకు కృత్రిమ గర్భధారణ చేయిస్తున్నారు. ఆడ దూడలనే పుట్టించే సాంకేతికత గురించి 25% మందికి మాత్రమే తెలుసు.

### తెలంగాణ రెండో దేశీ విత్తన పండుగ

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లిలోని ఎర్త్ సెంటర్‌లో ఫిబ్రవరి 6,7,8 తేదీల్లో తెలంగాణ రెండో దేశీ విత్తన పండుగ జరగనుంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో భవిష్యత్ వ్యవసాయాన్ని నిలబెట్టుకోవటానికి దేశీ వంగడాల పరిరక్షణ అత్యంత ముఖ్యమన్న నినాదంతో కౌన్సెల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సంయుక్తంగా ఈ విత్తన పండుగను నిర్వహిస్తున్నాయి. దేశవ్యాప్తంగా దేశీ విత్తన పరిరక్షకులు, రైతులు, విద్యార్థులు పాల్గొంటారు. మూడు రోజులూ రైతులు, శాస్త్రవేత్తలు, విత్తన పరిరక్షకులతో ప్రత్యేక చర్చాగోష్టులు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఇతర వివరాలకు.. 96769 57000.

# హాయ్ ఫ్రెండ్స్... ఇన్‌స్టా ఇకపై ఫ్రీ కాకపోవచ్చు!




ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి తన ప్లాట్‌ఫాంలలో కొత్త చెల్లింపు సబ్‌స్క్రిప్షన్లను ప్రవేశపెట్టేందుకు మెటా సిద్ధమవుతోంది. యాప్‌ల ప్రాథమిక వెర్షన్లు ఉచితంగానే కొనసాగుతాయి. అయితే ఉత్పాదకత, సృజనాత్మకత, ఆధునిక ఏఐ (కూ×) టూల్స్‌తో వచ్చే అదనపు ఫీచర్ల కోసం ప్రీమియం ప్లాన్‌లను పరీక్షించనున్నట్లు ఎ ం ట టెక్‌క్రంచ్‌కు ధ్రువీకరించింది. మెటా ప్రకారం.. ప్రతి యాప్‌కు దాని ప్రత్యేక ప్రయోజనాలకు అనుగుణంగా వేర్వేరు సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లు ఉంటాయి. ఒకే స్థిరమైన ప్లాన్‌కు బదులుగా, వివిధ ఫీచర్ బండిల్స్‌ను ప్రయోగాత్మకంగా అందించి, వినియోగదారులకు ఏవి ఉపయోగకరంగా ఉంటాయో తెలుసుకోవాలని కంపెనీ భావిస్తోంది. ఈ సబ్‌స్క్రిప్షన్‌లలో ప్రధానంగా ఏఐ ఫీచర్లు ఉండనున్నాయి. మెటా ఇటీవల సుమారు 2 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన 'మానస్' ఏఐ ఏజెంట్‌ను విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలని యోచిస్తోంది. మానస్‌ను మెటా యాప్‌లలోనే భాగంగా చేర్చడమే కాకుండా, వ్యాపారాల కోసం ప్రత్యేక సబ్‌స్క్రిప్షన్‌గా కూడా అందించనుంది. ఇప్పటికే ఇన్‌స్టాగ్రామ్‌లో మానస్ ఏఐ షార్ట్‌కట్‌ను జోడించే పనిలో మెటా ఉంది. అలాగే, అధునాతన ఏఐ ఫీచర్లకు ఛార్జీలు వసూలు చేయాలని కూడా మెటా భావిస్తోంది. ఉదాహరణకు, 'వైబ్స్' అనే ఏఐ ఆధారిత షార్ట్-ఫార్మ్ వీడియో టూల్. దీంట్లో ఏఐని ఉపయోగించి వీడియోలను సృష్టించడం, రీమిక్స్ చేయడం వంటివి చేయొచ్చు. ఇప్పటివరకు ఉచితంగా ఉన్న ఈ ఫీచర్‌ను ప్రీమియం మోడల్‌కు మార్చే యోచనలో మెటా ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో సబ్‌స్క్రిప్షన్ తీసుకునే వినియోగదారులకు అపరిమిత ఆడియన్స్ లిస్టులు సృష్టించే అవకాశం, ఎవరు తిరిగి ఫాలో చేయడం లేదో తెలుసుకునే ఫీచర్, స్టోరీలను అనామకంగా వీక్షించే సౌకర్యం (పోస్టర్‌కు తెలియకుండా) వంటి అదనపు ఫీచర్లు అందుబాటులోకి రావొచ్చు. కాగా ఈ కొత్త సబ్‌స్క్రిప్షన్‌లు, మెటా వెరిఫైడ్ వేరువేరు. మెటా వెరిఫైడ్ ప్రధానంగా క్రియేటర్లు, బిజినెస్ అకౌంట్ల కోసం రూపొందించినది. ఇందులో వెరిఫైడ్ బ్యాడ్జ్, డైరెక్ట్ సపోర్ట్, ఇంపర్సనేషన్ ప్రొటెక్షన్ వంటి ప్రయోజనాలు ఉంటాయి. రాబోయే కొత్త సబ్‌స్క్రిప్షన్‌లు మాత్రం సాధారణ రోజువారీ యూజర్ల కోసం తీసుకొస్తున్నవి.

# విజేత కళింగ లాన్సర్స్

## రెండోసారి హాకీ ఇండియా లీగ్ ట్రోఫీ కైవసం
## ఫైనల్లో రాంచీ రాయల్స్‌పై గెలుపు
## హైదరాబాద్ తూఫాన్స్‌కు మూడో స్థానం




భువనేశ్వర్: పురుషుల హాకీ ఇండియా లీగ్ (హెచ్‌ఐఎల్)లో కళింగ లాన్సర్స్ రెండోసారి విజేతగా నిలిచింది. ఫైనల్లో కళింగ లాన్సర్స్ జట్టు 3--2 గోల్స్ తేడాతో రాంచీ రాయల్స్‌పై గెలుపొంది 2017 తర్వాత మళ్లీ టైటిల్ సాధించింది. కళింగ లాన్సర్స్ తరఫున అలెగ్జాండ్రా హెండ్రిక్స్ (4వ, 27వ నిమిషాల్లో) రెండు గోల్స్‌తో సత్తా చాటగా... దిల్‌ప్రీత్ సింగ్ (25వ నిమిషంలో) ఒక గోల్ చేశాడు. రాంచీ రాయల్స్ తరఫున అరిజీత్ సింగ్ హండల్ (9వ నిమిషంలో), టామ్ బూన్ (59వ నిమిషంలో) ఒక్కో గోల్ కొట్టారు. ఫైనల్ కంటే ముందు నిర్వహించిన వర్గీకరణ మ్యాచ్‌లో హైదరాబాద్ తూఫాన్స్ 4--3 గోల్స్ తేడాతో హెచ్‌ఐఎల్ గవర్నింగ్ కౌన్సిల్ జట్టుపై విజయం సాధించి మూడో స్థానం దక్కించుకుంది. హైదరాబాద్ తూఫాన్స్ తరపున అమన్‌దీప్ లక్రా (30వ, 53వ నిమిషాల్లో) రెండు గోల్స్ సాధించగా... నీలకంత శర్మ (24వ నిమిషంలో), జాకబ్ అండర్సన్ (33వ నిమిషంలో) చెరో గోల్ కొట్టారు. హెచ్‌ఐఎల్ గవర్నింగ్ కౌన్సిల్ టీమ్ తరపున సామ్ వర్ద్ (14వ, 52వ నిమిషాల్లో) రెండు గోల్స్... కేర్ రసెల్ (55వ నిమిషంలో) ఓ గోల్ సాధించాడు. విజేతగా నిలిచిన కళింగ లాన్సర్స్‌కు రూ. 3 కోట్ల ప్రైజ్‌మనీ లభించింది. రన్నరప్‌గా నిలిచిన రాంచీ రాయల్స్‌కు రూ. 2 కోట్లు దక్కాయి. మూడో స్థానం దక్కించుకున్న హైదరాబాద్ తూఫాన్స్‌కు కోటి రూపాయల నగదు బహుమతి లభించింది. హెచ్‌ఐఎల్ గవర్నింగ్ కౌన్సిల్ జట్టుకు 'ఫెయిర్ ప్లే' అవార్డు దక్కింది. తమిళనాడు డ్రాగన్స్ గోల్‌కీపర్ ప్రిన్స్ దీప్ సింగ్‌కు 'బెస్ట్ గోల్ కీపర్' అవార్డు లభించింది. హెచ్‌ఐఎల్ గవర్నింగ్ కౌన్సిల్ జట్టు సభ్యుడైన టాలెమ్ ప్రియోబర్టా 'అప్‌కమింగ్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్' అవార్డు దక్కించుకున్నాడు. వీరిద్దరికీ రూ. 10 లక్షల చొప్పున నగదు పురస్కారం లభించింది. రాంచీ రాయల్స్ కెపటటన్ టామ్ బూన్ ఈ టోర్నీలో అత్యధిక (19) గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచి 'టాప్ స్కోరర్' ట్రోఫీతో పాటు రూ. 10 లక్షల బహుమతి అందుకున్నాడు. హైదరాబాద్ తూఫాన్స్ ప్లేయర్ అమన్‌దీప్ లక్రాకు 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్' అవార్డుతో పాటు రూ. 20 లక్షల నగదు బహుమతి లభించింది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620